తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
WWW.VAARTHA.COM

హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-8-2017 ఆదివారం సంపుటి :23 సంచిక : 200 పేజీలు :12 వెల : 6.00


శనివారం ఉత్తర ప్రదేశ్‌లోని ఖటౌలి ప్రాంతంలో ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ బోగీలు పట్టాలు తప్పిన దృశ్యం

పట్టాలపై ఘోరం

యుపిలో ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

23 మంది పైగా మృతి, 100 మందికి పైగా గాయాలు

ముజఫర్‌నగర్ ఖటౌలి వద్ద 10 బోగీలు పల్టీ

ప్రధాని మోడీ, రైల్వే మంత్రి, సిఎం దిగ్భ్రాంతి

ముఖఫర్‌నగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని ముఖఫర్‌నగర్‌లో ఖతౌలి వద్ద ఘోరరైలు ప్రమాదం జరిగింది. పూరీ-హరిద్వార్-కలింగా మధ్య నడిచే ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ (18477) ఈ ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో 23 మందికి పైగా అక్కడికక్కడే మృతి చెందగా 100 మందికి పైగా గాయపడ్డారు. పట్టాలు తప్పిన బోగీలు ఒకదానిపై ఒకటి పడడంతో మృతులతో పాటు క్షతగాత్రుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని రైల్వే అధికారులు భావిస్తున్నారు. మొత్తం 23 పట్టాలు కలిగిన రైలులో 14 బోగీలు పట్టాలు తప్పాయి. పట్టాలు తప్పిన బోగీలు పక్కనే ఉన్న పది ≫2

వలసలకు బిజెపి ఊతం!



దక్షిణాదిలో పాగాకు అదే 'కమల నాథుల' వ్యూహం

అన్ని పార్టీల్లోని అసంతృప్తుల దారి అక్కడికే

పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా కార్యాచరణ షురూ

కోనేటి రంగయ్య / హైదరాబాద్

దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేయాలని గట్టి కార్యాచరణతో ఉన్న భారతీయ జనతా పార్టీ, తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే ప్రణాళికను రూపొందించి, తగిన కార్యాచరణ కూడా సిద్ధం చేసుకుంది. ఇతర పార్టీల నుంచి వలసలను ప్రోత్సహించడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో మంచి ఫలతాలు సాధించవచ్చనే యోచను పార్టీ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుదలను అడ్డుకోవడం బిజెపికి అందివచ్చిన అవకాశంగా మారింది. ముఖ్యంగా అధికార పార్టీ నుంచి వలసలుపెరగడానికి ఇది ఎంతో అధికంగా దోహదం చేస్తుందని బిజెపి నాయకత్వం భావిస్తున్నది. 2019 సాధారణ ఎన్నికల నాటికి అన్ని పార్టీల నుంచి వచ్చే అసమ్మతి వాదులకు కేవలం బిజెపి మాత్రమే అవకాశం ఇచ్చే వీలున్నదనే విషయం వెల్లడిస్తూ ఇప్పటికే పార్టీ గేట్లు తెరిచి ఉంచింది. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో బిజెపిని బలోపేతం చేయడంతోపాటు వచ్చే ఎన్నికల నాటికే అధికారంలోకి వచ్చేందుకు అన్ని ప్రయత్నాల్లో ఉన్న పార్టీ అగ్ర నాయకత్వం ఈ మేరకు వ్యూహం రూపొందించినట్లుగా పార్టీ రాష్ట్ర నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కీలక నేతలు పలువురు తమతో టచ్‌లో ఉన్నారని, తిరిగి టికెట్ లభించే అవకాశం ఉండదనే తలంపుతో అధికార తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన ఎంపీలు కొందరు, శాసనసభ్యులు కూడా మరి కొందరు సమయం కోసం ఎదురు చూస్తున్నారనేది ఈ నేతల అభిప్రాయంగా ఉంది.తెలుగు దేశం పార్టీకి చెందిన వారు కూడా తెలంగాణలో పార్టీ భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉన్నందున కొంత పలుకుబడి ఉన్నవారు వస్తే కాదనమని, వారికి బిజెపి టికెట్లు లభిస్తాయని కూడా వారంటున్నారు. అన్ని పార్టీల అసమ్మతి వాదులతో బిజెపి మరింత పటిష్టమవుతుందని, వారందరికీ తమ పార్టీ తప్ప ఇతర ప్రత్యామ్నాయం లేదనేది వాస్తవమనేది వారి వాదనగా ఉంది. రాష్ట్ర పార్టీ నాయకత్వంతోపాటు జాతీయ నాయకత్వం కూడా ఇదే విధమైన అలోచనతో ఉండి, ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలపై వల వస్తున్నట్లుగా అధిక ప్రచారమే జరుగుతున్నది. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ మేరకు విస్తృతంగా ఆయా రాష్ట్రాలు పర్యటిస్తు, తగిన కార్యాచరణ రూపొందిస్తున్నారు.వచ్చే నెలలో షా తెలంగాణలో పర్యటించే నాటికి వలసల పై ఒక రూపం వస్తుందని భావిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నేతల మధ్య సమన్వయం కొరవడి,వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించే స్థాయిలో నాయకత్వం తగిన కార్యక్రమం రూపొందించుకోలేకపోతున్నది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బలంగా ఉంటేనే తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ కి అవకాశాలుంటాయనే చర్చ ఉంది. దీంతో పలువురు కాంగ్రెస్ నేతలు బిజెపి ఆహ్వానం కోసం ఎదురు చూస్తున్నారని ఇప్పటికే కొందరికి పిలుపు అందిందని భావిస్తున్నారు. నల్లగొండ జిల్లాకు సంబంధించిన కీలక నేతలు ఒక అడుగు ముందుకు వేసి, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్ర పర్యటన సందర్భంగా కమళదలంలో చేరిపోవడానికి నిర్ణయించుకున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతున్నది. బిజెపి అధికారంలోకి రావడానికి అవకాశాలున్నాయని, ఈ మేరకు కీలక నేతలకు కూడా ఆహ్వానం పంపి పార్టీ విజయం సాధిస్తే ముఖ్యమంత్రిగా కూడా ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. నల్లగొండకు చెందిన ఒక నేతకు తోడు ఇతర జిల్లాల్లో ఉన్న ముఖ్య నేతలకు కూడా పదవలు ఆశలు చూపుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ ప్రస్తుత పరిస్తితుల్లో మరింత బలపడటానికి పెద్దగా అవకాశాలు కనిపించపోవడంతో తమతమ రాజకీయ భవిష్యత్తు కోసం ఆయా జిల్లాల నేతలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నారని, ఎన్నికలకు మరింత సమయం ఉన్నందున కొందరు వేచి చూసే దోరణితో ఉన్నారని తెలిసింది. అధికార టిఆర్ఎస్ పార్టీలో ఇప్పటికే టికెట్స్ కోసం పోటీ ఉన్నందున ఇతర పార్టీల నేతలు ఖచ్చితమైన హామీ లభిస్తే తప్ప ఆ పార్టీలోకి చేరలేమనే భావనతో ఉన్నారు. పిరాయింపులను ప్రోత్సహించడంతో ప్రారంభం నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి భారీగానే వలసలు వచ్చాయి. ఎంఎల్ఎలు అధిక సంఖ్యలో చేరడంతో వారందరు సహజంగానే తిరిగి టికెట్‌ను ఆశిస్తారు. అయితే ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న పార్టీ ఇన్‌ఛార్జీలు, ఇతర నేతల నుంచి వారికి పోటీ పెరుగుతుంది. విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల సంఖ్య పెరగాల్సి ఉంది. కానీ రాజ్యాంగ సవరణ జరిగితే తప్ప ఇది సాధ్యంకాదని కేంద్రప్రభుత్వం ఈ అంశాన్ని ≫2



వ్యవ'సాయం'లో

కెసిఆర్ భేష్

అగ్రికల్చర్ లీడర్‌షిప్ 2017 అవార్డుకు ఎంపిక చేసిన కేంద్ర ఆహార వ్యవసాయ మండలి

వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిలో ఉత్తమ కృషికి అత్యున్నత పురస్కారం

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం దక్కింది. రైతుల సంక్షేమంకోసం కృషి చేస్తూ, వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణల నేపథ్యంలో భారత ఆహార,వ్యవసాయ మండలి సీఎం కేసీఆర్‌ను అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017 అవార్డుకు ఎంపిక చేసింది. పాలసీ లీడర్‌షిప్ ≫2

బయ్యారం స్టీల్ ప్లాంట్

ఏర్పాటు చేయండి

విభజన సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చండి

పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించండి

కేంద్ర గనుల శాఖ కార్యదర్శిని కోరిన మంత్రి కెటిఆర్


శనివారం హైదరాబాద్‌లో కేంద్ర గనుల శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్‌తో చర్చలు జరుపుతున్న మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం హామి ఇచ్చిన బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో పాటు, విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో సఫలం కాలేదని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్‌కు వివరించారు. శనివారం కేంద్రమంత్రితో మంత్రి కెటిఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెందిన పలు పెండింగ్ అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం బయ్యారం ప్లాంట్‌పై హామి ఇచ్చిందన్న విషయాలను గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం 60 సంవత్సరాలు పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత కేంద్రం ప్రభుత్వం అంధ్రప్రదేశ్‌కే చేసిందని, కనీసం విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను సైతం నెరవేర్చలేదన్నారు. ఈ విషయంలో తెలంగాణ తరుపున బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం పలుసార్లు కేంద్ర మంత్రులను కలిసి ఈ అంశంపై ఏమాత్రం ముందుకు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి ఇనుప ఖనిజాలు లేని వైజాగ్‌లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో ఆలస్యం చేస్తుందన్నారు. అవసరం అయితే తెలంగాణ ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకరిస్తామని వెంటనే, స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించాలని మైనింగ్ శాఖ కార్యదర్శి అరుణ్‌కుమార్‌కు తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా ఖమ్మంలో వెనుకబడిన ప్రాంతంలో యువతకి ఉద్యోగావకాశాలు ≫2



తీరనున్న రాజోలిబండ

రైతుల కష్టాలు

త్వరలో మరో రివర్స్‌బుల్ ఎత్తిపోతల పనులకు శ్రీకారం

హైదరాబాద్ ఆగస్టు 19, ప్రభాతవార్త: గత కొన్నేళ్లుగా నీరు లేక పంటలు పండించుకోలేక ఇబ్బందులు పడుతున్న రాజోలిబండ ఆయకట్టు రైతుల కష్టాలు ఇక తీరనున్నాయి. శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం కల్పిస్తున్న తరహాలోనే రోజోలిబండ రైతుల కోసం అదే తరహా పనులను ప్రభుత్వం త్వరలో ప్రారంభించనుంది.మహారాష్ట్రలో గోదావరిపై ఎగువన బాబ్లీ తదితర ప్రాజెక్టుల నిర్మాణం వల్ల నీరు లేక బోసిపోతున్న తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు రివర్స్ బుల్ పంపింగ్ సిస్టం ద్వారా నీరందించేందుకు ఎత్తిపోతల పనులకు ఇటీవలే ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ విధంగా నీటిని మళ్లించడం చారిత్రాత్మకం కాగా ≫2

ప్రాజెక్టులపై కేసులెందుకు?

జాప్యం కారణంగా ఖజానాపై భారం

అన్ని కేసులూ ప్రభుత్వం గెలిస్తేనే మంచిది..

సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కావాలి

మంత్రి హరీష్‌రావు


శనివారం నీటిపారుదల ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రాజెక్టులపై ఉన్న కేసులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండడం వల్ల ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోందని ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు అన్నారు. ప్రభుత్వ న్యాయవాదులు, భూసేకరణ డిప్యూటి కలెక్టర్లతో శనివారం జలసౌధలో ఆయన సమీక్ష నిర్వహించారు. నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతే రైతులకు న్యాయం చేయలేమన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాలకు కేసులు అడ్డంకి కాకూడదన్నారు. న్యాయపరమైన చిక్కులను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు. కేసులన్నీ ప్రభుత్వమే గెలవాలన్నారు. కోర్టు తీర్పులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాకుండా బలమైన వాదనలు చేయాలని చెప్పారు. ప్రాజెక్టులపై ఉన్న కేసులను ఆయన సమీక్షించారు. ఆయా కేసుల్లో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయకపోవడం, సమర్థవంతంగా వాదించకపోవడం వంటి కారణాలతో కొన్ని సంధర్భాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యం, రైతాంగం ప్రయోజనాలు, వ్యవసాయరంగంలో సంక్షోభానికి చరమగీతం పాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కోర్టుల్లో బలంగా వినిపించాలన్నారు. సిఎం కెసిఆర్ దీర్ఘకాలిక వ్యూహాలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. అందుకు అనుగునంగా ఇరిగేషన్, రెవెన్యూ, న్యాయ శాఖలు, ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చూసుకోవాలన్నారు. దేవాదుల, కల్వకుర్తి తదితర ప్రాజెక్టుల్లో పది, 20ఎకరాల భూసేకరణ సమస్యలు కోర్టు కేసుల్లో చిక్కుకున్న కారణంగా వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించలేకపోతున్నామన్నారు. ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కొన్ని శక్తులు గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టులో తప్పుడు కేసులు వేస్తున్నాయన్నారు. ఈ కేసులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని చెప్పారు. ప్రజాప్రయోజనాలను బలంగా వాదించాలని ఇరిగేషన్ లీగల్ టీం ను ఆదేశించారు. భూసేకరణ కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కొన్ని సంధర్భాల్లో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కన్నా భూనిర్వాసితుల పరిహారం చెల్లింపులే అసాధారణంగా ఉన్నాయన్నారు. మానేరు ప్రాజెక్టు వ్యయం రూ.400కోట్లు కాగా పరిహారం చెల్లింపుల కోసం రూ.1400కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. స్టే ఉత్తర్వుల కారణంగా ప్రాజెక్టులు, కాలువల నిర్మాణం పనులు పెండింగ్‌లో పడుతున్నాయన్నారు. స్టే వచ్చిన వెంటనే దానిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇరిగేషన్, రెవెన్యూ ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయ లోపం వల్ల కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని కొందరు జిల్లా జిపిలు ఈ సంధర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన సూచించారు. ఇక నుంచి లీగల్ టీంతో పాటు జిల్లాల ప్రభుత్వ న్యాయవాదులు, ఇరిగేషన్ అధికారులతో వెంటనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన కోర్టు కేసులు, వాటి పరిస్థితిపై ఈ సంధర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ≫2

విక్రం గౌడ్‌కు బెయిలు... జైలు నుంచి విడుదల 2లో

విక్రం గౌడ్‌కు బెయిలు

జైలు నుంచి విడుదల

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: తన ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనలో నిందితుడుగా తేలి అరెస్టయి జైల్లో వున్న యువజన కాంగ్రెస్ నాయకుడు విక్రం గౌడ్ కు నాంపల్లి కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. గత నెల 28వ తేదీన బంజారాహిల్స్‌లోని తన విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘ టన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీనిపై నెలకొన్న మిస్టరీని పోలీసులు మూడు రోజుల్లోనే ఛేధించడం తెలిసిందే. 2019 శాసనసభ ఎన్నికల్లో ప్రజల నుంచి సానుభూతి పొందేందుకు, ఇదే సమయంలో తనకు భారీగా రుణాలు ఇచ్చిన వారిని బెదిరించేందుకు విక్రంగౌడ్ కిరాయి హంతక ముఠాతో 50 లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకుని తనపై మూడు రౌండ్ల కాల్పులు జరిపించుకున్నట్లు పోలీసులు తేల్చారు. ఈ కేసుకు సంబంధించి అనంతపురం జిల్లా కదిరి మండలం కట్టగుల్లకు చెందిన పాత నేరగాడు నందకుమార్ అలియాస్ నందు, అదే ప్రాంతానికి చెందిన గోవింద్ రెడ్డి. షేక్‌అహ్మద్ ఖాన్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన పాత నేరగాడు రయీస్ ఖాన్, అనంతపురం జిల్లాకు చెందిన కోకంటి బాబూజాన్‌లను ఈ నెల రెండవ తేదీన అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో వున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి అరెస్టయిన నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా కాల్పుల కేసులో మరిన్ని వివరాల వెల్లడికోసం నిందితులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. కాగా ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న విక్రం గౌడ్‌కు నాంపల్లి కోర్టు బెయిలు మంజూరు చేయడంతో రాత్రి ఏడు గంట ల ప్రాంతంలో అతను చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా బెయిలుపై విడుదలైన విక్రంగౌడ్ ప్రతి ఆదివారం బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో సంతకం చేయాల్సి వుంటుంది. ఇదే సమయంలో పోలీసులవిచారణకు అతను సహకరించాల్సి ఉంటుంది. కాగా ఇదేకేసులో చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్ అలియాస్ నందు, గోవింద్ రెడ్డి, షేక్ అహ్మద్ ఖాన్, రయీస్ ఖాన్, బాబూజాన్‌లకు ఇంకా బెయిలు మంజూరు కాలేదు.

వారం - వర్జ్యం

20-8-2017 ఆదివారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
చతుర్దశి రా. 1.54
పుష్యమి సా. 6.08
రా. సా. 4.30-6.00
వర్జ్యం లేదు



రైలు ప్రమాదంలో గాయపడ్డ ఓ ప్రయాణికుడు

పట్టాలపై ఘోరం



గాయపడ్డ ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

అడుగుల గుంతలో పడడంతో ఒకదానిపై ఒకటి పడ్డాయి, గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్న స్థానికులు క్షతగాత్రులకు సహాయక చర్యలను చేపట్టారు. రైల్వేశాఖ అధికారుల చొరవతో ప్రమాదస్థలికి మెడికల్ వ్యాన్స్, వైద్య సిబ్బంది చేరుకుని మరింత ముమ్మ రంగా సహాయక చర్యలను కొనసాగించారు. ప్రమాదం శనివారం సాయంత్రం 5:50 జరిగింది. ఢిల్లీకి వంద కిలోమీటర్ల దూరంలో జరిగిన ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సంఘటనపై రైల్వేశాఖ మంత్రి సురేష్‌ప్రభు వెంటనే స్పందించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు మంత్రి పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన లోపాలు, వాటికి కారణమైన బాధ్యులైన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రైలు ప్రమాద ఘటనపై మంత్రి విచారణకు ఆదేశించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై తెలుసుకునేందుకు ఏటీఎస్ బృందాలు రంగంలోకి దిగాయి. ప్రమాదానికి ఉగ్రవాద కోణం కూడా ఉందనే ఉద్దేశంతో ఏటీఎస్ బృందాలు ప్రమాద స్థలంలో అణువణువును గాలిస్తున్నాయి. బాధితుల వివరాలను తెలుసుకునేందుకు రైల్వేశాఖ హెల్ప్‌లైన్లను కూడా ఏర్పాటు చేసింది. ప్రమాద స్థలిపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరుపున ఇద్దరు మంత్రులను సంఘటన స్థలానికి తరలించి ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలన్నారు. ప్రమాదంలో జరిగిన మూడు గంటలు అంటే 9:25 గంటలకు 23 మంది చనిపోయారని, 400 మందికి పైగా గాయపడ్డారని పోలీసులు నిర్ధారించారు. సహాయక చర్యల కోసం క్రోమా సహాయక టీంలు సిద్ధంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ.నడ్డా ఆదేశించారు. సహాయక చర్యల కోసం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 35 అంబులెన్స్‌లు, ఫుడ్ ప్యాకెట్లు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వాలంటీర్లను మీరట్ నుంచి సంఘటన స్థలానికి ప్రభుత్వ తరుపున ప్రతినిధి తెలిపారు. సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రుల సహాయక చర్యలను ముమ్మరం చేయాలని తెలిపారు. మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన మే 2014 నుంచి ఇప్పటి వరకు 27 రైలు ప్రమాదాలు జరిగాయని 259 మంది ప్రయాణీకులు ప్రాణాలను పొగొట్టుకున్నారు. 859 మంది గాయాలకు గాయపడ్డట్లు కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సుర్జేవాలా తెలిపారు.



యుపి సిఎం ఆదిత్యనాథ్

ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాద మృతులకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. ప్రభుత్వం ఉచితంగా క్షతగాత్రులకు ఆధునిక వైద్యాన్ని అందించనుందని తెలిపారు. ఈ ప్రమాదంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. గాయపడ్డ వారికి తక్షణ సహాయక, పునరావాస చర్యలను చేపట్టాలని తెలిపారు. సంఘటనపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ శ్రేణులకు ఆమె సూచించారు.

తీరనున్న రాజోలిబండ రైతుల కష్టాలు

ఇదే తరహాలో గత కొన్నేళ్లుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లు ఆర్డీఎస్ ఆధునీకరణ పనులను అడ్డుకుంటుండంతో దీని ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. శ్రీరాంసాగర్ తరహాలోనే దీనికి పునరుజ్జీవం కల్పించేందుకు రివర్స్ బుల్ ఎత్తిపోతల పథకం నిర్మించనున్నారు. ఎస్సారెస్పీ ఎత్తిపోతలతో పాటే ప్రభుత్వం దీనికి తొలుత రూ.783కోట్లతో చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిధులకు ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. శ్రీరాంసాగర్ ఎత్తిపోతలను ప్రారంభించడంతో ఇక దీని పనులను ప్రారంభించేందుకు సర్కారు సిద్ధమైంది. ఇప్పటికే దీని తొలిదశ పనులకు టెండర్లు ఆహ్వానించడం, గుత్తేదారులు బిడ్లు దాఖలు చేయడం జరిగిపోయింది. వీటిని రెండు రోజుల క్రితమే తెరిచారు. రూ.161 కోట్ల విలువైన ఈ పనుల కోసం మూడు సంస్థలు పోటీ పడ్డాయి. 1.89లెస్‌కు కోట్ చేసి న్యూ(ఎన్ఇడబ్ల్యూ) సంస్థ ఈ పనులను దక్కించుకుంది. సాంకేతిక అర్హతలను కమిషనర్ ఆఫ్ టెండర్స్ పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తవగానే ఒప్పందాలు జరగనున్నాయి.

55,600గ్యాప్ ఆయకట్టుకు నీరు

తుమ్మిళ్ల ఎత్తిపోతల పూర్తయితే దీని ద్వారా ఆర్‌డిఎస్ కింద ప్రస్తుతం ఉన్న జోగులాంబ గద్వాల జిల్లాలోని 55,600ఎకరాల గ్యాప్ ఆయకట్టుకు నీరందుతుందని ప్రభుత్వం చెబుతోంది. తుంగభద్ర నదిపై సుంకేశుల బ్యాక్‌వాటర్‌ను ఉపయోగించుకుంటు తుమ్మిళ్ల గ్రామం వద్ద ఈ ఎత్తిపోతలను నిర్మించనున్నారు. ఆర్డీఎస్ కెనాల్ 75కిలోమీటర్ వద్ద నుంచి 143కిలోమీటర్ వరకు (చివరి వరకు) నీరందుతుంది. ఎత్తిపోతలతో పాటు మల్లమ్మకుంట, జులకల్, వల్లూర్ రిజర్వాయర్ల నిర్మాణాలను ప్రతిపాదించారు. మొదటి దశలో పంప్‌హౌజ్‌తో పాటు ప్రెషర్‌పైప్‌లైన్‌ను ఆర్‌డిఎస్ వరకు 9.6కిలోమీటర్లు నిర్మిస్తారు. దీనికి రూ.397కోట్లు ఖర్చు అవుతాయని అంచనావేయగా నెట్ ఖర్చు రూ.190కోట్లు. రెండో దశలో రూ.386కోట్లతో మల్లమ్మకుంట, జులకల్, వల్లూర్ రిజర్వాయర్లు, అప్రోచ్ మరియు ఫీడర్ కెనాళ్ల నిర్మాణాలు చేపడతారు. ఈ పనులు పూర్తయితే ఆర్డీఎస్ ద్వారా తెలంగాణకు ఉన్న పూర్తి స్థాయి నీటి కేటాయింపు 15.9టిఎంసీలను వాడుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ పరిధిలోని 85,500ఎకరాలకు సాగునీరందుతుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. తెలంగాణకు 15.9టిఎంసీల నీరు కేటాయించినా ఆర్డీఎస్ కాల్వల్లో పూడిక కారణంగా ఏనాడు పూర్తిస్థాయిలో నీటిని మనం వినియోగించుకోలేదని, ఈ ఎత్తిపోతల పూర్తయితే ఇక పూర్తి స్థాయి నీటి వినియోగం జరుగుతుందని అంటున్నారు.

భక్తరామదాసు తరహాలోనే

భక్త రామదాసు ప్రాజెక్టు తరహాలోనే ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుల కోసం కొనుగోలు చేసిన మోటార్లను దీనికి సర్దుబాటుచేయాలని నిర్ణయించారు. తుమ్మిళ్ల వద్ద ఎత్తిపోతల నిర్మించి 5.5టిఎంసీల నీటిని తరలించే విధంగా దీనిని నిర్మించనున్నారు. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్‌ల కోసం కొనుగోలు చేసిన 8 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ఆరు మోటార్లు ఉన్నాయి. వీటిలో రెండింటిని భక్తరామదాసుకు వినియోగించారు. మిగిలిన నాలుగింటిని ఈ ఎత్తిపోతలకు వినియోగించాలని నిర్ణయించారు. ఒక్క మోటార్ ద్వారా 275క్యూసెక్కుల నీటిని విడుదల చేయవచ్చు. తుమ్మిళ్ల మొదటి దశలో భాగంగా తంగడి వద్ద తుంగభద్ర నుంచి ఈ మోటార్ల ద్వారా 9.6కిలోమీటర్ల ప్రెషర్ మెయిన్స్ ద్వారా నీటిని తరలించి ఆర్డీఎస్ కాల్వలో పోస్తారు. రెండో దశలో కాల్వను క్రాస్ చేసుకుంటూ ప్రెషర్ మెయిన్స్‌ను పొగిడించి నీటిని మల్లమ్మకుంటలో పోస్తారు. దీని కోసం మల్లమ్మకుంటను 0.34టిఎంసీల సామర్థ్యానికి అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. దీంతో పాటు ఆర్డీఎస్ కాలువలను అనుసరించి మరిన్ని చెరువులను పటిష్టపరిచి నీటి నిల్వకు ఉపయోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

15.9టిఎంసీలు

ఆర్డీఎస్ కింద తెలంగాణకు 15.9టిఎంసీల నీటి కేటాయింపులు ఉన్నాయి. దీంతో అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాలోని 87,500ఎకరాలకు సాగునీరందించే అవకాశం ఉంది. ఈ నీటిలో కర్ణాటకలోని తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 7టిఎంసీలు, పరివాహకం నుంచి మరో 8టిఎంసీలు నీరు లభ్యమవుతుంది. కర్ణాటక నుంచి ఆర్డీఎస్‌కు నీటిని తరలించే కాల్వలన్నీ పూడికతో నిండిపోవడంతో సరిపడా నీరు రావడం లేదు. ఈ కాల్వల ఆధునీకరణకు కర్ణాటక రాష్ట్రం ఇప్పటికే రూ.72కోట్లు చెల్లించింది. పనులు పూర్తయితే పూర్తి స్థాయిలో 15.9టిఎంసీల నీటిని మహబూబ్‌నగర్ జిల్లా ఆయకట్టుకు అందించవచ్చు. ప్రస్తుతం కాల్వలన్నీ పూడికతో నిండి పోవడంతో కనీసం 3 నుంచి 4టిఎంసీల నీరు కూడా రావడం లేదు. ఫలితంగా 87,500ఎకరాలకు సాగునీరందించాల్సిన ఆర్డీఎస్ ప్రస్తుతం 25 నుంచి 30వేల ఎకరాలకు అతి కష్టం మీద నీరును అందిస్తోంది.

ఆధునీకరణ పనులకు అంగీకారం తెలపడమే కాకుండా తెలంగాణకు ఉన్న నిర్ణీత కేటాయింపుల నీటిని వాడుకునేందుకు కూడా అభ్యంతరం లేదని ఏపి తెలపడం విశేషం. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ సైతం ఏపికి తుంగభద్ర నుంచి ఏపికి 4టిఎంసీల నీటిని అదనంగా కేటాయించింది. అయితే ఆ నీటిని ఆర్డీఎస్ కుడి కాలువ ద్వారా తీసుకోవచ్చని తెలంగాణ చెపుతోంది. తెలంగాణ నీటిని తరలించే కాల్వల్లోని పూడికను తొలగిస్తే ఈనీటిని వినియోగించుకోవచ్చంటున్నారు.

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

కల్పించే బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అత్యవసరమని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం తమ ప్రయత్నాలను నిరంతరం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు.

బీడీ పరిశ్రమల యజమాన్యాలతో మంత్రి కెటిఆర్ సమావేశం

బీడి పరిశ్రమ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉన్న జిఎస్‌టి పన్ను పోటు నేపథ్యంలో పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు బీడి పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం అయ్యారు. బేగంపేట క్యాంపు కార్యాలయంలో సమావేశమైన మంత్రి, బీడి కార్మికుల జీవితాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, బీడి కార్మికులు, వారి సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి మొదటి నుంచి శ్రద్ధ వహిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.1000 పింఛను ఇస్తుందన్నారు. ఈ పరిశ్రమలపై జిఎస్‌టి పన్ను రేటు తగ్గించేలా కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ముఖ్యమంత్రి ఒక లేఖ రాసారన్నారు. వచ్చేనెల హైదరాబాద్ జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఈ అంశాన్ని మరోసారి లేవనెత్తే బోతున్నారని మంత్రి తెలిపారు. బీడి పరిశ్రమపై పన్ను అధికంగా వేయడం వల్ల కలిగే సమస్యలు దేశంలోని పలు రాష్ట్రాల్లోని ప్రజలు జీవన భృతిపైన విపరీతమైన ప్రభావం చూపించనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు పార్టీలను కలిసి కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని మంత్రి కంపెనీల యాజమాన్యాలను సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం ప్రభుత్వం స్పందించిందని, మరింత ఒత్తిడి తీసుకుని వచ్చే జిఎస్‌టి పన్ను రేటును తగ్గిస్తుందని, ఈదిశగా పరిశ్రమకు కార్మికులకు తమ ప్రభుత్వం మద్దతు ఉంటుందని తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:114 DrawDate on:19/08/17

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.10.000/- S 095043	1st Prize Rs.10.000/- K 566886
2nd Prize Rs.7.000/- 50938	2nd Prize Rs.7.000/- 30320
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
05201 20342 23705 49882 57361	02252 03110 24738 27280 62838
63465 73623 88923 90403 93436	82332 83794 86203 91959 92167
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0113 2130 2752 4512 4651 6243 8123	0652 2794 3111 3282 4283 6165 6352
8187 8295 9564	8281 9478 9729
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0151 0541 3698 5501 5509 6007 6079	0702 0865 1737 1871 4104 4405 4824
6259 6416 7928	8998 9387 9713
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0055 1542 3789 5223 6714 7800 9483	0155 1596 2911 4345 5968 7090 8896
0252 1626 3844 5313 6720 7894 9572	0254 1612 2955 4384 6010 7135 9029
0389 2205 3955 5343 6721 7964 9623	0292 1788 3017 4547 6058 7272 9041
0734 2371 3980 5372 6762 7976 9627	0386 1792 3109 4559 6183 7576 9121
0771 2493 4282 5482 6796 8077 9746	0459 1815 3228 4702 6217 7624 9195
0974 2497 4303 5594 6924 8107 9758	0501 1939 3235 4844 6289 7806 9340
0985 2614 4343 5702 7022 8112 9842	0599 1948 3259 4900 6298 7975 9365
1197 2694 4468 5748 7153 8223 9844	0777 1963 3306 4942 6393 8065 9634
1216 2837 4538 5769 7155 8701 9891	0837 1978 3325 5082 6481 8127 9792
1249 2854 4612 5911 7197 8869 9986	0860 2107 3584 5152 6668 8174 9970
1256 2980 4689 5914 7236 8937	1060 2297 3925 5242 6704 8218
1407 3026 4792 6011 7353 9019	1230 2422 3928 5264 6841 8330
1439 3100 4877 6110 7504 9039	1269 2619 3945 5533 6901 8335
1470 3466 4995 6395 7581 9192	1301 2742 4116 5839 7004 8640
1519 3697 5072 6695 7632 9433	1451 2888 4318 5890 7081 8730

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:114 DrawDate on:19/08/17

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.10.000/- R 843761	1st Prize Rs.10.000/- D 988703
2nd Prize Rs.7.000/- 58346	2nd Prize Rs.7.000/- 34031
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
02136 03871 10611 15874 20279	06976 14801 38367 52521 53060
30809 76279 90251 94493 95296	71324 76137 77161 91416 94392
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0828 0864 1024 1178 2195 4913 5673	1956 2264 2415 2856 6598 7954 8435
6764 8609 9405	8452 8550 9517
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1344 2749 3913 4864 6062 6136 6201	0712 0912 1389 2867 4485 4771 6631
6774 6866 9625	6868 8066 9930
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0073 1332 3009 4326 6469 7442 8893	0071 1796 3300 4563 6462 7780 8534
0356 1384 3069 4329 6559 7619 8958	0145 2076 3374 4661 6599 7788 8612
0363 1651 3086 4395 6576 7689 9012	0162 2113 3452 4774 6639 7931 8955
0497 1713 3121 4483 6790 7742 9119	0275 2326 3723 4881 6641 7932 9152
0602 1736 3151 4648 6825 7824 9216	0421 2542 3751 4906 6845 7967 9363
0887 1765 3154 4760 6885 7835 9294	0504 2607 4004 5504 6877 7968 9492
0903 2009 3213 4853 7000 7865 9566	0505 2813 4070 5644 6972 8006 9494
0926 2183 3411 5215 7005 7911 9737	0535 2836 4089 5754 7044 8031 9540
0931 2305 3493 5311 7058 7971 9827	0797 2938 4092 5776 7108 8090 9877
1109 2392 3534 5428 7071 8094 9975	0983 2959 4182 5780 7254 8128 9995
1111 2598 3547 5520 7178 8244	1165 3022 4221 5937 7403 8159
1116 2615 3922 5897 7256 8316	1327 3029 4293 5990 7578 8252
1142 2781 4050 6303 7294 8476	1361 3081 4455 6015 7670 8253
1202 2945 4079 6339 7344 8726	1462 3211 4500 6226 7737 8458
1328 2968 4180 6428 7436 8795	1679 3248 4535 6323 7762 8483

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:114 DrawDate on:19/08/17

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.10.000/- T 059551	1st prize Rs.10.000/- N 247061
2nd Prize Rs.7.000/- 64166	2nd Prize Rs.7.000/- 79132
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
16310 29108 34148 35642 38032	10737 11444 27988 30118 32088
45470 48179 51364 69500 83207	40847 64586 66646 67229 78801
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0527 1492 1500 1569 3005 4467 6833	0274 0849 3382 3823 4023 4530 7060
7195 8588 9672	8415 8734 9878
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1073 1671 2442 2910 4322 5434 5926	2573 3533 3546 3571 4627 5346 6300
6380 7721 9173	9416 9636 9647
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0298 1574 3817 5503 7131 8055 9323	0016 2163 3719 5366 7104 8576 9239
0329 1614 4100 5648 7252 8064 9432	0234 2184 3845 5377 7258 8622 9259
0572 1846 4119 5973 7532 8070 9452	0316 2311 3868 5378 7289 8647 9402
0596 1966 4162 6038 7595 8193 9481	0382 2457 3978 5414 7343 8724 9536
0677 1973 4436 6139 7643 8425 9522	0525 2605 4140 5493 7379 8882 9554
0684 2168 4471 6302 7675 8545 9578	0597 2869 4197 5496 7539 8912 9589
0694 2230 4544 6431 7821 8600 9597	0933 2874 4215 5765 7551 8953 9648
0904 2360 4697 6584 7867 8626 9703	0987 3043 4352 5833 7612 8988 9856
0922 2596 4819 6672 7889 8663 9765	1085 3093 4589 6166 7729 9009 9927
0948 2703 4927 6702 7901 8707 9813	1497 3143 4733 6167 7840 9048 9968
0963 2825 4937 6769 7913 8785	1531 3236 4773 6311 8057 9076
0997 3291 5010 6837 7942 8949	1677 3453 4802 6453 8232 9081
1421 3470 5125 6842 7960 9176	1829 3469 5036 6783 8246 9165
1507 3589 5231 6883 7987 9179	1843 3519 5294 6815 8535 9170
1544 3810 5332 6909 8015 9258	2041 3609 5340 7084 8539 9227

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:114 DrawDate on:19/08/17

KUMARAN SERIES	VISHNU SERIES
1st prize Rs.10.000/- K 417056	1st prize Rs.10.000/- V 242860
2nd Prize Rs.7.000/- 93482	2nd Prize Rs.7.000/- 13907
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
03066 07108 13600 19523 20343	01353 04846 07733 18302 27405
35030 44249 51563 76225 97329	29863 37429 51346 74681 92415
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0480 0808 1909 1943 4665 4919 5246	0214 3130 3716 3819 4173 4417 6413
6396 7217 9153	8213 8290 9693
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0781 3001 4890 5525 6192 7770 7789	0394 2551 4498 4721 5534 5750 5953
8230 9118 9290	6479 6554 9086
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0116 1528 2969 4501 5625 6925 9028	0125 2822 4560 5598 6832 8300 9583
0326 1549 3116 4518 5652 7216 9123	0203 2846 4562 5700 6894 8334 9587
0396 1787 3146 4554 5669 7299 9135	0280 2901 4610 5727 6896 8465 9663
0429 2101 3347 4722 5755 7331 9189	0300 3072 4613 5827 7017 8523 9735
0473 2129 3371 4770 5896 7531 9306	0811 3483 4615 6066 7042 8583 9749
0474 2164 3530 4926 6013 8043 9382	1042 3587 4668 6236 7047 8597 9816
0571 2201 3882 4992 6147 8060 9614	1446 3635 4816 6248 7093 8668 9871
0618 2240 3939 5027 6205 8100 9678	1832 3737 4963 6255 7242 8674 9922
0740 2246 4051 5029 6433 8457 9743	1919 3869 5070 6326 7307 8824 9926
0761 2309 4186 5230 6518 8481 9782	2077 4096 5135 6354 7354 8826 9950
1162 2492 4263 5292 6570 8494	2094 4200 5237 6474 7411 8977
1231 2759 4429 5304 6624 8594	2186 4204 5247 6493 7708 9358
1338 2771 4434 5357 6626 8656	2366 4205 5422 6521 7946 9466
1401 2805 4446 5386 6705 8715	2678 4213 5506 6543 8053 9477
1488 2957 4460 5619 6793 8929	2708 4245 5547 6564 8161 9495

ప్రాజెక్టులపై కేసులెందుకు?

ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె.జోషి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, టిఎస్ లా సెక్రటరీ నిరంజన్‌రావు, ఇఎన్‌సి మురళీధర్‌రావు, అడ్మిన్ ఇఎన్‌సి నాగేందర్‌రావు, కాళేశ్వరం సిఇ ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లాల ప్రభుత్వ ప్లీడర్లు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు పాల్గొన్నారు.



శనివారం ప్రొటోకాల్ వదలి మోటార్ సైకిల్‌పై వెళ్తున్న పుదుచ్చేరి గవర్నర్ కిరణ్ బేడీ

సిఎం కెసిఆర్‌కు గవర్నర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, అగష్టు19 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్‌కు ప్రతిష్టాత్మకమైన 'అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017' అవార్డును భారత ప్రభుత్వం ఎంపిక చేసినందుకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ తెలిపారు. రాష్ట్రంలో ప్రధానంగా పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేసి తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి అంకితభావంతో ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న విశేష కృషికి ఇది సరైన గుర్తింపు అని గవర్నర్ పేర్కొన్నారు.

నేటి భూసర్వే సమావేశం 23కు వాయిదా

హైదరాబాద్, ఆగష్టు 19 ప్రభాతవార్త: ఆదివారం ప్రగతిభవన్‌లో జరగాల్సిన భూసర్వే సమావేశం ఈనెల 23కు వాయిదా పడింది. రాష్ట్రంలోని అన్ని భూములపై సమగ్రంగాగ్రామస్థాయిలో సర్వే చేసేందుకు విధి, విధానాలపై చర్చించేందుకు సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో నేడు జరగాల్సిన ఈ సమావేశం ఈనెల 23వ తేదీకి వాయిదా పడినట్లు సిఎం కార్యాలయం తెలిపింది.

వలసలకు బిజెపి ఊతం!

ప క్కకు పెట్టింది. దీనికి రాష్ట్రానికి చెందిన బిజెపి నేతల ఒత్తిడి కూడా జత అయింది. తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలు పెంచితే స్వయంగా బిజెపి అన్ని సీట్లలో పోటీ చేసేందుకు సరైన అభ్యర్థులు కూడా తమకు లభించరని బిజెపి నేతలు జాతీయ నాయకత్వం ముందు మొర పెట్టుకున్నారు. దీంతో రాజ్యాంగబద్ధంగా ఉన్న నిబంధనను చూపి కేంద్రం తెలుగు రాష్ట్రాలకు మొండి చేయి చూపింది. ఈ పరిస్థితి తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా కొంత ఇరకాటమే. పార్టీలు పిరాయించి చేరిన వారందరికీ ఆనాడు లభించిన హామీ ఏమిటంటే నియోజక వర్గాల సంఖ్య పెరుగుతుంది.. అందరికీ సీట్లు సర్దుబాటు అవుతాయనే కారణం చూపారు. కానీ అనుకున్నది ఒకటి జరిగింది ఒకటి. దీంతో టిఆర్ఎస్‌లో టికెట్ లభించని వారిలో ఎక్కువ మంది తమపార్టీ వైపు తప్పక వస్తారని బిజెపి ఆశిస్తున్నది. రాజకీయనేతలు ఎన్నికల సమయంలో టికెట్ లభించని స్థితిలో... ప్రత్యామ్నాయంగా తప్పక బిజెపిని ఆశ్రయిస్తారని పార్టీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు.పైగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటంతోపాటు తిరిగి ఎన్నికల్లో ఘన విజయం సాధించి కేంద్రంలోతప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే విశ్వాసం ప్రచారంలో ఉన్నందున టిఆర్ఎస్‌లో టికెట్ లభించని అసమ్మతి వాదులంతా తమ పార్టీ నీడకు వస్తారని భావిస్తున్నారు. పైగా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఈ మేరకు చేసే ప్రయత్నాలు ఫలవంతం అవుతాయని అంటున్నారు. పైగా షా నేరుగా చొరవ తీసుకొని ఆయా పార్టీల్లో ని ముఖ్య నాయకుల జాబితాను సేకరించి వారిని తమ పార్టీలో చేర్చుకునేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. కేంద్రం ప్రభుత్వంలో తెలుగు దేశం పార్టీ భాగస్వామి కావడంతోపాటు గత ఎన్నికల్లో మిత్రపక్షంగా బరిలోకి దిగినప్పటికీ ఈ దఫా తెలంగాణలో టిడిపితో సఖ్యతకు ససేమిరా అని రాష్ట్ర నేతలు అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు నిర్ణయించారు. దీంతో టిడిపి నుంచికూడా తమ పార్టీలోకి వలసలుంటాయని భావిస్తున్నారు. ఇక కాంగ్రెస్ నేతలు ఎక్కువ సంఖ్యలో బిజెపిలోకి చేరే అవకాశాలను వారు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో తమ పార్టీ బలం ప్రస్తుతం తక్కువగా కనిపిస్తున్నప్పటికీ అన్ని ప్రాంతాల్లో లేదనే భావన ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి అన్ని పార్టీల నుంచి వచ్చి చేరే వారితో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి బలం, బలగం పెరిగి వచ్చే ఎన్నికల నాటికి దీటైన ప్రత్యామ్నాయంగా ప్రజలు గుర్తించి గెలిపిస్తారనే అంచనాతో బిజెపి రాష్ట్ర నాయకత్వం ఉంది. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలు తమకు ఉపకరిస్తాయని, ఇక బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రధాని మోడి చెరిస్మాతోపాటు మారుతున్న పరిస్థితులన్నీ ఇందుకు ఉపకరిస్తాయని బిజెపి సీనియర్ నేతలు ధీమాగా మాట్లాడుతున్నారు.

కెసిఆర్ భేష్

కేటగిరీ కింద ఈ అవార్డు కేసీఆర్‌కు దక్కింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయక త్వంలో తెలంగాణలో వ్యవసాయ రంంలో విప్లవాత్మకమైన విధానాలు, పథకాల అమలుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించినట్లు భారత ఆహార, వ్యవసాయ మండలి ప్రకటించింది. వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ ఈ అవార్డుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును ప్రతిపాదించింది. సెప్టెంబర్ 5వ తేదీన న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలస్‌లో జరుగనున్న అంతర్జాతీయ వ్యవసాయ నాయకత్వ సదస్సులో కేసీఆర్‌కు భారత ఆహార, వ్యవసాయమండలి ఈ అవార్డును అందజేయనుంది. భారత ఆహార వ్యవసాయ మండలి 2008 సంవత్సరం నుండి వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి కృషి చేసే వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోంది. 2008లో ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్, 2009 డాక్టర్ బలరాం జక్కర్, 2010లో శరద్‌పవార్, 2011లో ప్రొఫెసర్ పికె ధుమాల్, 2012లో డాక్టర్ రామన్‌సింగ్, 2013లో ఎస్‌హెచ్ ప్రకాష్‌సింగ్ బాదల్, 2014లో అఖిలేష్‌యాదవ్, 2015లో శివరాజ్ చౌహాన్, 2016లో రతన్ టాటాకు వ్యవసాయ లీడర్‌షిప్ అవార్డుకు కేంద్ర ఆహార, వ్యవసాయ మండలి ఎంపిక చేసింది. కాగా తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పలు చర్యలు చేపట్టారు. ఉత్తర, దక్షిణ తెలంగాణు సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి సాగు నీటిని అందించేందుకు కేసీఆర్ పట్టుదలతో ముందుకు వెళుతున్నారు. నకిలీ విత్తనాల బారినపడి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకునే దిశగా కాంప్రెన్షేషన్ చట్టాన్ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయంలో నష్టాలపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ప్రధానంగా సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతాంగాన్ని రుణ విముక్తులను చేసేందుకు 17 వేల కోట్ల రూపాయల మేర రుణ మాఫీని అమలు చేశారు. అంతేకాకుండా వచ్చే ఖరీఫ్ సీజను నుండి ప్రతీ రైతుకు వానాకాలం, యాసంగి సాగు నిమిత్తం అవసరమైన పెట్టుబడి కింద ఎకరానికి 8 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా రైతుల భూములకు సంబంధించి సమగ్ర సర్వేను నిర్వహింప చేస్తున్నారు. వీటితోపాటు, రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా సాగుకు ఉచితంగా, నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో ఇటువంటి అనేక చర్యలు చేపట్టిన ముఖ్యమం త్రి కేసీఆర్ కృషిని గుర్తించిన భారత ఆహార, వ్యవసాయ మండలి ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ)శాఖ, మెదక్ జిల్లా
ఫారం-C
ప్రిలిమినరీ నోటిఫికేషన్

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10A మినహాయింపు అనుసరించి)
(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నం.G1/890/2017 తేది: /08/2017
రెవెన్యూ డివిజనల్ అధికారి/భూసేకరణ అధికారి, ఫైల్ నం.B/1546/2017 తేది: /08/2017
Gezette No.10

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, మెదక్ గారు దిగువ నిర్దిష్ట పరచిన మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండలములోని మంతూర్ గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.80.08 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం ఆయిన ఉన్నదని భావించనైనది.
కావున మెదక్ జిల్లా నర్సాపూర్ మండలములోని మంతూర్ గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.80.08 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

పట్టా భూముల పెద్యూలు
గ్రామము:మంతూర్ మండలము: నర్సాపూర్ జిల్లా: మెదక్

						సరిహద్దులు				చెట్లు		నిర్మాణములు	
క్ర. సం.	సర్వే నం	భూమి రకం	భూమి స్వభావం	భూసేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు/ అనుభవదారు ఆసక్తిదారు పేరు మరియు చిరునామా	తూర్పు	పడమర	ఉత్తరము	దక్షిణము	రకము	సంఖ్య	రకము	విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8	9	10	11		12	
1	72	పట్టా	తరి	00-02	అయ్యన్నగారి లక్ష్మీ నారాయణ గౌడ్, తండ్రి లింగం గౌడ్	అయ్యన్నగారి నర్సాగౌడ్	రోడ్డు	అందనగరం యాద గౌడ్	అయ్యన్నగారి బిక్షపతిగౌడ్	ఈత	2		
2	73/అ1	పట్టా	మెట్ట	01-00	అయ్యన్నగారి శ్రీనివాస్ గౌడ్, తండ్రి అంజాగౌడ్	సి.సి. కుంట	P.W.D రోడ్డు	అయ్యన్నగారి లక్ష్మీనారాయణ గౌడ్	అయ్యన్నగారి స్వప్న	చింత జామ వేప నీలగిరి ఈత	3 1 1 8 40		
3	73/అ2	పట్టా	మెట్ట	01-00	అయ్యన్నగారి శ్రీకాంత్ గౌడ్, తండ్రి అంజా గౌడ్	సి.సి. కుంట	P.W.D రోడ్డు	అయ్యన్నగారి లక్ష్మీనారాయణ గౌడ్	అయ్యన్నగారి స్వప్న				
4	73/ఆ	పట్టా	మెట్ట	00-19	అయ్యన్నగారి గోపాల్ గౌడ్, తండ్రి పెంటా గౌడ్	సి.సి. కుంట శివారు	అయ్యన్నగారి మల్లికార్జున్ గౌడ్	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్	అయ్యన్నగారి మల్లికార్జున్ గౌడ్				
5	73/అ3	పట్టా	మెట్ట	01-00	అయ్యన్నగారి కలమ్మ భర్త రాఘవేందర్	సి.సి. కుంట శివారు	రోడ్డు	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్	అయ్యన్నగారి కలమ్మ	నీలగిరి	4	బోరు-1	
6	73/ఆ1	పట్టా	మెట్ట	01-00	లక్ష్మగౌని అర్జున్ గౌడ్, తండ్రి అంజా గౌడ్	సి.సి. కుంట	P.W.D రోడ్డు	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్	అయ్యన్నగారి కలమ్మ				
7	73/ఆ2	పట్టా	మెట్ట	00-15	అయ్యన్నగారి మాణిక్యం, తండ్రి పెంటా గౌడ్	అయ్యన్నగారి మల్లికార్జున్ గౌడ్	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్	అయ్యన్నగారి సదన గౌడ్	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్				
8	73/ఆ3	పట్టా	మెట్ట	00-15	అయ్యన్నగారి సత్యనారాయణ గౌడ్, తండ్రి పెంటా గౌడ్	సి.సి. కుంట శివారు	అయ్యన్నగారి నర్సింలు	ముద్దగిరి సత్యనారాయణ	అయ్యన్నగారి అంజా గౌడ్	వేప మామిడి నీలగిరి ఈత జామ	4 2 5 30 1	పైపు లైను బోరు రింగులు	
9	73/ఆ4	పట్టా	మెట్ట	00-20	అయ్యన్నగారి రాజు గౌడ్, తండ్రి పెంటాగౌడ్	సి.సి. కుంట శివారు	రోడ్డు	అయ్యన్నగారి లక్ష్మీనారాయణగౌడ్	అయ్యన్నగారి శ్రీకాంత్ గౌడ్				
10	73/ఇ	పట్టా	మెట్ట	00-24	అయ్యన్నగారి మల్లికార్జున్ గౌడ్, తండ్రి రామాగౌడ్	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్	అయ్యన్నగారి లక్ష్మీనారాయణ గౌడ్	అయ్యన్నగారి రాజు గౌడ్	లక్ష్మగౌని అర్జున్ గౌడ్				
11	73/ఇ1	పట్టా	మెట్ట	00-21	అయ్యన్నగారి బిక్షపతి గౌడ్ తండ్రి రామాగౌడ్	సి.సి. కుంట శివారు	అయ్యన్నగారి మల్లికార్జున్ గౌడ్	అయ్యన్నగారి గోపాల్ గౌడ్	అయ్యన్నగారి సత్యనారాయణ గౌడ్				
12	74/అ1-1 74/అ2	మెట్ట మెట్ట	మెట్ట మెట్ట	00-19 00-17	కట్రోతు హాజీ, తండ్రి మున్నా	ఫారెస్ట్ భూమి	ఖాజీపేట్ చెరువు	తిరుమల పూర్ శివారు	రోడ్డు				
13	74/అ 2/1	పట్టా	మెట్ట	01-25	భాగమ్మ గారి లింగా గౌడ్, తండ్రి వెంకా గౌడ్	పెంటరి వెంకటయ్య	రోడ్డు	భాగమ్మగారి బిక్షపతి గౌడ్	కుంట మరియు రోడ్డు	ఈత వేప	4 25	బావి-1	
14	74/ఆ1	పట్టా	మెట్ట	01-25	భాగమ్మగారి సుశీల భర్త కిష్టాగౌడ్	రెడ్డిపల్లి శివారు	భాగమ్మగారి లింగం గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ	రోడ్డు				
15	74/అ3	పట్టా	మెట్ట	01-13	భాగమ్మగారి నర్సమ్మ, భర్త సత్యనారాయణ గౌడ్	రెడ్డిపల్లి శివారు	భాగమ్మగారి సుశీల	భాగమ్మగారి సత్యనారాయణ	రోడ్డు	చింత ఈత వేప	3 26 3	బోరు-1 బావి	
16	74/అ3 /2	పట్టా	మెట్ట	00-12	భాగమ్మగారి లక్ష్మి భర్త లింగా గౌడ్	రెడ్డిపల్లి శివారు	భాగమ్మగారి నర్సమ్మ	భాగమ్మగారి సత్యనారాయణ	రోడ్డు				
17	74/అ1 /1	పట్టా	మెట్ట	01-07	భాగమ్మగారి బిక్షపతి గౌడ్ తండ్రి నారాగౌడ్	రెడ్డిపల్లి శివారు	భాగమ్మగారి లక్ష్మి	భాగమ్మగారి సత్యనారాయణ	రోడ్డు	ఈత వేప [illegible] చింత	40 6 1 5		
18	74/ఆ1 /2	పట్టా	మెట్ట	01-07	భాగమ్మగారి నర్సింహ్మా గౌడ్ తండ్రి నారాగౌడ్	చిన్నచింత కుంట శివారు	భాగమ్మగారి బిక్షపతి గౌడ్	భాగమ్మగారి గోపాల్	భాగమ్మగారి బిక్షపతి గౌడ్				
19	74/ఆ/ 1/3	పట్టా	మెట్ట	01-07	భాగమ్మగారి గోపాల్ గౌడ్ తండ్రి నారాగౌడ్	చిన్నచింత కుంట శివారు	భాగమ్మగారి బిక్షపతి గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్				
20	74/అ4	పట్టా	మెట్ట	00-26	అయ్యన్నగారి స్వప్న భర్త హరిదాస్ గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ	రెడ్డిపల్లి రోడ్డు	అయ్యన్నగారి అంజాగౌడ్	భాగమ్మగారి నర్సింహ్మాగౌడ్	వేప ఈత	1 2	బోరు-1	
21	74/అ2 /3	పట్టా	మెట్ట	00-20	భాగమ్మగారి చంద్రా గౌడ్, తండ్రి కిష్టా గౌడ్	భాగమ్మగారి లింగం గౌడ్	భాగమ్మగారి నర్సింలు	భాగమ్మగారి హరిదాస్	రోడ్డు				
22	74/అ2 74/అ4	పట్టా	మెట్ట	00-27 00-10	భాగమ్మగారి లింగా గౌడ్, తండ్రి బాలా గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్	అయ్యన్నగారి స్వప్న	అందనగరం అంజా గౌడ్	బి.టి రోడ్డు రెడ్డిపల్లి శివారు	ఈత చింత	20 1		
23	74/అ5 74/అ3	పట్టా	మెట్ట	00-10 01-26	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్, తండ్రి బాలాగౌడ్	చిన్నచింత కుంట శివారు	భాగమ్మగారి బిక్షపతి గౌడ్	అందనగరం అంజా గౌడ్	భాగమ్మగారి బిక్షపతి గౌడ్				
24	74/అ6	పట్టా	మెట్ట	00-10	భాగమ్మగారి నర్సింహ్మా గౌడ్ తండ్రి బాలాగౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్	అయ్యన్నగారి స్వప్న	అయ్యన్నగారి అంజా గౌడ్	భాగమ్మగారి లింగా గౌడ్				
25	75/అ4 /1 75/అ1/1	పట్టా	మెట్ట	00-13 00-12	అయ్యన్నగారి అనసూయ, భర్త నర్సా గౌడ్	అయ్యన్నగారి అంజా గౌడ్	చెరువు	సీతామాల రామా గౌడ్	అందనగరం సత్యా గౌడ్				
26	75/అ3	పట్టా	మెట్ట	00-33 1/4	భాగమ్మగారి లింగా గౌడ్ తండ్రి వెంకాగౌడ్	అయ్యన్నగారి అంజా గౌడ్	చెరువు	సీతామాల రామా గౌడ్	అందనగరం సత్యా గౌడ్				
27	75/అ4	పట్టా	మెట్ట	00-01	భాగమ్మగారి నర్సమ్మ భర్త సత్యనారాయణ గౌడ్	రోడ్డు	కణంగారి కిష్టయ్య	చెరువు	భాగమ్మగారి బిక్షపతి				
28	75/అ5	పట్టా	మెట్ట	00-13	అయ్యన్నగారి నర్సాగౌడ్, తండ్రి దేవా గౌడ్	రోడ్డు	పోచారి చెరువు	భాగమ్మగారి లింగా గౌడ్	అయ్యన్నగారి నర్సాగౌడ్	వేప నీలగిరి ఈత	2 13 10	బోరు-1 పైప్ లైను	
29	75/ఆ1	పట్టా	మెట్ట	01-25 1/4	భాగమ్మగారి శివమ్మ భర్త నారా గౌడ్	రెడ్డిపల్లి రోడ్డు	లింగా గౌడ్	భాగమ్మగారి లింగా గౌడ్	యాదా గౌడ్	ఉసిరి తునికి మామిడి ఈత వేప జామ	1 1 2 10 3 1	బోరు-1 బావి-1	
30	75/అ2 /2 75/అ4 /2	పట్టా	మెట్ట	00-21 00-20	భాగమ్మగారి లక్ష్మి భర్త లింగా గౌడ్	భాగమ్మగారి శివమ్మ	భాగమ్మగారి నర్సమ్మ	చెరువు	రెడ్డిపల్లి శివారు	నీలగిరి వేప తుమ్మ ఈత	18 5 1 10	పైప్ లైను	
31	75/ఆ2	పట్టా	మెట్ట	01-01 1/2	భాగమ్మగారి లింగా గౌడ్ తండ్రి బాలాగౌడ్	రోడ్డు రెడ్డిపల్లి	భాగమ్మగారి లింగా గౌడ్	అయ్యన్నగారి నర్సాగౌడ్	భాగమ్మగారి శివమ్మ	అల్లనేరేడు ఈత	1 10	బోరు-1 బావి-1	
32	75/ఆ3	పట్టా	మెట్ట	00-20 3/4	భాగమ్మగారి సత్యనారాయణ తండ్రి బాలాగౌడ్	అయ్యన్నగారి గోపాల్ గౌడ్	రెడ్డిపల్లి రోడ్డు	అయ్యన్నగారి లక్ష్మీనారాయణ గౌడ్	కలమ్మ				
33	75/ఆ4	పట్టా	మెట్ట	00-02	భాగమ్మగారి నర్సింహ్మాగౌడ్ తండ్రి బాలాగౌడ్	రోడ్డు	భాగమ్మగారి లింగా గౌడ్	భాగమ్మగారి సత్యనారాయణ గౌడ్	భాగమ్మగారి లింగా గౌడ్				
34	75/అ2/1 75/అ- 1/1	పట్టా	మెట్ట	00-18 00-00 1/4	భాగమ్మగారి సుశీల భర్త కిష్టా గౌడ్	రెడ్డిపల్లి శివారు రోడ్డు	భాగమ్మగారి శివమ్మ	భాగమ్మగారి లింగా గౌడ్	రెడ్డిపల్లి శివారు				
35	75	పట్టా	మెట్ట	00-26	రోడ్డు								
36	76/అ1	పట్టా	మెట్ట	00-16	కన్నంగారి రాములు తండ్రి చెన్నయ్య	చెరువు శిఖం	కన్నంగారి కిష్టయ్య	చెరువు శిఖం	కన్నంగారి పెంటయ్య				
37	76/అ	పట్టా	మెట్ట	00-32	కన్నంగారి తులసమ్మ భర్త కిష్టయ్య	భాగమ్మగారి లింగా గౌడ్	కన్నంగారి కిష్టయ్య	చెరువు శిఖం	అందనగరం దశరథ	ఈత చింత	3 5	బోరు-1 పైప్‌లైన్ 1/3బావి లో హిస్సా	
38	76/అ2	పట్టా	మెట్ట	00-16	కన్నంగారి కిష్టయ్య తండ్రి చెన్నయ్య	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు				
39	77/అ	పట్టా	మెట్ట	00-13 3/4	కన్నంగారి లక్ష్మి భర్త లక్ష్మీనర్సయ్య	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి కిష్టయ్య	రెడ్డిపల్లి శివారు				
40	77/అ1	పట్టా	మెట్ట	00-07	కన్నంగారి వెంకటస్వామి తండ్రి నర్సయ్య	కన్నంగారి విష్ణు వర్ధన్	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి కిష్టయ్య	రెడ్డిపల్లి శివారు				
41	77/అ2	పట్టా	మెట్ట	00-06 3/4	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నర్సయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి కిష్టయ్య	రెడ్డిపల్లి శివారు				
42	77/ఇ	పట్టా	మెట్ట	00-13 3/4	కన్నంగారి మల్లయ్య తండ్రి కిష్టయ్య	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు				
43	77/ఈ	పట్టా	మెట్ట	00-13 3/4	కన్నంగారి పెంటమ్మ భర్త నారాయణ	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు	ఈత	10	బోరు-1 పైప్‌లైన్	
44	78/అ1	పట్టా	మెట్ట	00-06	కన్నంగారి రాములు తండ్రి చెన్నయ్య	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి కిష్టయ్య				
45	78/అ	పట్టా	మెట్ట	00-12	కన్నంగారి తులసమ్మ భర్త కిష్టయ్య	కన్నంగారి రామయ్య	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి రామయ్య	చింత ఈత	5 3	1/3బావి లో హిస్సా	
46	78/అ2	పట్టా	మెట్ట	00-06	కన్నంగారి కిష్టయ్య తండ్రి చెన్నయ్య	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి రామయ్య	కన్నంగారి రామయ్య	రెడ్డిపల్లి శివారు				
47	79/అ1	పట్టా	మెట్ట	00-08	కన్నంగారి లక్ష్మి భర్త లక్ష్మీనర్సయ్య	కన్నంగారి విష్ణు వర్ధన్	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి మల్లయ్య	రెడ్డిపల్లి శివారు				
48	79/అ 2/1	పట్టా	మెట్ట	00-03 1/2	కన్నంగారి వెంకటస్వామి తండ్రి నర్సయ్య	కన్నంగారి రామయ్య	కన్నంగారి విష్ణు వర్ధన్	కన్నంగారి పెంటమ్మ	రెడ్డిపల్లి శివారు				
49	79/అ /2/2	పట్టా	మెట్ట	00-03 1/2	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నర్సయ్య	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి పెంటమ్మ	రెడ్డిపల్లి శివారు				
50	79/అ3	పట్టా	మెట్ట	00-08	కన్నంగారి మల్లయ్య తండ్రి కిష్టయ్య	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి లక్ష్మి				
51	79/అ4	పట్టా	మెట్ట	00-07	కన్నంగారి పెంటమ్మ తండ్రి నారాయణ	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి రామయ్య	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి మల్లయ్య	చింత తుమ్మ వేప	1 3 1	బోరు-1 పైప్ లైన్	
52	79/ఇ	పట్టా	మెట్ట	00-14	కన్నంగారి రాములు తండ్రి చెన్నయ్య	కన్నంగారి రాములు	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి తులసమ్మ	రెడ్డిపల్లి శివారు				
53	79/అ	పట్టా	మెట్ట	00-29	కన్నంగారి తులసమ్మ భర్త కిష్టయ్య	కన్నంగారి రామయ్య	కన్నంగారి పెంటమ్మ	చెరువు	కన్నంగారి రామయ్య			బోరు-1	
54	79/ఈ	పట్టా	మెట్ట	00-15	కన్నంగారి కిష్టయ్య తండ్రి చెన్నయ్య	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి రామయ్య	కన్నంగారి రామయ్య	రెడ్డిపల్లి శివారు				
55	80/అ1	పట్టా	మెట్ట	00-21	కన్నంగారి లక్ష్మి భర్త లక్ష్మీనర్సయ్య	పోచారి చెరువు	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి వెంకటస్వామి	పోచారి చెరువు	మామిడి చింత జామ ఈత రేగు మొర్రి	1 1 1 2 5 1		
56	80/అ/అ 2/1	పట్టా	మెట్ట	00-10 1/2	కన్నంగారి వెంకటస్వామి తండ్రి నరసయ్య	కన్నంగారి రామయ్య	కన్నంగారి మల్లయ్య	చెరువు శిఖం	రెడ్డిపల్లి శివారు	తుమ్మ మామిడి	1 3	బోరు-1 పైపు లైను	
57	80/అ2/ 2	పట్టా	మెట్ట	00-10 1/2	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నరసయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి వెంకట స్వామి	కన్నంగారి కిష్టయ్య	రెడ్డిపల్లి శివారు	చింత ఈత నిమ్మ జామ	2 2 1 1		
58	80/అ3	పట్టా	మెట్ట	00-21	కన్నంగారి మల్లయ్య తండ్రి కిష్టయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి తులసమ్మ	చెరువు	కన్నంగారి కిష్టయ్య	వేప ఈత మామిడి చింత నిమ్మ అరటి తుమ్మ రేగు జామ [illegible] సీతాఫల్	4 10 2 1 1 10 3 8 1 3 30	బోరు పైపు లైను	
59	80/అ4		మెట్ట	00-22	కన్నంగారి పెంటమ్మ భర్త నారాయణ	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి రామయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి విష్ణువర్ధన్	చింత రేగు మొర్రి జామ తుమ్మ ఈత మామిడి	1 1 1 1 1 2 1	బోరు-1 పైపు లైను	
60	80/ఇ1		మెట్ట	01-02	కన్నంగారి రాములు తండ్రి చెన్నయ్య	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి కిష్టయ్య	రెడ్డిపల్లి శివారు	వేప నీలగిరి ఈత జీడి చింత మామిడి	2 1 3 1 2 2	బోరు-1 పైపు లైను	
61	80/అ	పట్టా	మెట్ట	02-06	కన్నంగారి తులసమ్మ భర్త కిష్టయ్య	కన్నంగారి రామయ్య	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి రామయ్య	వేప నీలగిరి ఈత చింత	4 4 3 5	బోరు-1 పైపు లైను	
62	80/అ2	పట్టా	మెట్ట	01-03	కన్నంగారి కిష్టయ్య తండ్రి చెన్నయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి తులసమ్మ	కన్నంగారి రామయ్య	గడ్డి అంజా గౌడ్	ఇప్ప [illegible] జామ మామిడి చింత	1 1 2 2 1	బోరు-1 పైపు లైను	
63	83/అ1	పట్టా	తరి	00-11 1/2	నక్క లక్ష్మీనారాయణ తండ్రి నర్సయ్య	నక్క లక్ష్మీ నారాయణ	కుంట	దండి కళావతి	బొందిలి వెంకటయ్య	వేప	2		
64	83/అ2	పట్టా	తరి	00-11 1/2	అందనగరం రాములు తండ్రి లింగయ్య	నక్క లక్ష్మీ నారాయణ	కుంట	దండి కళావతి	బొందిలి వెంకటయ్య				
65	83/ఆ	పట్టా	తరి	00-37	దండేపు కళావతి భర్త హనుమంతరావు	నక్క లక్ష్మీ నారాయణ	కుంట	దండి కళావతి	బొందిలి వెంకటయ్య				
66	84/అ1	పట్టా	తరి	00-22	నక్క లక్ష్మీనారాయణ తండ్రి నర్సయ్య	ఎర్ర నర్సయ్య	వడ్డాల రామాగౌడ్	దారి	రోడ్డు				
67	84/అ2	పట్టా	తరి	00-23	అందనగరం రాములు తండ్రి లింగయ్య	నక్క లక్ష్మీ నారాయణ	కుంట	దండి కళావతి	బొందిలి వెంకటయ్య				
68	84/ఆ	పట్టా	తరి	01-04	దండేపు కళావతి భర్త హనుమంతరావు	చెరువు శిఖం	కుంట	కన్నంగారి లక్ష్మి	నక్క లక్ష్మీ నారాయణ				
69	85/అ1	పట్టా	తరి	00-08 1/2	నక్క లక్ష్మీ నారాయణ తండ్రి నర్సయ్య	ఎర్ర నర్సయ్య	వడ్డాల రామాగౌడ్	దండి కళావతి	బొందిలి వెంకటయ్య				
70	85/అ2	పట్టా	తరి	00-08 1/2	అందనగరం రాములు తండ్రి లింగయ్య	ఎర్ర నర్సయ్య	వడ్డాల రామాగౌడ్	దండి కళావతి	బొందిలి వెంకటయ్య				
71	89/అ1	పట్టా	తరి	00-33	కన్నంగారి లక్ష్మి భర్త లక్ష్మీ నర్సయ్య	చెరువు	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి వెంకటస్వామి				
72	89/అ2/ 1	పట్టా	తరి	00-08	కన్నంగారి రామస్వామి తండ్రి వీరయ్య	చెరువు	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి లక్ష్మి				
73	89/అ2/ 2	పట్టా	తరి	00-08	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నర్సయ్య	చెరువు	కన్నంగారి వెంకటస్వామి	సాబేర్	కన్నంగారి వెంకటస్వామి				
74	89/అ5	పట్టా	తరి	00-02	యం.డి సాబేర్ తండ్రి జలాని	చెరువు	సాబేర్	తయ్యబా	కన్నంగారి విష్ణువర్ధన్				
75	91/అ 91/అ1	పట్టా పట్టా	తరి తరి	00-17 00-06	అయన్నగారి అనసూయ భర్త నరస గౌడ్	రోడ్డు	[illegible]	అయన్నగారి నర్సాగౌడ్	భాగమ్మగారి లింగాగౌడ్				
76	91/ఇ 91/అ2	పట్టా పట్టా	తరి తరి	00-17 00-06	అయన్నగారి దేవాగౌడ్ తండ్రి రామాగౌడ్	రోడ్డు	[illegible]	అయన్నగారి శేఖర్‌గౌడ్	అయన్నగారి దేవాగౌడ్				
77	91/అ3	పట్టా	తరి	00-05	అయన్నగారి నర్సాగౌడ్ తండ్రి దేవాగౌడ్	రోడ్డు	[illegible]	అయన్నగారి శేఖర్‌గౌడ్	అయన్నగారి అనసూయ				
78	92/అ1 92/అ/3 92/ఈ	పట్టా పట్టా పట్టా	తరి తరి తరి	00-07 00-06 00-14	అయన్నగారి శేఖర్ గౌడ్ తండ్రి నర్సాగౌడ్	రోడ్డు	పోచమ్మ చెరువు	అయన్నగారి రాజు	అయన్నగారి నరసగౌడ్			బోరు-1 పైపు లైను	
	విస్తీర్ణం			47.07									

ప్రభుత్వ భూముల పెద్యూలు
గ్రామము: మంతూర్ మండలము: నర్సాపూర్ జిల్లా : మెదక్

						సరిహద్దులు				చెట్లు		నిర్మాణములు	
క్ర. సం.	సర్వే నం	భూమి రకం	భూమి స్వభావం	భూసేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు/ అనుభవదారు/ ఆసక్తిదారు పేరు మరియు చిరునామా	తూర్పు	పడమర	ఉత్తరము	దక్షిణము	రకము	సంఖ్య	రకము	విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8	9	10	11		12	
1	81/ఈ	లావుని పట్టా	మెట్ట	01-02	కన్నంగారి లక్ష్మీ భర్త లక్ష్మీ నర్సయ్య	కన్నంగారి మల్లయ్య	వడ్డాల అనిల్‌గౌడ్	కన్నంగారి పెంటమ్మ	రెడ్డిపల్లి శివారు				
2	81/అ	లావుని పట్టా	మెట్ట	00-21 1/2	కన్నంగారి వెంకటస్వామి తండ్రి నర్సయ్య	కన్నంగారి కిష్టయ్య	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి విష్ణువర్ధన్	[illegible] రాములు				
3	81/అ/2	లావుని పట్టా	మెట్ట	00-21 1/2	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నర్సయ్య	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి వెంకటస్వామి	రెడ్డిపల్లి శివారు				
4	81/ఆ	లావుని పట్టా	మెట్ట	01-03	కన్నంగారి మల్లయ్య తండ్రి కిష్టయ్య	కన్నంగారి పెంటమ్మ	వడ్డాల అనిల్‌గౌడ్	చెరువు శిఖం	కన్నంగారి లక్ష్మి				
5	81/ఇ	లావుని పట్టా	మెట్ట	01-03	కన్నంగారి పెంటమ్మ భర్త నారాయణ	కన్నంగారి వెంకటస్వామి	కన్నంగారి మల్లయ్య	చెరువు శిఖం	కన్నంగారి విష్ణువర్ధన్				
6	82	ప్రభుత్వ భూమి	మెట్ట	03-37	ప్రభుత్వ భూమి								
7	82/1 82/అ	లావుని పట్టా	మెట్ట	00-05 00-07	కన్నంగారి పెంటమ్మ భర్త నారాయణ	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి లక్ష్మీ నర్సయ్య	రెడ్డిపల్లి శివారు				
8	82/1అ 82/ఆ	లావుని పట్టా	మెట్ట	00-08	కన్నంగారి లక్ష్మి భర్త లక్ష్మీనర్సయ్య	కన్నంగారి వెంకటస్వామి	వడ్డాల అనిల్‌గౌడ్	నర్సాగౌడ్	రెడ్డిపల్లి శివారు				
9	82/1/అ1 82/అ2/1	లావుని పట్టా	మెట్ట	00-02 00-04	కన్నంగారి వెంకటస్వామి తండ్రి నర్సయ్య	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి లక్ష్మి	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు				
10	82/1అ2 82/1/అ2/2	లావుని పట్టా	మెట్ట	00-02 00-04	కన్నంగారి విష్ణువర్ధన్ తండ్రి నర్సయ్య	కన్నంగారి మల్లయ్య	కన్నంగారి వెంకటయ్య	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు				
11	82/1ఇ 82/అ1	లావుని పట్టా	మెట్ట	00-04 00-08	కన్నంగారి మల్లయ్య తండ్రి కిష్టయ్య	కన్నంగారి పెంటమ్మ	కన్నంగారి విష్ణువర్ధన్	కన్నంగారి లక్ష్మి	రెడ్డిపల్లి శివారు				
12	82/2/అ 82/2	లావుని పట్టా	మెట్ట	00-13 00-14	ఎర్ర లక్ష్మి భర్త నర్సయ్య	ఎర్ర మల్లయ్య	నక్క లక్ష్మీ నరసయ్య	పోచారి చెరువు శిఖం	రెడ్డిపల్లి శివారు	బావి బోరు వేప ఈత సీతాఫల్	1 1 1 1 5		
13	82/2/2అ 82/2/3	లావుని పట్టా	మెట్ట	00-13 00-26	ఎర్ర మల్లయ్య తండ్రి మల్లయ్య	ఎర్ర గంగారాం	ఎర్ర లక్ష్మి	పోచారి చెరువు	రెడ్డిపల్లి శివారు				
14	82/2/1	లావుని పట్టా	మెట్ట	00-13	ఎర్ర నర్సయ్య తండ్రి బాలయ్య	ఎర్ర మల్లయ్య	నక్క లక్ష్మీ నారి	రెడ్డిపల్లి శివారు	రెడ్డిపల్లి శివారు				
15	82/3	లావుని పట్టా	మెట్ట	00-25	ఎర్ర గంగమ్మ భర్త నారాయణ	ఎర్ర లక్ష్మయ్య	ఎర్ర మల్లయ్య	పోచారి చెరువు	రెడ్డిపల్లి శివారు	వేప	1	బోరు-1 పైప్‌లైను	
16	82/7/1	లావుని పట్టా	మెట్ట	00-14 1/2	వడ్డాల అనిల్‌గౌడ్ తండ్రి నర్సాగౌడ్	కన్నంగారి మల్లయ్య	వడ్డాల రామాగౌడ్	పోచారి చెరువు శిఖం	రెడ్డిపల్లి శివారు	ఈత	4		
17	82/7/2	లావుని పట్టా	మెట్ట	00-14 1/2	వడ్డాల లింగాగౌడ్ తండ్రి నర్సాగౌడ్	కన్నంగారి మల్లయ్య	వడ్డాల రామాగౌడ్	పోచారి చెరువు శిఖం	రెడ్డిపల్లి శివారు				
18	82/9	లావుని పట్టా	మెట్ట	00-07	మద్దూరి సత్యనారాయణ తండ్రి యల్లయ్య	మద్దూరి లింగయ్య	ఎర్ర ఎల్లమ్మ	పోచారి చెరువు	రెడ్డిపల్లి శివారు	తుమ్మ ఈత	1 2	బోరు-1 పైప్‌లైను	
19	82/అ3	లావుని పట్టా	మెట్ట	00-08	కన్నంగారి దుర్గమ్మ భర్త నర్సయ్య	మద్దూరి లింగయ్య	ఎర్ర ఎల్లమ్మ	పోచారి చెరువు	రెడ్డిపల్లి శివారు				
20	90	చెరువు శిఖం		19-26	ప్రభుత్వము								
21	93/అ	లావుని పట్టా	మెట్ట	00-01	పిట్టకుంట్ల ఎల్లయ్య తండ్రి రామయ్య	అయన్నగారి అనసూయ	పోచారి చెరువు	పిట్టకుంట్ల ఎల్లయ్య	అయన్నగారి అనసూయ				
22	93/1	ప్రభుత్వము	మెట్ట	00-04	[illegible]								
23	97/9	లావుని పట్టా	మెట్ట	00-10	వడ్డాల రామాగౌడ్ తండ్రి నారాగౌడ్	నక్క లక్ష్మీ నర్సయ్య	వడ్డాల రామాగౌడ్	నక్క లక్ష్మీ నర్సయ్య	రెడ్డిపల్లి శివారు				
	విస్తీర్ణం			33-01									

మొత్తం విస్తీర్ణం : 80-08

అట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం. 30/2013) ప్రకారం సంబంధం కలిగిన వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీ చేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మెదక్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సాపూర్ వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ మెదక్ గారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సాపూర్ గారిని మరియు వారి సిబ్బంది అట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వేలకు [illegible] [illegible] అధికారం, భూమిని [illegible] భూ స్వరూపం తెలుసు [illegible] చేయుటకు మరియు అవసరమైన ఇతర చర్యలు చేయుటకు అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, మెదక్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఈ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/లావాదేవీలు సంబంధించిన చర్యలు చేయరాదు.
సెక్షన్ (15) ప్రకారం, అట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములు ఉన్నచో అట్టి వ్యక్తులు, అట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్, మెదక్ గారికి/భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సాపూర్ గారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- తహసీల్దార్, నర్సాపూర్ మండలము
సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి నర్సాపూర్
సం/- జాయింట్ కలెక్టర్ మెదక్ జిల్లా
సం/- జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా

తెలంగాణలో నియంతృత్వ పాలన సాగుతోంది: కోదండరామ్



సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగానికి విరుద్ధంగా తెలంగాణ బ్రతుకుతుండటం సిగ్గుచేటుగా ఉందని తెలంగాణ జెఏసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జెఏసి ఆధ్వర్యంలో శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సభలు, సమావేశాలు జరుపుకునే హక్కు-ప్రభుత్వ ఆంక్షలు పేరుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ పోరాటాలద్వారా సాధించుకున్న తెలంగాణలో స్వేచ్ఛ కరవైందన్నారు. నియంత పాలన, ప్రజాస్వామ్య విరుద్ధంగా సిఎం కెసిఆర్ పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అప్రజాస్వామిక ధోరణి కొనసాగడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ ఆశయాల సాధన కోసం, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల మధ్యకు వెళ్తుంటే.. అడ్డుకుంటూ హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌కు వెళ్తుంటే.. ఓ బందిపోటు దొంగను బంధించడానికి వచ్చినట్లు చుట్టుముట్టి ప్రజాస్వామ్య హక్కులను ధ్వసం చేశారని దుయ్యబట్టారు. సెక్షన్ 30, సెక్షన్ 144, సెక్షన్ 151ల అంక్షలను తెలియకుండా పోలీసులు ప్రవర్తించడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో హక్కులను కాలరాస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని సంఘాలు ఏకంకావాలని పిలుపునిచ్చారు. సెక్షన్ 144లో ప్రజలకు అన్ని హక్కులుంటాయని తెలియని పోలీసులు కేవలం ప్రభుత్వం చెప్పిందని ప్రజా సంఘాల నాయకులను కట్టడిచేయడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు. అప్రజాస్వామిక ధోరణికి వ్యతిరేకంగా ఎలాగైతే ధర్నాచౌక్ పరిరక్షణకు అన్ని సంఘాలు సంఘటితమయ్యాయో అలానే కలిసికట్టుగా ప్రభుత్వం చేపడుతున్న సెక్షన్ల దుర్వినియోగానికి సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు న్యాయపరంగా పోరాటాన్ని దేశవ్యాప్తం చేస్తూ, రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానాంశంగా తీసుకుని ప్రశ్నించాలని ప్రజాప్రతినిధులను కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఉన్నతాదికారులు ప్రభుత్వానికి అనుగుణంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఆధికార పార్టీ నేతలకు ఒక విధంగా, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలకు ఒక విధంగా తమ ధ్వంద్వవైఖరిని ప్రదర్శిన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టిజెసిసి నేతలు గోపాల్‌వర్మ, పురుషోత్తం, రఘునాథ్, రచనారెడ్డి, రమాదేవి, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో విద్యార్థిని మృతి



(ఇన్‌సెట్లో) మృతిచెందిన శాలిని, మౌనం పాటిస్తున్న విద్యార్థులు

పుల్కల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: సంగారెడ్డిజిల్లా, పుల్కల్ మండలపరిధిలోని బస్వాపూర్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న శాలిని శనివారం డెంగ్యూతో మృతి చెందినట్లు పాఠశాలవర్గాలు తెలిపాయి. చక్రియాల్ గ్రామానికి చెందిన ఆంజనేయులు, పుష్పలీల కూతురు 20 రోజులకిందట తీవ్రమైన అస్వస్థతకు గురైంది. సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నా తగ్గలేదు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడా తగ్గకపోవడంతో యశోదా ఆసుపత్రికి, అక్కడి నుంచి నిమ్స్‌కు తరలించారు. అంతలోనే విద్యార్థిని పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తల్లిదండ్రులు, ఆదర్శ పాఠశాల సిబ్బంది తెలిపారు.

విద్యార్థిని మృతిపట్ల సంతాపం

విద్యార్థిని మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు మండలంలోని అన్ని పాఠశాలల్లో సంతాపం వ్యక్తంచేసి, కొద్దిసేపు మౌనంపాటించి ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు.

25న కాళేశ్వరంపై హరిత ట్రిబ్యునల్ విచారణ

హైదరాబాద్ ఆగస్టు 19, ప్రభాతవార్త : కాళేశ్వరంపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 25న విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులకు సంబంధించి పర్యావరణ అనుమతులపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషనలో పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వివరణ ఇవ్వాలని ఇప్పటికే హరిత ట్రిబ్యునల్ తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై విచారణ ఈ నెల 22నే జరగాల్సి ఉన్నప్పటికి అటవీశాఖ కొంత సమయాన్ని కోరినందున దీనిపై విచారణకు కొంత గడువు కావాలని ప్రభుత్వం కోరిన మేరకు ట్రిబ్యునల్ 25న విచారణ నిర్వహించాలని నిర్ణయంచింది.

పబ్లిక్ హియరింగ్‌ను ప్రతిఘటిస్తాం

భూనిర్వాసితుల పోరాట కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రభుత్వం పర్యావరణంపై చేపడుతున్న పబ్లిక్ హియరింగ్‌ను ప్రతిఘటించాలని తెలంగాణ భూ నిర్వాసితుల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. చట్టబద్ధమైన హక్కులు కల్పించకుండా పబ్లిక్ హియరింగ్‌ను ఎలా నిర్వహిస్తారని కమిటీ రాష్ట్ర కన్వీనర్ బి.వెంకట్, కో-కన్వీనర్ టి.సాగర్ శనివారం ప్రశ్నించారు. చట్టబద్ధమైన హక్కులు, పరిహారం కల్పించే వరకు పబ్లిక్ హియరింగ్, భూముల స్వాధీనం చేసుకోవద్దని, పనులను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళితే ప్రతిఘటించాల్సి వస్తుందని హెచ్చరించారు. భూనిర్వాసితుల భాగస్వామ్యం లేకుండా నిర్వాసిత గ్రామాలకు దూరంగా సభలను నిర్వహించి అధికార పార్టీ కోర్టులను మోసం చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేసిన చట్టాలను అమలు చేయకుండా చట్ట ఉల్లంఘనకు పాల్పడుతుందని విమర్శించారు. దీ నికి పరాకాష్టే కాళేశ్వరం ప్రాజెక్టని తెలిపారు. ముఖ్యమైన అనుమతులు లేకుండానే టెండర్లు నిర్వహించి వేల కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు అప్పగించిందన్నారు. కానీ రైతుల విషయంలో మాత్రం బెదిరింపులకు పాల్పడుతుంద ని ధ్వజమెత్తారు. వ్యవసాయ కార్మికులకు 8 లక్షల రూపాయల పరిహారం ఇస్తామని విడుదల చేసిన జీవోలను ఎక్కడ అమలు కాలేదన్నారు. అన్ని రకాల పరిహారాలు ఇస్తున్నామని కోర్టుకు ప్రభుత్వం అబద్ధాలు చెప్తున్నదని ఆరోపించారు. భూ నిర్వాసితుల చట్టబద్ధ హక్కుల పరిరక్షణ కోసం జరిగే పోరాటాలకు ప్రజాతంత్రవాదులంతా అండగా ఉండాలని కోరారు.

కుంతియా ప్రవేశం కాంగ్రెస్‌కు మేలేనా?

మరిపాల శ్రీనివాస్

కాంగ్రెస్ పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జీ బాధ్యతల నుంచి అకస్మాత్తుగా తప్పించింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీగా ఉన్న దిగ్విజయ్‌సింగ్‌పై వేటు వేసి, ఆయన స్థానంలో మరో సీనియర్ నేత ఎఐసిసి కార్యదర్శి రామచంద్ర కుంతియాను తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నియమిస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. కుంతియాకు సెక్రటరీగా కర్ణాటకకు చెందిన మరో నేత సతీష్ జార్కీహోళీ నియమించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మార్పు ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి స్థాయి నేతను తప్పించి కార్యదర్శి స్థాయినేత కుంతియాను ఇంచార్జీగా ప్రకటించడంపై పార్టీ అంతర్గతంగా తీవ్ర చర్చకు దారి తీసింది. త్వరలో టిపిసిసి నాయకత్వం మారనుందని జరిగిన జోరుగా ప్రచారం జరుగుతున్న క్రమంలో ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీని తప్పించి సంచలనానికి తెరతీసింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినాయకత్వానికి దిగ్విజయ్‌సింగ్ కొరకరాని కొయ్యలా తయారయ్యారని, ఇటీవల ఆయన చేసిన సంచలన వ్యాఖ్యలు ఇబ్బంది పెడుతున్నాయని కొందరు నేతలు ఎఐసిసికి మొరపెట్టుకున్నందునే మార్పు జరిగిందని కొందరు అంటున్నారు. రాష్ట్ర పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తున్నారని కొందరంటే, ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నారని మరికొందరు దిగ్విజయ్‌సింగ్‌పై కొంత ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఆయన నిర్ణయాల వల్ల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చినా అధికారంలోకి రాలేక పోయిందనే వాదనలు సైతం కాంగ్రెస్ సీనియర్ నేతలు బాహాటంగా విమర్శలు చేశారు. మరోవైపు ఎఐసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్ కొప్పుల రాజుకు, దిగ్విజయ్‌సింగ్‌కు మధ్య పొసగక పోవడం వల్లే డిగ్గీపై వేటు పడిందని వాదనలు సైతం వినిపించాయి. దిగ్విజయ్‌లాంటి నాయకత్వ పటిమ ఉన్న నేతలు ఎఐసిసిలో ఎంతో మంది ఉన్నా అందరిని కాదని కుంతియాకు బాధ్యతలు అప్పగించడం వెనక ఒక్కడి నాయకత్వ కోరిక మేరకే జరిగిందనే అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.

సబ్‌కా సున్‌నా అపన్‌కా కర్‌నా..(అందరూ చెప్పేది విని తాను అనుకున్నదే చేయడం) అనే సిద్ధాంతాన్ని వంటబట్టించుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇక్కడి నాయకత్వం మాటలకు ప్రాధాన్యత ఇచ్చి కుంతియాను నియమిస్తుందా అనేఅనుమానాలు సైతం లేక పోలేదు. ఓ నేత తానే ఇంచార్జీని మార్పించి తనకు అనుకూలమైన వ్యక్తిని తెచ్చుకున్నట్లు చెప్పుకుంటున్నారు. మరోవైపు పిసిసి పీఠాన్ని ఆశించి ప్రయత్నాల్లో ఉన్న నేతలు తాజా పరిణామాలపై ఖిన్నులైయ్యారు. నేతలెవరూ ఊహించని విధంగా కుంతియాకు బాధ్యతలు అప్పగించడం సీనియర్లకు మింగుడు పడడం లేదు. ఎవరికి ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో తెలియని పరిస్థితి కాంగ్రెస్‌లో సహజమేనని కొందరు నేతలు పేర్కొంటున్నారు. రాజకీయ వ్యూహాల వేదికలో వేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎదుర్కొనేలా పురికొల్పే కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను తాజాగా స్వీకరించిన ఆర్‌సి కుంతియా నిర్వహించగలరా అనే సందేహాన్ని ఆపార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న సంచలనాత్మకమైన ఈ నిర్ణయం ఆయపార్టీలోనూ ఇటు రాష్ట్రంలో నూ సర్వత్రా ఆసక్తి రేపుతోంది. దీనికి తోడు కుంతియా తెలంగాణ ఇంచార్జీగా బాధ్యతలు తీసుకుని హైదరాబాద్ మొదటి సారిగా వచ్చిన రోజునే ఆయన చేసిన ప్రకటనలు ఆపార్టీలో సంచలనం రేకెత్తించాయి. తాను తాత్కాలికం కాదు. తానే పర్మినెంట్..వచ్చే ఎన్నికలవరకు తానే ఇంచార్జీని..ఉత్తమ్ కెప్టెన్‌గా 2019 ఎన్నికల కు వెళ్తామంటూ కుంతియా చేసిన సంచలన వ్యాఖ్యలు సీనియర్ నేతలను మరింత ఆందోళనకలిగిస్తున్నాయి. ఈ మాటలు కుంతియా అంతరంగంలోనివే కాక ఇవి మాటలా లేక ఆయనతో వేరే ఎవరైనా చెప్పించారా అనేఅనుమానాలు సైతం ఆపార్టీనేతల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీల్లో ఎన్నికల వరకు తానే పర్మినెంట్ అంటూ ప్రకటించిన నాయకుడెవరూ లేరని బాహాటంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ ఇంచార్జీ బాధ్యతలు ఇచ్చిందే పర్యవేక్షణ చేయడానికని కానీ పర్మినెంట్ తన టీమ్ ఉంటుందని చెబుతూ ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఇప్పటికే అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పిసిసి పదవి ఆశిస్తున్న ఓ నేతకు, అంతకంటే ముందుగా కోమటిరెడ్డి బ్రదర్స్‌కు చెక్ పెట్టడానికే పిసిసి నేతలే ఇలా కుంతియాతో చెప్పిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపుపార్టీలో అంతర్గత అధిపత్య పోరు కు చెక్ పెట్టడానికి కుంతియా ఇలా చెప్పారనే వాదనలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రోశయ్య తానే సిఎంగా కొనసాగుతానని ఢిల్లీలో ప్రకటించడం, మరి కొద్దిక్షణాల్లోనే హైదరాబాద్ లో విమానం దిగగానే ఆయన పదవి ఊడడం వంటి అను భవాలు మామూలే అయిన కాంగ్రెస్‌పార్టీలో తానే పర్మినెంట్ అంటూ కుంతియా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సీనియర్ నేతలు విమర్శిస్తున్నారు. కుంతియానే స్వయంగా కుంపట్లు రాజేసుకుంటున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే ఈ కుంపట్లు పెట్టుకుని సెగ అధిష్టానానికి పాకింది.వచ్చే ఎన్నికల వరకు ఉత్తమ్ కుమార్‌రెడ్డియే టిపిసిసి అధ్యక్షునిగా కొనసాగుతారని కుంతియా వచ్చీ రాగానే చెప్పడం ఆ పార్టీ సీనియర్ నేతలకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. ఇప్పుడిప్పుడు బలపడుతున్న పార్టీకి కుంతియా వ్యాఖ్యలు కుదేలయ్యేలా చేస్తున్నాయని విమర్శలు వ్యక్తంచేస్తున్నారు. అక్టోబరులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత అధ్యక్షునిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించిన దేశవ్యాప్తంగా భారీ మార్పులు ఉంటాయని, అప్పటివరకు ఇలాంటి మార్పులు తాత్కాలికమేనని మరో వర్గం వాదిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో కుంతియా ఇలాంటి పర్మినెంట్ వ్యాఖ్యలు చేయడంపై భగ్గుమంటున్నారు. పార్టీ అధిష్టానమే సుప్రీం అని ఈయన ఎవరు చెప్పడానికి అంటూ ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు.



సంచలనాల డిగ్గీ

సంచలన వ్యాఖ్యలకు కేంద్రబిందువైన దిగ్విజయ్‌సింగ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న తన పదవీ కాలంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పలుమార్లు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. తెలంగాణ సర్కారు వైఫల్యాలపై తెలంగాణ కా ంగ్రెస్ నేతల కంటే ఎక్కువగా ఇంత కాలం దిగ్విజయ్‌సింగ్ వ్యాఖ్యలు చేసి సర్కారుపై ఆధారాలతో సహా విమర్శలు గుప్పించారు. పోలీసులే వెబ్‌పోర్టల్ నిర్వహిస్తున్నారని, ఐసిస్ సానుభూతి పరుల విషయంలో, అలాగే ఇటీవల వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్ కేసు, మియాపూర్ భూకుంభకోణం, పోలీసు వాహనాల కొనుగోలు విషయంలో ఇలా పలు సందర్భాల్లో డిగ్గీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. కెటిఆర్‌పై దిగ్విజయ్‌సింగ్ చేసిన ట్వీట్‌లు సంచలనం సృష్టించాయి. డ్రగ్ కేసులో కెటిఆర్ మిత్రులపై ప్రభుత్వం చర్యలు ఉంటాయా అంటూ ఆయన చేసిన ట్వీట్లు, వ్యాఖ్యలు సంచలనం రేకెత్తించాయి. దీంతో టికాంగ్రెస్, టిఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. ఇలా పలు సందర్భాల్లో డిగ్గీ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించడంతో పాటు పార్టీలోనే అంతర్గత చర్చకు దారి తీసాయి. ఒక సందర్భంగా రాష్ట్ర నాయకత్వం కంటే ఎక్కువ స్థాయిలో డిగ్గీనే తెలంగాణ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో తమ ప్రాభవం తగ్గుతోందని రాష్ట్ర నేతలు మొర పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి.

ఎవరీ కుంతియా

ఒడిశాకు చెందిన రామచంద్రకుంతియా కార్మికనేతగా రాజ కీయ జీవితాన్ని ప్రారంభించి, ఐఎన్‌టియుసి జాతీయ ఉపాధ్యక్షునిగా ఎదిగిన కుంతియా, ప్రస్తుతం ఎఐసిసి కార్యదర్శిగా, రాజ్యసభ్యునిగా కొనసాగుతున్నారు. ఒకటి రెండు దఫాలు ప్రత్యక్ష రాజకీయ సంబంధాలు మినహా ఉన్న కుంతియాకు తెలంగాణ ప్రత్యక్ష రాజకీయాలతో పెద్దగా సంబంధాలు లేవు. రాష్ట్ర వ్యవహారాల సహాయ ఇంచార్జీగా ఒకటి రెండు మినహా దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో పనిచేశారు.తెలంగాణ ఆవిర్భావం నుంచి దిగ్విజయ్‌సింగ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నియమితులు కాగా ఎఐసిసి కార్య దర్శి హోదాలో ఆయనకు సహాయ పరిశీలకునిగా ఆర్‌సి కుంతియా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. గతమూడేళ్లలో కుంతియా తెలంగాణ రాజకీయాన్ని పూర్తి స్థాయిలో ఔపోసన పట్టారు. రాష్ట్రంలో ఏ నాయకుడుకి ఎంత పట్టుంది ఎవరి స్థాయి ఏంటనేది అవగాహన ఉంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కలవిడిగా ఉండే ఆయనకు నేతల పట్ల పూర్తి స్థాయి అవగాహన ఉండడంతో ఆయన వద్ద తమ పప్పులుడకవని ఇప్పటికే కొందరు నేతలు ముఖం చాటేశారు. ఇన్నాళ్లు కుంతియాను సాధారణ పరిశీలకునిగానే గుర్తించి నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఆయన రాష్ట్ర ఇంచార్జీగా నియమితులు కావడంతో మింగుడు పడడం లేదు. ఇన్నాళ్లు కుంతియా ఏ సమావేశానికి హాజరైనా కా ంగ్రెస్ నేతలు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇన్నాళ్లు హైదరాబాద్ వచ్చి ఎక్కువ రోజులు ఇక్కడే గడిపే కుంతియా హోటల్ బిల్లులు కట్టడానికే టిపిసిసి యంత్రాంగం తంటాలు పడే పరిస్థితి ఉండేది. కుంతియాతో పలువురు నేతలకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయితే ఆయన ఇంచార్జీగా నియామకంతో ఆయా నేతల్లో మాత్రం హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నియమితు లైన కుంతియాకు టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డితోసన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయితే ఈ విషయంలో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు కుంతియాతో పెద్దగా సంబంధాలు లేవు. వీరిరువురు మొదటి నుంచి దిగ్విజయ్‌సింగ్‌తో సంబంధాలు కొనసాగించారే తప్ప, కుంతియాతో తత్సంబంధాలు లేవని తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తాజా నిర్ణయం కోమటిరెడ్డి వర్గానికి పెద్ద దెబ్బేనని పార్టీనేతలు పేర్కొంటున్నారు. ఇన్నాళ్లు తమ మధ్య ఉండగా తాము పెద్దగాపట్టించుకోని నేత రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ కావడంతో కొందరు నేతలకు కంటిమీద కునుకే కరువైంది. ఇక నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుంతియా తక్షణం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయా లు తీసుకున్నారు. రాహుల్‌గాంధీ సందేశ్ యాత్ర పేరుతో గ్రా మాలు, మండలాల్లో ప్రత్యేకంగా ప్రసంగాన్ని తెలుగులో అందిం చాలని ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన చార్జ్‌షీట్‌ను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది. సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ మండలస్థాయి కమిటీలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అనుబంధ సంఘాలను సంఘటితం చేసి టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదనే వాస్తవాన్ని ప్రజలకు తెలిసేలా చేయాలని, వాటిపై ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేయాలని పార్టీ మార్గనిర్ధేశం చేసింది. కవులు, కళాకారుల కోసం ప్రత్యేక కల్చరల్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. తెలంగాణలో కాంగ్రెస్ ఇప్పుడిప్పుడే ప్రజల మధ్యకు పోతూ ఉద్యమా లకు శ్రీకారం చుడుతూ జవసత్వాలు కూడగట్టుకుంటున్న తరుణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీల్లో మార్పులు చోటు చేసుకోవడం భవిష్యత్తులో పార్టీలో ఏఏ మార్పులు చోటు చేసుకుంటాయోనని ఆపార్టీ శ్రేణులు ఆతృతతో ఎదురు చూస్తున్నారు. ❐

తమిళనాడు

విలీనానికి పదవుల గ్రహణం

మిట్టపల్లి శ్రీనివాస్

తమిళనాడులో మూడు ముక్కలైన ఎఐడిఎంకె పార్టీ రాజకీయాలు రోజుకోరకంగా మారుతున్నాయి. ఈ పరిణామాలు ఫక్తు సినిమాను తలపిస్తున్నాయి. కథ క్లయిమాక్స్‌కు చేరిందనుకునే సమయానికి విలీనానికి తెరపడే పరిస్థితి కన్పించలేదు. అయితే తెర మాత్రం పడేరోజు దగ్గరలోనే ఉన్నదని ఆ పార్టీవర్గాలు ఆశాభావంతో చెప్పుకుంటున్నాయి. శుక్రవారం రాత్రివరకు దివంగత జయలలిత సమాధి సాక్షిగా ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, మాజీ ముఖ్యమంత్రి ఒ పన్నీర్ సెల్వం వర్గాలు విలీనమై సంయుక్త ప్రకటన విడుదల అవుతుందని అంతా అనుకున్నారు. ఈ మేరకు సమాధిని రకరకాలపూలతో సుందరీకరించారు. సమాధి దగ్గర పెద్దఎత్తున జయ అభిమానులు విలీన ప్రకటన కోసం హడావుడి చేశారు. మెరీనా బీచ్ అంతా విలీన హడావుడి కన్పించింది. శుక్రవారం రాత్రి వరకు పన్నీర్ సెల్వం, పళనిస్వామి వర్గాలు విలీన పూర్వఒప్పందాలపై ఎడతెరపి లేకుండా చర్చలు జరిపారు. తమిళనాడులో పునాది స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడానికి బిజెపి విలీనాన్ని అవకాశంగా తీసుకొని తెరవెనుక మంత్రాంగాన్ని నడిపింది. మొత్తంగా రెండు వర్గాలు విలీనమై రాజీతో ముందుకువస్తే కేంద్ర కేబినెట్‌లో కూడా విస్తరాకులు వేయడానికి బిజెపి రంగం సిద్ధం చేసింది. ముందుగా మీరు రాష్ట్రస్థాయిలో పార్టీ, ప్రభుత్వ పదవుల విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చి విలీనాన్ని అధికారికంగా ప్రకటిస్తే ఆ తర్వాత కథను తాము నడుపుతామని బిజెపి హైకమాండ్ డైరెక్షన్ ఇచ్చింది. మొత్తంగా ఒక దెబ్బకు రెండుపిట్టలు అన్నట్టుగా ఇటు పన్నీర్ సెల్వం,పళనిస్వామి వర్గాన్ని మరోవైపు వారిని వ్యతిరేకిస్తున్న శశికళ,దినకరన్ వర్గాన్ని దెబ్బకొట్టడమే ధ్యేయంగా బిజెపి రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తున్నది. అయితే పన్నీర్ సెల్వం, పళనిస్వామివర్గాలు విలీనమైనా వారు ఎఐడిఎంకెకు వారసులుకాదని, అసలు వారసులు తామేనని శశికళ, దినకరన్‌లు అంటున్నారు. ఒకవైపు శుక్రవారం నాడు రెండువర్గాలు విలీనంపై చర్చలు జరుపుతుంటే ఈ వర్గాలను ఎలా దెబ్బతీయాలని దినకరన్ పుట్టిన రోజు పేరిట శశికళను జైలులో కలిసి రాజకీయ మంతనాలు నిర్వహించారు. జయలలితకు అసలైన వారసురాలిగా ఎఐడిఎంకెను ఏ విధంగా నడపాలి? రెండు వర్గాల వ్యూహాలను ఎలా దెబ్బతీయాలి? అని ఆ ఇరువురు చర్చలు జరిపినట్లు సమాచారం బయటకువచ్చింది.

విలీనానికి ముందస్తుఅడుగుగా ఉమ్మడి శత్రువైన శశికళను, దినకరన్‌ను దెబ్బతీయడానికి ముఖ్యమంత్రి



పళనిస్వామి



పన్నీర్ సెల్వం

పళనిస్వామి సంచలన ప్రకటన చేశారు. ఇందులో మొదటిది జయలలిత నివాసం ఉన్న వేదనిలయాన్ని జయస్మారక మందిరంగా ప్రకటించారు. మరోవైపు జయలలిత మరణానికి దారితీసిన పరిస్థితులపై విచారణను ప్రకటించారు. ఈ రెండు పరిణామాలు శశికళ శిబిరానికి షాక్ లాంటివే. ఇంకోవైపు జయలలిత నిజమైన వారసులుగా ప్రచారం చేసుకుంటున్న జయలలిత సోదరుడి సంతానం దీపా, దీపక్‌లు ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకించారు. ముఖ్యంగా జయలలిత స్మారకమందిరాన్ని ప్రకటించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. జయలలిత నివాసాన్ని ఆమె తల్లి సంధ్య సోదరుడి సంతానమైన తమకే ఎప్పుడో వీలునామా రాశారని దీపా,దీపక్‌లు అంటున్నారు. న్యాయపరంగా ఆ ఇల్లు తమ కుటుంబానికే చెందుతుందని వారంటున్నారు. అయితే ఆ ఇల్లు జయస్మారక మందిరంగా ప్రకటించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని తమ అనుమతి తర్వాతనే ప్రక్రియను ప్రారంభించాలని, లేదంటే కోర్టుకు వెళ్తామని వారు ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇదిలావుండగానే విలీనానికి ముందుగా కొన్ని పదవులవిషయమై అంగీకరించిన పన్నీర్ సెల్వం ఇప్పుడు మళ్లీ పేచిపెట్టారు. ముఖ్యంగా తనకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటుగా ప్రధాన కార్యదర్శి పదవిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.దీనిని ముఖ్యమంత్రి పళనిస్వామివర్గం ససేమిరా అంగీకరించడంలేదు. ఉపముఖ్యమంత్రి పదవితోపాటుగా పార్టీని నిర్వహించే కమిటీకి సెల్వంను అధ్యక్షుడిగా నియమిస్తామని అంతేతప్ప పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని ఇవ్వమని పళనిస్వామి వర్గం పన్నీర్ సెల్వం వర్గం ప్రతిపాదనను తోసిపుచ్చింది. దీంతో పన్నీర్ సెల్వంవర్గం అలకపానుపు ఎక్కింది.ఆ పదవులకు అంగీకరిస్తే తప్ప విలీనానికి ముందుకురామని పళనిస్వామికి రాయబారం రావడంతో జయలలిత సమాధిసాక్షిగా జరగాల్సిన విలీనప్రకటన మళ్లీ వాయిదాపడింది. అయితే ఒకటి రెండు మూడురోజుల్లో విలీనంపై ఇరు వర్గాలు అంగీకారానికి వస్తాయని ఇది వారికి అనివార్య పరిణామమని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇంకోవైపు ఎమ్మెల్యేల్లో శశికళ, దినకరన్ వర్గంలో ఉన్న ఎమ్మెల్యేలు శుక్రవారం నాడే మరో సమావేశం విడిగా నిర్వహించారు. విలీనాన్నిఎలా వ్యతిరేకించాలి? శశికళ వర్గాన్ని ఎలా కాపాడుకోవాలి? అనే విషయమై ఈ వర్గం చర్చలు జరిపివారి తుది అభిప్రాయాన్ని దిన కరన్‌కు చేరవేసినట్లు తెలిసింది. బిజెపి మద్దతుతో రెండువర్గాలు ఐక్యమైనా మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతుతీసుకొని పళనిస్వామివర్గాన్ని దెబ్బతీయాలన్నది ఈ సమావేశం సారాంశంగా తెలిసింది. జయలలిత మరణం శూన్యం దరిమిలా తమకు తిరుగులేదని డిఎంకె భావిస్తుండగా ఈ పరిణామాలను ఆసరాగా చేసుకొని తమిళనాడులో కూడా బిజెపి జెండా ఎగరవేయాలని అధినేతలు ఆశపడుతున్నారు. మున్ముందు ఇంకా సినిమాను మించి నాటకీయపరిణామాలు జరిగినా ఆశ్చర్యం అక్కర్లేదు.❐

అమెరికా

‘విగ్రహా’ జ్వాలలు!

ఎ.వి.వి. ప్రసాద్

అమెరికాలో మళ్లీ జాత్యహంకార జ్వాలలు భగ్గుమంటున్నాయి. అవి సామాజిక వర్గాలలలోనే గాక ప్రభుత్వంలో కూడా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వారం రోజులుగా దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో కనిపిస్తున్న ఈ అలజడి ట్రంప్ ప్రభుత్వాన్ని, అధికారయంత్రాంగాన్ని ఓ కుదుపు కుదుపుతోంది. దీనంతటికి అసలు కారణం ఓ విగ్రహం చుట్టూ ముసిరిన వివాదం. వర్జీనియాలోని చార్లెట్స్ విల్లేలో తొలుత వీధి ఘర్షణలుగా ప్రారంభమైన ఈ హింసాకాండ తర్వాత క్రమంగా వివిధ ప్రాంతాలకు విస్తరించి దేశవ్యాప్తంగా ఉద్రిక్తపరిస్థితికి కారణమవుతోంది. ఇంత జరుగుతున్నా, ఈ హింసాకాండలో ఇప్పటికే పలువు రు మరణించినా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కనిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

వర్జీనియాలోని చార్లెట్స్ విలేనగరం లీపార్క్ నడిబొడ్డునగల రాబర్ట్ ఇలీవిగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం అలజడికి ప్రధాన కారణంగా కనిపి స్తుంది. ఆ విగ్రహం తొలగింపునకు వ్యతిరేకంగా శ్వేతజాతి దురహంకారులు గత శని, ఆది(13,ఆగస్టు) వారాలలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న మరోవర్గం వారిపైకి ఓ కారు దూసుకువెళ్ల డంతో ఒకరు మృతి చెందగా, దాదాపు రెండు డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు. అదే జరగరాని ఘోరం అనుకుంటే, ర్యాలీని పర్యవేక్షించడానికి వచ్చి ఓ హెలికాప్టర్ దురదృష్టవశాత్తు కూలిపోయి ఇద్దరు పోలీసులు మృత్యు వాతపడడం గోరుచుట్టుపై రోకలి పోటులా తగిలింది. శ్వేత జాతీయులు, జాతీయవా దులు ఎవరి ప్రదర్శనలు వారు జరపడం, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకో వడంతో ఆఉద్రిక్తత కొన్ని గంటల లోనే వర్జీనియా రాష్ట్రందాటి మొత్తం దేశమంతా వ్యాపించింది. అప్పటినుంచి వారం రోజులుగా దేశంలోని వివిధ ప్రాం తాలు అట్టుడుకుతూనే ఉన్నాయి.

అమెరికా అంతర్యుద్ధంలో పాల్గొన్న కాన్ఫెడరేట్ కమాండర్ రాబర్ట్ లీ విగ్రహాన్ని ఆ పార్కు నుంచి తొలగించడానికి అధికారులు రావడం, వారిని శ్వేత జాతీయులు అడ్డుకొనడంతో తొలుత వివాదం రాజుకొంది. రసాయనిక స్ప్రేలు, వాటర్ బాటిళ్లతో ఆందోళనకారులు దాడులకు పాల్పడటంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. చార్లెట్స్ విలేనగర జనాభా 50 వేలు మించకపోయినా, అనేకప్రాంతాల నుంచి శ్వేతజా తి ఆందోళనకారులు అక్కడకు వచ్చి నిరసన ప్రదర్శ నలు జరపడంతో ఆ గుంపులను అదుపు చేయడం పోలీసులకు కూడా సాధ్యంకాలేదు.



వర్జీనియాలో ఆందోళనలు

అబ్రహాంలింకన్ గతంలో అధ్యక్షుడుగా ఉన్నప్పుడు దేశం నుంచి బానిసత్వాన్ని తరిమికొట్టా లనేప్రతిపాదన ముందుకు వచ్చింది. అభివృద్ధి చెందిన ఉత్తరాదిరాష్ట్రాలకు భిన్నంగా, వ్యవసాయం ప్రజల జీవనాధారంగా ఉన్న దక్షిణాదిరాష్ట్రాల పాలకవర్గాలుబానిసత్వంరద్దు చేయాలనే ఆలోచనను వ్యతిరేకించాయి. ఆ రాష్ట్రాలు అమెరికా నుంచి విడివడడానికిసైతం సిద్ధం కావడంతో అప్పట్లో అంతర్యుద్ధం భారీగానే చెలరేగింది. దక్షిణాదిరాష్ట్రాల (కాన్ఫెడరేషన్) సైన్యాలకు నాయకత్వం వహించిన సైన్యాధిపతులు రాబర్ట్ ఇలీ,స్టోన్‌వాల్ జాక్సన్‌లను శ్వేతజాతీయులందరు తమ హీరోలుగా భావించడం ఆరంభించారు. వారి విగ్రహాలు నిజానికి చాలా రాష్ట్రాలలోనే కనిపిస్తాయి. అయితే చార్లెట్స్ విల్లేలోని పార్కులో గల రాబర్ట్ విగ్రహాన్ని తొలగించాలని జాతీయవాదులు కొంతకాలం నుండి ఆందోళనలు జరుపుతూండడంతో గతవారం అధికారులు ఆ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. అదే ఇప్పుడు దేశంలో జాత్యహంకార జ్వాలల్లో ఆజ్యం పోస్తోంది.

రెండు సంవత్సరాల క్రితం డాన్‌విల్లే సర్క్యూట్ కోర్టు ఓతీర్పు ఇచ్చింది.దాని ప్రకారం అభ్యంతరకరంగా ఉన్న విగ్రహాలు తొలగించే అధికారం అధికారులకు లభించింది. కొన్ని రాష్ట్రాలలో గల కొన్ని విగ్రహాలను ఇప్పటికే తొలగించారు కూడా. కానీ ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత శ్వేతజాతీయులు విజృంభించి ఆ విగ్రహాల తొలగింపును అడ్డుకొనే యత్నం చేయడంతో అది ముదురు పాకానికి వచ్చి ప్రభుత్వంలో సైతం ప్రకంపనలు సృష్టిస్తోంది. శ్వేతజాతీయులు, నయానాజీలు ‘యునైట్ ది రైట్’ పేరుతో నిర్వహిస్తున్న ఆందోళనల కారణంగా అమెరికా అధ్యక్షుని సలహా మండలిలోని పలువురు సిఇఒలు రాజీనామా చేయడంతో వివాదం రాజకీయరంగంను కూడా పులుముకొంది. పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రెండు సలహా మండళ్లను ట్రంప్ గత గురువారం రద్దుచేయడంతో సంక్షోభం మరింతగా ముదిరింది. శ్వేతజాతీయులు జరిపిన దాడులపట్ల ట్రంప్ స్పందన సమర్థనీయం కాదంటూ పలువురు సిఇఒలు రాజీనామా చేయడంతోపాటు విమర్శలు కూడా గుప్పించడంతో రెండు సలహా మండళ్లను రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.ఇది మరింతవిడ్డూరమే. నొప్పిగా ఉన్న చేతిని ఆ నొప్పి పోతుందనుకొని నరుక్కోవడమే ట్రంప్ చేసిన పని. తాను ఏర్పాటు చేసిన రెండు మండళ్లను చివరికి ఆయనే రద్దు చేశారు. ఇది రాజకీయంగా ట్రంప్ బలహీనతను బాగా బయటపెట్టింది. చార్లెట్స్ విల్లేలో హింసను ఖండిస్తూ మాజీ అధ్యక్షుడు ఒబామా చేసిన ట్వీట్లు కూడా సంచలనం కలిగిస్తున్నాయి.‘రంగు ఆధారంగా మనుషుల్లో కక్షలు పెరగడం మానవతావాదం కాదు. ఇలాంటి ధోరణులను పాలకులు మొదట్లోనే తుంచివేయాల’ని ఒబామా చేసిన ట్వీట్ ట్రంప్‌కు వ్యతిరేకంగా పెనుదుమారాన్ని రేపుతోంది.ఈ పరిస్థితుల్లో ట్రంప్ ఆచితూచి అడుగులు వేయవలసిఉండగా శ్వేతజాతీయులకు మద్దతుగా మాట్లాడటం ఆందోళనలను మరింతగా పెంచుతోంది. ఇది ఇంకెన్ని పరిణామాలకు దారితీస్తుందో మరి! ❐

అపూర్వ పరిశోధకునికి ఇదా మన బహుమానం!

కనుకుల యాదగిరి రెడ్డి

అది 1897 ఆగస్టు 20 వైద్య పరిశోధన చరిత్రలో మరపురాని రోజు. మలేరియా వ్యాధి వ్యాప్తికి కారణమయిన పరాన్నజీవి ప్లాస్మోడియం గుట్టు బయటపడిన రోజు. ఈ అసాధారణ పరిశోధనలో విజయంసాధించిన సర్ డాక్టర్ రోనాల్డ్ రాస్ కీర్తి ప్రపంచవైద్యరంగానికే స్ఫూర్తి దాయకమైంది. ఈ మహత్తర ఘట్టానికి ప్రయోగవేదిక సికింద్రాబాద్‌లోని బేగంపేట కావడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం. నేటికి 120 సంవత్సరాల క్రితం రోనాల్డ్‌రాస్ బేగం పేటలోని తన నివాసంలోనే ఈ పరిశోధన ఫలితాలను సాధించగలిగాడు. 1882 నుంచి రోనాల్డ్‌రాస్ మలేరియా వ్యాధికి అసలు కారణాలేమిటో తెలుసుకోడానికి ముమ్మరంగా పరిశోధనలు సాగిస్తూనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు ఆయన ప్రయోగశాలలోనే ఒక దోమవచ్చి అతడిని కుట్టింది. బాధపెట్టింది. కోపంతో చటుక్కున ఆ దోమను పట్టుకుని ఛేదించి మైక్రోస్కోప్ ద్వారా దాని శరీరంలో ఏముందో పరిశీలించాడు. దోమ కడుపులో చిన్న కణుపులు వంటివి కనిపించాయి. ఎంతోసేపు పరిశోధించిన తరువాత అవి దోమ కడుపులోని పరాన్నజీవులైన ప్లాస్మోడియం అని రూఢి అయింది. ఈ ప్లాస్మోడియం ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని చాటిచెప్పగలిగాడు. ఈ పరిశోధనల ఫలితం అందించిన రోజే 1897 ఆగస్టు 20. ఈ పరిశోధనలు తేలక ముందు చెడుగాలి వల్లనే మలేరియా సోకుతుందని నమ్మేవారు. మాల్ అంట్ చెడు అని, ఏరియా అంటే గాలి అని అర్థం. ఈరెండు పదాలు కలిపి ‘మలేరియా’గా వాడుకలోకి వచ్చింది.

బేగంపేటలోని తన నివాసంలో సాగించిన అపూర్వపరిశోధన వల్లనే రాస్‌కు 1902లో ఫిజియాలజీలో నోబెల్ బహుమతి వచ్చింది. అప్పటి హైదరాబాద్ కేంద్రంగా పాలించే నిజాం పాలకుల్లో ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ ఈ పరిశోధనలకు అండదండలు అందించి రాస్‌ను ఎంతో ప్రోత్సహించారు. పరిశోధనలకు కావలసిన వైద్యపరికరాలు, సామగ్రి సమకూర్చారు. రాస్ కృషి వల్లనే కొన్ని కోట్ల మంది మలేరియా మహమ్మారి నుంచి బయటపడడానికి వీలు కలిగింది. ఇప్పటికీ ఈ పరిశోధనలే మలేరియా నిర్మూలనకు దారి చూపుతున్నాయి. విశ్వవిఖ్యాతి కాంచిన రోనాల్డ్‌రాస్ నివాసం ఉండే భవనం ఇప్పటికీ బేగంపేటలో ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల మట్టికొట్టుకుపోతోంది. దీని అభివృద్ధికి ఎవరూ శ్రద్ధచూపడం లేదు. కనీసం రోనాల్డ్‌రాస్ స్మారక చిహ్నంగా ఆయన విగ్రహాన్ని కూడా సికింద్రాబాద్, హైదరాబాద్ జంటనగరాల్లో ఎక్కడా నెలకొల్పలేదు. రాస్ కీర్తిని, పరిశోధనల స్ఫూర్తిని గుర్తించి బ్రిటన్‌లో ఆయన పేరున కొన్ని సంస్థలున్నాయి. కానీ హైదరాబాద్‌లో మాత్రం ఆయన చిరునామా లేకుండా చెరిపేశారు. బేగంపేట నుంచి రాణిగంజ్‌వైపు వెళ్లే రోడ్డుకు గతంలో రోనాల్డ్‌రాస్ మార్గమని పిలిచేవారు. కానీ తరాలు మారాయి. నేతల తీరు మారింది. ఆ పేరు లేకుండా మార్చేశారు. బేగంపేటలోని రోనాల్డ్ రాస్ నివాస భవనం కొన్నాళ్ల వరకు పరిశోధనల ప్రయోగశాలగా ఉండేది. ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో మలేరియా వంటి అంటు రోగాలపై పరిశోధనలు సాగించడానికి వేదిక ఈ ఒక్క ప్రయోగశాలే. కానీ ఇప్పుడు అక్కడ ఎలాంటి ప్రయోగాలు జరగడం లేదు. వైద్య విద్యార్థులకయినా ఈ భవనం ఉందన్న సంగతి తెలీదు. సర్ రోనాల్డ్‌రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారాసిటాలజీగా ప్రసిద్ధి చెందిన ఈ నివాసానికి నేరుగా వెళ్లడానికి సరైన దారిలేదు. భవనం వెనుక వైపు నుంచి వెళ్లాల్సిందే. ఆ భవనం ఆవరణ అంతా రాలిన ఆకులు, చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. అక్కడ ఉన్న ఒకే ఒక సైన్‌బోర్డు ధుమ్ముధూళితో ఉంటుంది. ప్రస్తుతం ఇది ఉస్మానియా యూనివర్శిటీ అజమాయిషీలో ఉందనే మాటే తప్ప ఆలనాపాలనా లేకుండా దిక్కులు చూస్తోంది. ఈ ఆవరణ స్థలం అంతా ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆధీనంలో ఉంది. వారి అనుమతి ఉంటేకానీ ఇక్కడ ఎలాంటి మార్పులు చేర్పులు చేయడానికి వీలులేదు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఈ చిక్కుముడిని విడదీయడానికి ప్రయత్నించడం లేదు. ప్రస్తుతం రోనాల్డ్‌రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారాసిటాలజీ డైరెక్టర్‌గా ఉంటున్న డాక్టర్ రెడ్యానాయక్ కూడా తమ ఇబ్బందులను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం నలుగురికీ తెలిసేలా వెలుగుచూడాలంటే ఆ స్థలం అంతా ఉస్మానియా యూనివర్శిటీ అధీనంలోకి రావాలన్నారు. అప్పుడే అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. దాదాపు 100 అంటువ్యాధులు మనలను పట్టి పీడిస్తుంటాయి. అలాంటప్పుడు ఆ వ్యాధులపై పరిశోధనలు సాగించడానికి ఈ ఒక్కగానొక్క కేంద్రాన్ని కాపాడుకోలేమా? అని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికయినా ప్రభుత్వం నడుం కట్టుకుంటే వైద్యరంగంలో పరిశోధనలు సాగించే విద్యార్థులకు ఇది చక్కని వేదికగా నిలుస్తుంది





రాస్‌కు సహాయకుడుగా పిళ్లై

ఆనాడు బేగంపేటలో రాస్ పరిశోధనలు సాగించేటప్పుడు డాక్టర్ పి.రత్నం పిళ్లై సహాయకుడుగా ఉండేవాడు.ఆయన మద్రాస్‌లో పుట్టినా సికింద్రాబాద్‌లోనే ఉద్యోగరీత్యా ఉండేవారు. సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ వద్ద వీరి నివాసం ఉండేది. ఇప్పటికీ వీరి కుటుంబీకులు సికింద్రాబాద్‌లో ఉన్నారు. 1863లో మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించినపిళ్లై కంజితోసి హాస్పిటల్,మెడికల్ స్కూలులో వైద్యవిద్య అభ్యసించారు. 18ఏళ్ల వయస్సులోనే హైదరాబాద్‌కు వలస వచ్చారు. ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో హాస్పిటల్ అసిస్టెంట్‌గా చేరారు. బొల్లారంలోని మిలిటరీ ఆస్పత్రిలోను, బేగంపేటలోని ఇండియన్ ఆర్మీ ఆఫీసర్స్ హాస్పిటల్ (అదే తరువాత రోనాల్డ్‌రాస్ ఇనిస్టిట్యూట్‌గా ప్రసిద్ధి చెందింది) లోనూ పనిచేశారు. బర్మాయుద్ధంలో భారత దళాల తరపున సేవలందించి సుబేదార్‌గా పదోన్నతి పొందారు. అనేక పతకాలు సాధించారు. రోనాల్డ్‌రాస్ వద్ద సహాయకునిగా పనిచేసేటప్పుడు వివిధరకాల దోమలను గుర్తించి పట్టి రాస్‌కు అప్పగించేవారు. అదే విధంగా మలేరియా వ్యాధి కారకమయిన ఆడ ఎనాఫిలిస్ దోమను గుర్తించిరాస్ పరిశోధనలకు సహకరించగలిగారు. ఆయన హైదరాబాద్‌లోనే స్థిరనివాసం ఉంటూ 1943లో మృతి చెందారు. 1957లో వెలువడిన ఇండియన్ జర్నల్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ మెడిసిన్‌లో పిళ్లై జీవిత విశేషాలు ప్రచురించారు. పిళ్లై స్మారక ద్విశత వార్షిక కార్యక్రమాలు 2006లో సికింద్రాబాద్‌లో జరిగాయి.

రోనాల్డ్‌రాస్ జీవిత విశేషాలు

రోనాల్డ్ రాస్ కేవలం పరిశోధకుడే కాదు. కవి, కళాకారుడు, నవలారచయిత, సంపాదకుడు, గణితశాస్త్ర మేధావి, వర్ధమాన సంగీత విద్వాంసుడు. అనేక అసాధారణ ప్రతిభా విశేషాలున్నా పరిశోధనలకే జీవితకాలం వెచ్చించాడు. ‘ప్రివెన్షన్ ఆఫ్ మలేరియా’ పేరున 1911లో పరిశోధన గ్రంథం రచించాడు. అంతేకాదు అనేక నవలలు రాశాడు. అందులో ముఖ్యమైనవి ది ఛైల్డ్ ఆఫ్ ఓషన్, స్పిరిట్ ఆఫ్ ది స్టార్మ్, రివెల్స్ ఆఫ్ ఒర్సేరా. రోనాల్డ్‌రాస్ 1857లో భారతదేశంలో అల్మోరా ప్రాంతంలో జన్మించాడు. ఆయన తల్లి మెటిల్డా, తండ్రి సిసిజిరాస్. సిసిజిరాస్ ఆర్మీ జనరల్‌గా ఉద్యోగం చేసేవాడు. రోనాల్డ్‌రాస్ తన 8వ ఏటనే ఇంగ్లాండు చదువులకు వెళ్లాడు. తండ్రి కోరికపైనే 17ఏళ్ల వయస్సులో ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో చేరాడు. 1874లో మెడికల్ కాలేజీలో చదివిన తరువాత 1879లో ట్రాన్స్ అట్లాంటిక్ స్టీమ్‌షిప్‌లో షిప్‌సర్జన్‌గా ఉద్యోగం చేశాడు. 1881లో ఇండియన్ మెడికల్ సర్వీస్‌లో స్థానం పొంది మద్రాస్,బర్మా,అండమాన్‌లో తాత్కాలికంగా కొన్నాళ్ల పని చేశాడు. 1888 నుంచి 89 వరకు ఇంగ్లాండ్ రాయల్ కాలేజీలో పబ్లిక్ హెల్త్ డిప్లొమా చేశాడు. ప్రొఫెసర్ ఇక్లెయిన్ ఆధ్వర్యంలో బ్యాక్టీరియాలజీపై అధ్యయనం సాగించాడు.రోసాబ్లాక్స్‌ను వివాహం చేసుకున్న తరువాత స్టాఫ్‌సర్జన్‌గా పనిచేశాడు. 1892లో మలేరియా వ్యాధికి కారణాలేమిటో తెలుసుకోవాలన్నతపన ప్రారంభమయింది. ఇదే సమయంలో సీమెన్స్ ఆస్పత్రిసొసైటీ ఫిజిషియన్‌గా పనిచేసే సర్‌పాట్రిక్ మేన్సన్‌తో పరిచయం పెరిగి మలేరియాపై చర్చించేవాడు. పరాన్నజీవులు దోమల్లో వ్యాపించడం వల్ల ఫైలేరియా,మలేరియా వ్యాధులు వస్తాయని మేన్సన్ మొదట కనుగొనగలిగాడు. 1895లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత రోనాల్డ్‌రాస్ పరిశోధనలు ముమ్మరంగా సాగాయి. 1897 ఆగస్టు 20న అనాఫిలిస్ దోమలోని పరాన్నజీవులే మలేరియా వ్యాధికారకాలని ప్రపంచానికి చాటిచెప్పగలిగాడు. పక్షుల్లోనూ మలేరియా వ్యాప్తికి దోమలే కారణమని నిరూపించాడు.

1899లో ఇండియన్ మెడికల్ సర్వీస్‌కు రాజీనామా చేసి ఇంగ్లాండ్‌లోని లివర్‌పూల్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ అనే నూతన సంస్థలో లెక్చరర్‌గా చేరి ప్రొఫెసర్‌గా ఎదిగాడు. 1902 నుంచి 1908 వరకు ఈజిప్టులోని ఇస్‌మెయిలియా, పనామా, గ్రీస్, మారిషస్ దేశాల్లో పర్యటించి మలేరియా నివారణకు తగినపథకాలను రూపొందించాడు. 1902 లో మెడిసిన్‌లో నోబెల్ బహుమతిని సాధించాడు. ఎన్నో ఉన్నత పదవులను అందుకుని ఆ పదవులకు వన్నెతెచ్చాడు. 1926లో రాస్ పరిశోధనలకు గుర్తింపుగా లండన్‌లో రాస్ ఇనిస్టిట్యూట్, హాస్పిటల్ ఫర్ ట్రాపికల్ డిసీస్ అనే సంస్థను ప్రిన్స్ఆఫ్ వేల్స్ ప్రారం భించారు. ఇంత పేరు ప్రఖ్యాతులు సాధించినా ఆర్థిక ఇబ్బందులు మాత్రం తప్పలేదు. భార్యబిడ్డలను పోషించుకోడానికి 1928లో తన పరిశోధనా వ్యాసాలను విక్రయించడానికి సిద్ధపడ్డాడు. రాస్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఇన్‌ఛీఫ్‌గా పదవిని చేపట్టి 1932లో తన మరణం వరకూ ఆ సంస్థ బాధ్యతలతోనే జీవించాడు. ❐

డాలర్ల కేసు నుంచి 'డాలర్ శేషాద్రి'కి విముక్తి

కేసును ఉపసంహారించుకున్న రాష్ట్ర ప్రభుత్వం

తిరుమల, ఆగస్టు 19, ప్రభాతవార్త: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో స్వామివారికి జరిగే నిత్యకైంకర్యాల్లో తనవంతు పాలుపంచుకుంటూ, ఇష్టదైవాన్ని కంటికిరెప్పలా చూసుకుంటూ తరిస్తున్న పరమభక్తుడు ఆలయ ఒఎస్‌డి పి.శేషాద్రి అనే డాలరు శేషాద్రి నిజాయితీ సేవలకు ఆ శ్రీనివాసుడు కరుణించాడు. దాదాపు పుష్కర కాలం క్రిందట టిటిడిలో తీవ్రస్థాయిలో దుమారం లేపిన శ్రీవారి డాలర్లు గల్లంతు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న డాలరు శేషాద్రి ఎట్టకేలకు విముక్తిపొందాడు. సాక్షాత్తూ తన ఇష్టదైవం ఆ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. తెల్లవారు జామున తిరుమల శ్రీవారి ఆలయంలో మొదలయ్యే సుప్రభాతసేవ 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే' నుంచి రాత్రి ఏకాంత సేవ వరకూ జరిగే అన్ని నిత్యకైంకర్యాల్లో అర్చకులకు చేదోడువాదోడుగా, తలలో నాలుకగా డాలరు శేషాద్రి మిగిలిపోయాడు. 2006లో శ్రీవారి డాలర్లు గల్లంతైన కేసులో ఓ దశలో విధుల నుంచి కోర్టు తప్పించిన సమయంలో తప్పుచేసి ఉన్నట్లయితే తనను నిలువునా కోసినా రక్తంలోనూ ఆ శ్రీనివాసుడి నామం, గోవింద నామం వినిపిస్తుందని కన్నీటిపర్యంతమయ్యారు. అంతటి పరమభక్తుడిగా డాలరు శేషాద్రి పేరెన్నికగన్నాడు. అదేస్థాయిలో అతనిపై వచ్చిన ఆరోపణలను రుజువు చేసుకోలేక చివరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ఉపసంహారించుకోవడంతో డాలరు శేషాద్రికి ఊరట కలిగింది.



దుమారం రేపిన డాలర్లు గల్లంతు కేసు!

ఏడు కొండల్లో కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ప్రతిరూపంతో టిటిడి బంగారు, వెండి డాలర్లను తయారుచేసి విక్రయించింది. అప్పట్లో స్వామివారి కల్యాణోత్సవాలకు హాజరైన గృహస్థ భక్తులకు ఒక వెండి డాలరు ఉచితంగా అందజేసేవారు. ఆ తరువాత పరిణామాలతో డాలర్లు ఇవ్వడం ఆపేశారు. డాలర్ల విక్రయాల కౌంటర్లో బంగారు డాలర్లు విక్రయాలు జరిగేవి. దీంతో 2006లో 500 గ్రాములు బరువు గల దాదాపు 300 బంగారు డాలర్లు వరకూ గల్లంతయ్యాయి. ఈ విషయంగా అప్పట్లో పెద్ద దుమారం రేగింది. సంచలనం కలిగించింది. దీనిపై అప్పట్లో ఆలయ డిప్యూటీ ఇవో ప్రభాకర్‌రెడ్డి, శ్రీవారి బొక్కసం ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన డాలరు శేషాద్రి, ఉద్యోగి వెంకటాచలపతి, ఆలయ ఎఇఒ వాసుదేవన్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీనిపై కోర్టు కేసులు నడిచాయి. శాఖాపరంగా టిటిడి అనేక విచారణలు చేపట్టింది. వాసుదేవన్, డాలరు శేషాద్రిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. విచారణ అనంతరం వెంకటా చలపతిని కోర్టు దోషిగా తేల్చింది. అదే క్రమంలో ఆరోపణలు ఎదుర్కొన్న డాలరు శేషాద్రి, వాసుదేవన్‌లు నిర్దోషులుగా బయటపడ్డారు. అయితే శ్రీవారి డాలర్ల కుంభకోణంలో తాజాగా కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడంతో ఈ కేసు నుంచి ప్రస్తుత ఆలయ ఒఎస్‌డి డాలరు శేషాద్రితోబాటు విశ్రాంత ఉద్యోగి వాసుదేవన్‌కు ఊరట కలిగింది.

నేనెలాంటి తప్పుచేయలేదు: డాలరు శేషాద్రి

చిన్న వయస్సు నుంచే ఏడు కొండలవానికి ప్రియమైన పరమభక్తునిగా సేవలందిస్తున్నానని, నా ప్రాణం ఉన్నంతవరకూ తిరుమలలో శ్రీవారి చెంత, ఆలయంలోగానీ ఎలాంటి పొరబాట్లు, తప్పులు చేయనని డాలర్లు గల్లంతు కేసులో విముక్తి లభించిన ఆలయ ఒఎస్‌డి డాలరుశేషాద్రి అన్నారు. తన జీవితాంతం స్వామివారి సేవలో తరిస్తానని అన్నారు.
ఆరోపణలు ఎదుర్కొన్న తొలి రోజుల్లో తీవ్రమానసిక క్షోభకు గురయ్యానని, అయితే తానెలాంటి తప్పుచేయలేదని తన స్వామికి తెలుసునని ఇందుకు నిదర్శనమే ఈ కేసు నుంచి విముక్తి లభించడమని 'ప్రభాతవార్త'తో శేషాద్రి తెలిపారు. గతంలో జస్టిస్ జగన్నాథం కమిటీ విచారణ చేసి కేసును ఉపసంహారించుకుందని అన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి పరిటాల సునీత

- ఒక్కో రైతుకు ఐదు ఎకరాలకు సరిపడేంత ఉచితం
- ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధంగా ఉంచిన ప్రభుత్వం



శనివారం అనంతపురం డిసిఎంఎస్‌లో రైతులకు విత్తనాలను అందజేస్తున్న మంత్రి పరిటాల సునీత

అనంతపురం క్రైం, ఆగస్టు 19, ప్రభాతవార్త: వరస కరవులతో దిగేలు చిందుతున్న అనంత రైతును ఆదుకోనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవ్వరూ ఆధైర పడంద్దంటూ మంత్రి పరిటాల సునితా జిల్లా రైతులకు భరోసా ఇచ్చారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా మెట్ట భూమిలో వేరుశనగ పంట నెలకొల్పే రైతన్నకు మరో దఫా ఇబ్బందులకు గురౌన సందర్బంగా ఒక్కో రైతుకు ఐదు ఎకరాలకు సరిపడేంత విత్తనాలను ఉచితంగా ఇంచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని మంత్రి పరిటాల సునితా పేర్కొన్నారు. శనివారం డిసిఎంఎస్‌లో ప్రత్యామ్నాయ పంటలకు సంబందించి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిఏటా 6 లక్షల హెక్టారులలో వేరుశనగ పంట నెలకొల్పుతున్న విషయం విదితమే అయితే వర్షాబావ పరిస్థితుల కారణంగా ఈ సంవత్సరము కేవలం జిల్లా వ్యాప్తంగా 3 లక్షల హెక్టారులలో మాంత్రమే సకాలంలో పంట నెలకొల్పడం జరిగిందని ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నప్పటికీ రైతు దగ్గర విత్తనం లేనందునే ప్రభుత్వం చోరవతీసుకొని ఉలవ, కంది, జోన్న, మొక్కజొన్న, సద్ద, అలసంద, పెసర, అనుములు, కొర్రలు సేకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. లక్షా 12వేల క్వింటాళ్లను సేకరించడం జరిగిందని మంత్రి తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో నిల్వ ఉంచడం జరిగిందని సకాలంలో రైతు పాస్‌బుక్ చూపించి బయోమెట్రింక్ తీసుకొని అందచేయడం జరిగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు కష్టించి పనిచేయడంతో త్వరగా అందచేయడానికి వీలైందని మంత్రి తెలిపారు. నాణ్యమైన విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రూ.86.5 కోట్లు మేరకు సబ్సిడీ మొత్తాన్ని విడుదల చేసిందని మంత్రి పరిటాల సునితా తెలిపారు. రైతును అన్ని విదాల ఆదుకొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని పంటనష్ట పరిహారం, వాతావరణ బీమా వంటివి సకాలంలో అందించి పంటనెలకొల్పేందుకు ఈ రంకంగా సహాయ సమకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జాయింట్ డైరెక్టరు శ్రీరాంమూర్తి, మండల వ్యవసాయ అధికారి వాసుప్రకాష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరైనారు.

భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలి

- నీటిని వాణిజ్యం చేస్తూ కోట్లు ఆర్జించే బహుళజాతి కంపెనీలను నియంత్రించాలి
- పటిష్టమైన పాలసీతో విచ్చల విడిగా అనుమతులు ఇచ్చే విధానానికి స్వస్తి పలకాలి
- భూగర్భ జల మట్టాలతో మ్యాపింగ్‌లను రూపొందించి అతి వినియోగాన్ని అరికట్టాలి
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర భూగర్భ జలవనరుల బోర్డు జారీచేసే ఆదేశాలను పటిష్టంగా అమలుపర్చాలి
- కేంద్ర, రాష్ట్ర కార్పొరేషన్లకు గ్రామాలను దత్తత ఇచ్చే విధానానికి శ్రీకారంచుట్టాలి
- జనవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుమ్ సింగ్

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త: నీటిని వాణిజ్యం చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జించే బహుళ జాతి కంపెనీలను నియంత్రించి, భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలని జనవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుమ్ సింగ్ ఆదేశించారు. ఛైర్మన్ హుకుమ్ సింగ్ నేతృత్వంలో శనివారం మధ్యాహ్నాం విశాఖ నగరానికి వచ్చిన జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఒక ప్రైవేటు హోటల్‌లో తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు పనుల ప్రగతి, భూగర్భ, ఉపరితల జలవనరుల నిర్వహణ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ హుకుమ్ సింగ్ మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన నాయకుడు నారా చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ఎంతో స్ఫూర్తిదాయకంగా జరుగుతున్నదన్నారు. బహుళ జాతి కంపెనీలకు కళ్లెం వేయడం, భూగర్భ జలాల దోపిడీని అరికట్టడం వీరికి ఎంతో సులువన్నారు. భూగర్భ జలాల నిర్వహణపై రాష్ట్రంలో అమలు చేస్తున్న వోల్టా చట్టంతో పాటు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర భూగర్భ జలవనరుల బోర్డు ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలు,



సమావేశంలో మాట్లాడుతున్న జనవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుమ్ సింగ్

సూచనలు, సలహాలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు పరిస్తే మరింత మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. భూగర్భ జలాల వినియోగాన్ని మరింత నియంత్రించేందుకు, విచ్చల విడిగా అనుమతులు ఇచ్చే విధానానికి స్వస్తి పలికేందుకు అవసరమైతే మరింత పటిష్టమైన పాలసీని రూపొందించాలని రాష్ట్ర జలవనరులు, భూగర్భ జలాల శాఖల అధికారులకు ఆయన సూచించారు. భూగర్భ జల మట్టాలను గుర్తిస్తూ అతి వినియోగం, సంక్లిష్ట, క్లిష్ట ప్రాంతాల్లో మ్యాపింగ్‌లను రూపొందించి, వాటి ఆధారంగా భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఫ్లోరైడ్ సమస్య ఎక్కువ ఉన్న ప్రకాశం జిల్లా వంటి ప్రాంతాల్లో ఉపరితల జలాలను వినియోగించుకునేందుకు అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన కార్పోరేషన్లు లాభాపేక్ష లేకుండా పనిచేస్తాయని అటువంటి కార్పోరేషన్ల సేవలను వినియోగించుకొంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అటువంటి కార్పోరేషన్లకు ఆయా గ్రామాలను దత్తత ఇచ్చే విధానానికి శ్రీకారం చుట్టాలన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశి భూషన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జలవనరుల నిర్వహణకు అమలు చేస్తున్న విధానాలను, తీసుకుంటున్న చర్యలను కమిటీకి వివరించారు. రాష్ట్రంలో జలవనరుల నిర్వహణకు సంబంధించి నీతి ఆయోగ్ రాష్ట్రానికి మంచి మార్కులను కేటాయించిందని కమిటీకి వివరించారు. కమిటీ సభ్యులు ఎం.మురళీ మోహన్, పి. అపురూప, వి.సత్యభామ, హర్షవర్ధన్, సర్ధార్ బలి ్వందర్, సిద్ధాంత్ మహాపాత్రా, రాపోలు ఆనర్, సుభాష్ పాటిల్, కేంద్ర జలవనరుల శాఖ డైరెక్టర్ టి.డి. శర్మ, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ జి.రామ్‌బాబు, సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ సింఘాల్, పార్లమెంట్ డిప్యూటీ సెక్రటరీ ఎస్.జి. గార్గ్, వేప్‌కోస్ చీఫ్ ఇంజనీర్ డి.వి.ఎస్.మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.ఎన్.ఎన్. ప్రసాద్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సభ్యులు ఇ. సంభత్ కుమార్, తోటపల్లి ప్రాజెక్టు ఎస్.ఇ.డి. తిరుమలరావు, జలవనరుల శాఖ సి.ఇ. ఎమ్.టి. రాజు, ఎస్.ఇ.ఆర్.నాగేశ్వరరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

2.07 లక్షల హెక్టార్లలో బిందు సేద్యం

హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 2,06,700 హెకార్లలో బిందు, తుంపర సేద్యాన్ని చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా 1,463.31 కోట్ల రూపాలను 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖకు కేటాయించగా, ఇందులో 1,100 కోట్ల రూపాయలు మైక్రో ఇరిగేషన్‌కు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల్లో బిందు, తుంపర చేద్యాన్ని అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. సమైక్య ఆంధ్రద్రేశ్‌లోకూడా ఇంతభారీస్థాయిలో మైక్రో ఇరిగేషన్‌ను చేపట్టలేదని చెబుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను ఆర్జించేందుకు మైక్రో ఇరిగేషన్ రైతులకు మంచి ఉపయోగపడుతుందని, అందువల్లే ప్రభుత్వం దీన్ని ప్రోత్సహిస్తోందని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో ఉన్నట్లు చెబుతున్నారు.

ఓటమి భయంతోనే వైఎస్సార్సీ నాయకుల దిగజారుడు ప్రకటనలు

టిడిపి ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని నాని

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో వైఎస్సార్సీ నాయకులు దిగజారుడు ప్రకటనలు చేస్తున్నారనీ, అర్థంపర్థంలేని అభియోగాలతో తెలుగుదేశం పార్టీని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారనీ, శుక్రవారం సిఎం భోజన వాహనంలో డబ్బులున్నాయనీ భాధ్యతగల ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా అధికారులను తప్పుదోవపట్టించి అభాసుపాలైయ్యారని టిడిపి ఎంపీ కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు. తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం కూడా నేరం కిందకే వస్తుందనీ, వైస్సార్సీ నేతలు చంద్రబాబును నేరచరిత్ర కలిగినవారు లాంటి రకరకాల తప్పుడు అభియోగాలు మోపుతున్నారనీ ఎవరిది నేర చరిత్ర? అని..12 ఛార్జీషీట్లతో 16 నెలలు జైలులో ఉండి బయటకు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిది నేరచరిత్ర కాదా? అని ఆయన ప్రశ్నించారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మరో ఎంపీ కేశినేని నానితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణ తొలుత మాట్లాడుతూ జగన్ మళ్లీ జైలుకెళ్లడం ఖాయమని, దొంగే దొంగాదొంగా అని అరిచినట్లుగా వైఎస్సారీ నేతల ప్రవర్తన ఉందని మండిపడ్డారు. డబ్బులు పంచుతూ వైఎస్సార్సీ కార్యకర్తలు అడ్డంగా దొరికిపోయారని, ఎన్నికలను వాయిదా వేయాలనీ ఆ పార్టీ నేతలు దుష్టపన్నాగాలు పన్నుతున్నారన్నారు. బిసిల అండతోనే టిడిపి అధికారంలోకి వచ్చిందని, టిడిపి బిసిలకు రాజ్యాధికార కల్పించిందని బిసిలతోపాటు ఇతర కులాల కార్పొరేషన్లకు నిధులిచ్చి వారి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని నారాయణ వివరించారు. కేశినేనీ నాని మాట్లాడుతూ జగన్ అండ్ కో కంపెనీ తప్పుడు రిపోర్టులతో ఎన్నికల కమిషన్ తప్పుదారి పట్టించాలని చూస్తున్నారని, శుక్రవారం రాత్రి జడ్‌ప్లస్ కేటగిరి భద్రత ఉన్న సిఎం ఆహారపు వ్యానులో డబ్బులు ఉన్నాయనే తప్పుడు రిపోర్టులతో కావాలనే వైఎస్సార్సీ నేతలు కుట్రచేశారన్నారు. వైఎస్సార్సీ నేతలు చెపుతున్న అబద్దాలను ప్రజలు గమనిస్తున్నారనీ, వైఎస్సార్సీ దొంగల ముఠా నంద్యాల ఉప ఎన్నికల్లో అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు.

సినీ నటిపై లైంగిక దాడి కేసులో నిందితులకు రిమాండ్

విజయవాడ క్రైం, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఈ నెల 14న కారులో సినీనటిపై లైంగిక దాడికి పాల్పడినట్లు పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితులైన సినీ నటుడు ఏలూరు, వేగివాడ గ్రామానికి చెందిన కొండూరు స్టీఫెన్ ఎలియాస్ సుజన్, హైదరాబాద్ బోరబండకు చెందిన సినీ డైరెక్టర్ పి చలపతిలకు వచ్చేనెల 1వరకు రిమాండ్ విధిస్తూ 4వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిర్యాదులోని వివరాల ప్రకారం గతంలో గాంగ్స్ ఆఫ్ హైదరాబాద్, ఈషా సినిమాల్లో నటించిన ఒక వర్ధమాన నటి ప్రస్తుతం చలపతి డైరెక్షన్‌లో అప్పుడు-ఇప్పుడు అనే సినిమాలో నటిస్తోంది. సదరు సినిమా షూటింగ్ నిమిత్తం సదరు నటికి సంబంధించిన కారులో డైరెక్టర్ చలపతి, సినీ సహనటుడు సుజన్‌లు ఆమెతో కలిసి ఈ నెల 13న హైదరాబాద్ నుండి భీమరవరానికి వెళుతూ విజయవాడ చేరుకుని, నిడమానూరు వద్ద వెనకసీట్లో తన ప్రక్కన కూర్చున్న సినీనటుడు సుజన్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని, అసభ్యంగా ప్రవర్తించాడని, దానికి డైరెక్టర్ చలపతి కూడా సపోర్ట్ చేశాడని, ఆ సమయంలో జరిగిన ఘర్షణలో తన కారును డ్రైవ్ చేస్తున్న డైరెక్టర్ చలపతి నిడమానూరు వద్ద లారీని ఢీకొట్టాడని, తన కారు కూడా పూర్తిగా ధ్వంసమైందని, గాయాలపాలైన తనను వారు ఆస్పత్రిలో చేర్పించారని, వారిరువురిపై తగిన చర్య తీసుకోవాలని స్వాతంత్ర్య దినోత్సవం రోజున పటమట పోలీసులకు సదరు వర్ధమాన నటి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులపై అసభ్య ప్రవర్తన తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నటుడు సుజన్, దర్శకుడు చలపతిలను అరెస్టు చేసి శనివారం కోర్టుకు హాజరు పర్చగా న్యాయమూర్తి రిమాండు విధించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఓ మహిళ, వర్ధమాన నటి తనపై జరిగిన లైంగిక దాడిని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, అందునా రంగుల ప్రపంచం సినీ రంగానికి చెందిన వారిపై ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది.

బ్యాంకు రుణం పేరిట పది లక్షల రూపాయల టోకరా

సిఐడికి చిక్కిన నెల్లూరు నేరగాడు

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: బ్యాంకు నుంచి కోటి రూపాయల రుణం ఇప్పిస్తానని ఓ అమాయకుడిని నమ్మించి అతని నుంచి మూడేళ్ల వ్యవధిలో పది లక్షల రూపాయలను తెలివిగా కాజేసిన నెల్లూరు జిల్లాకు చెందిన ఓ మోసగాడిని సిఐడి సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి 2013 జనవరి నెలలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. తాను బ్యాంకు ల నుంచి రుణాలు ఇప్పించే వ్యవహారాలు చూస్తుంటానని నమ్మించి మొదటగా 20 వేల రూపాయలు తీసుకున్నాడు. దీని తరువాత మూడేళ్ల వ్యవధిలో పలు రకాల మాయమాటలతో ఈ వ్యక్తిని నమ్మించిన మోసగాడు పది లక్షల రూపాయలు తీసుకున్నాడు. ఈ క్రమంలో సదరు మోసగాడు పలు బ్యాంకుల ఖాతాలను పలు పేర్ల మీద వాడగా 13 సిం కార్డులు మార్చాడు. చివరగా అన్ని సెల్‌ఫోన్‌లు స్విచాఫ్ చేయడంతో 2015 జనవరి 31వ తేదీన బాధితుడు సిసిఎస్‌కు ఫిర్యాదు చేశాడు. దీని పై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ఈ కేసును సిఐడి సైబర్ విభాగానికి బదిలీ చేశారు. దీనిపై రెండున్నరేళ్లుగా విచారిస్తున్న సిఐడి సైబర్ విభాగం పోలీసులు చివరకు ఈ మోసం చేసింది నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన మాలెపాటి హర్షవర్ధన్ (27)గా తేల్చారు. ప్రస్తుతం తమిళనాడులోని చెన్నైలో ఓ హోటల్‌లో పనిచేస్తున్న ఇతన్ని శుక్రవారం అరెస్టు చేసి శనివారం నాడు హైదరాబాద్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాలపై ప్రజలు అ ప్రమత్తంగా వుండాలని సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ కోరారు. నిందితుడి నుంచి మోసాలు చేసేందుకు వాడిన పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఉద్యమిస్తాం

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రామకృష్ణ



ఆర్యవైశ్యుల సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు ఓంప్రకాష్

మదనపల్లె టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసేలా ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామక్రిష్ణ తెలిపారు. శనివారం చిత్తూరు జిల్లా మదనపల్లెలోని వాసవీమాత ఆలయానికి రామక్రిష్ణను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓంప్రకాష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యలతో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు మూడేళ్లుగా అనేక ఉద్యమ కార్యక్రమాలు చేశామన్నారు. త్వరలోనే కార్పొరేషన్ ఏర్పాటుకోసం రాష్ట్రవ్యాప్తంగాబందునిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తగాఏర్పడిన ఆర్యవైశ్యసంఘం సేవాకార్యక్రమాలలో రాణించాలని తెలిపారు. యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఒంప్రకాష్ గత రెండేళ్ళుగా ఆర్యవైశ్యులకు అనేక సేవాకార్యక్రమాలు చేశారన్నారు. ఇప్పుడు మదనపల్లె అధ్యక్షుడిగా ఎన్నికకావడం సంతోషం అన్నారు. మదనపల్లె ఆర్యవైశ్యుల అభివృద్ధికోసం తాను ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి, హరిప్రసాద్, పంచరత్న నవీన్, సత్య, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ మాత సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో లలితా జ్యుయెలరీ

ఆదివారం సోమాజిగూడలో ప్రారంభం

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 19, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశ అగ్రగామి జ్యువెలరీ సంస్థ లలితా జ్యువెలరీ తమ నూతన షోరూం ను హైదరాబాద్‌లో ప్రారంభించనుంది. సోమాజిగూడలో షోరూం ఆదివారం ప్రారంభించనున్నారు. లలితాజ్యువెలరీ తొలిసారిగా నగలవ్యాపారంలో నూతన ఒరవడిని తీసుకువచ్చింది. మొబైల్‌లో నగ ఫోటో, వినియోగదారులకు ఎస్టిమేట్ స్లిప్ అందిస్తుంది. అడ్వాన్స్‌గా నగల బుకింగ్ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. తొలిసారిగా బంగారం, వజ్రాభరణాలు తయారీ ధరకే వినియోగదారులకు అందించనున్నారు. లలితా జ్యువెలరీ 1983లో తమిళనాట స్థాపించారు. అక్కడ తయారీ ధరకే నగలు అందించడంలో ఎనలేని గుర్తింపు పొందింది. బంగారు నగల కొనుగోలుపై వినియోగదారులకు పూర్తిస్థాయిలో విపులంగా అవగాహన కలిగించే కార్యక్రమాలు దేశంలోనే తొలి సారిగా లలితా జ్యువెలరీ సంస్థ ప్రారంభించింది. ఈ సందర్భగా లలితా జ్యువెలరీ ఛైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు విలువను తాము అర్ధం చేసుకున్నామన్నారు. వారు చెల్లించే డబ్బుకు గరిష్ట స్థాయి బంగారాన్ని ఇవ్వాలన్నదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నగలు కొనే ముందు తాము రూపొందించామని స్వర్ణ నియమాలను వినియోగదారులు పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం లలితా జ్యువెలరీ చెన్నై, మధురై, తిరుచ్చి, పుదుచ్చేరి, కుంభకోణం, రామనాథపురం, బెంగుళూర్, కోయంబత్తూరు, తిరుపతి, విశాఖపట్నంలో ఉన్నాయి. హైదరాబాద్‌లో ఆదివారం ప్రారంభం కానుంది.

టిడిపి, వైసిపి అక్రమాలపై నేడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్

విజయవాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల్లో టిడిపి, వైసిపిల అక్రమాలపై ఆదివారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎపిసిసి నాయకులు నంద్యాల ఎన్నికల కమిషన్ అధికారికి ఫిర్యాదు చేయనున్నామని శనివారం తెలిపారు. ఉప ఎన్నికల నేపథ్యంలో టిడిపి, వైఎస్సార్సీ అక్రమాలపై నంద్యాలలో ఎన్నికల అధికారికి, హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘంకు (సీఈవో), ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)కు ఏపిసిసి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. హింసాత్మక చర్యలను వైసిపి ప్రోత్సహిస్తోందని, మరో ప్రక్క ఓటమి భయంతో టీడీపీ ప్రలోభాలకు తెరతీసిందని, ప్రభుత్వ యంత్రాంగం అంతా నంద్యాల్లో మకాం వేసిందన్నారు. విచ్చలవిడిగా డబ్బు సంచులను కుమ్మరిస్తుంటే పోలీసులు యంత్రంగం నియంత్రించలేకపోతోందన్నారు. టీడీపీకి ఓట్లు వేయకుంటే పథకాలు వర్తించవని బెదిరిస్తున్నారని ఈ అంశాలపై ఎన్నికల కమిషన్ కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఆయేషా మీరా హత్య కేసులో సిట్‌కు చుక్కెదురు

తన పరిధిలోకి రాదంటూ పిటీషన్‌ను తిరస్కరించిన న్యాయమూర్తి

విజయవాడ క్రైం, ఆగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసు పున: దర్యాప్తులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌కు చుక్కెదురైంది. ఆయేషా మీరా హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి అనుమతి కోరుతూ సిట్ అధికారి డిఐజి శ్రీకాంత్ నేతృత్వంలో విజయవాడ నాల్గవ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రభుత్వ ఛీఫ్ అడ్వకేట్ నాగ రఘు గురువారం పిటీషన్ దాఖలు చేసిన విషయం విధితమే. దీనికై శుక్రవారం ఆయన తన వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఆయేషా మీరా హత్యకేసును తిరిగి దర్యాప్తు చేయలనే అంశం తన పరిధిలోకి రాదని పిటీషన్‌ను తిరస్కరించినట్లు సమాచారం. దీంతో సిట్ దర్యాప్తుబృందం ఆయేషామీరా హత్యకేసు తిరిగి దర్యాప్తు చేయడానికిగాను వేసిన తొలి అడుగు నిష్ప్రయోజనమయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

అదిభట్లసిగలో మరో ఆణిముత్యం నుకాన్ ఏరోస్పేస్

ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్, పరిశ్రమల స్థాపనలో తెలంగాణ నం.1 అంటూ కితాబు

ఇబ్రహీంపట్నం,అగష్టు 19,ప్రభాతవార్త: అంతర్జాతీయ కంపెనీలతో ప్రసిద్దికెక్కిన అదిభట్ల సిగలో నూకాన్ఏరోస్పేస్ మరో అణిముత్యమై నిలుస్తుందని మంత్రి కెటిఅర్ అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలపరిధిలోని అదిభట్లలో నుకాన్ఏరోస్పేస్ సంస్థవిభాగాన్ని అయన లాంచనంగా ప్రారంభించారు. అంతరిక్షం, సముద్రం, భూమి సంబందిత రక్షణరంగ ఉత్పత్తులు, విడిభాగాల తయారీని ఇందులో చేపట్టనున్నారు. ఈసందర్బంగా కెటిఅర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనలో తెలంగాణరాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు.ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో ప్రపంచం దృష్టిని అకర్శించిన అదిభట్లలో నేడు నుకాన్ఏరోస్పేస్ ఏర్పాటు శుభపరిణామమన్నారు. టిసిఎస్, ఏరోస్పేస్, కాగ్నిజెంట్, డెస్కి తదితర కంపెనీలు తెలంగాణకు వన్నెతెచ్చా యంటూ అయన కితాబి చ్చారు. రక్షణ రంగానికి సంబందించిన హెలికాప్టర్, విమానాల విడిభాగాల తయారీతో ప్రపంచ విపణిలో దూసుకుపోతున్నాయని అయన అన్నారు. ఇలాంటి తరుణంలో నుకాన్ ఏరోస్పేస్ తమ సేవలను ప్రారంభించడం హర్శనీయ మన్నా రు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న టిఎస్ఐపాస్ విధానం దేశానికే అదర్శమని అయన తెలిపారు.



శనివారం అదిభట్లలో నుకాన్ ఏరోస్పేస్ సంస్థ విభాగాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కెటిఅర్

ఈవిధానంలో పరిశ్రమల నెలకొల్పాలనుకనే ఔత్సాహికులకు ఎన్నో వెసులుబాట్లు ప్రభుత్వం కల్పించిందని అయన తెలిపారు.ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా పరిశ్రమలస్థాపనకోసం దరఖాస్తు చేసుకున్న పదహారోరోజున అనుమతులను అందిస్తూ ఊతమందిస్తున్నామని అయన తెలిపారు. రాష్ట్రం కెసిఅర్‌లాంటి డైనమిక్‌లీడర్ చేతుల్లో ప్రగతిపథంలో నడుస్తోందని అయన ప్రశంసించారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని చూసి ఇన్వెస్టర్లు ఎంతో ఉత్సాహంగా ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పేందుకు ముందుకొస్తున్నారని అయన అన్నారు.నుకాన్ఏరోస్పేస్ తమ నాణ్యమైనసేవలతో ప్రజలకు చేరువకావాలని అయన అకాంక్షించారు.అనంతరం హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ నుకాన్ ఏరోస్పేస్ ఏర్పాటు అదిభట్లకు మరో కలికితురాయని అన్నారు.నాణ్యతతోకూడిన ఉత్పత్తులు, సేవలతోనే ఎంతపెద్దపరిశ్రమైనా మనగలుగుతుందని అన్నారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అయన తెలిపారు.నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచస్థాయి ప్రమాణాలను అందిపుచ్చుకోవాలని అయన సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో రక్షణమంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా.జి.సతీష్‌రెడ్డి, ఎల్‌పిఎస్‌సి(ఇస్రో) డైరెక్టర్ ఎస్ సోమనాథ్, బిడిఎల్ సిఎమ్‌డి వి.ఉదయ భాస్కర్, అర్‌సిఐ డైరెక్టర్ నారా యణమూర్తి, డిఅర్‌డిఎల్ అసోషియేట్ డైరెక్టర్ చంద్రమౌళి,నుకాన్ సంస్థ సిఎమ్‌డి హేమంత్ జలాన్‌లతోపాటు మాజీరక్షణశాఖసహాయమంత్రి పల్లంరాజు, ఎమ్మెల్యే తీగలక్రిష్ణారెడ్డి, టిఅర్ఎస్ సీనియర్‌నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి మల్లారెడ్డి,అదిభట్ల సిఐ గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు దక్కిన గౌరవం: మంత్రి పోచారం

హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త: అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017 అవార్డు సిఎం కె.చంద్రశేఖర్ రావుకు రావడం రైతులకు దక్కిన గౌరవమనిమంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతుల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు సీఎం కేసీఆర్ పట్టుదలతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనస్ఫూర్తిగా అభినంద నలు తెలుపు తున్నట్లు శనివారం హైదరాబాద్‌లో ఆయన చెప్పారు. వ్యవసాయం రంగాన్ని వృద్ధి చేయడంతోపాటు, రైతులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి విప్ల వాత్మకమైన పలు చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. కేసీఆర్‌కు ఈ అవార్డు రావడం ప్రతి పక్షాలకు చెంప పెట్టన్నారు. ప్రతిపక్షాలు ఎంత విమర్శించినా, రైతుల సంక్షేమం పట్ల ముఖ్య మంత్రికి ఉన్న గట్టి సంకల్పం ఉందనేది వెల్లడ వుతోందని మంత్రి పోచారం తెలిపారు.

కెసిఆర్ కృషికి లభించిన గౌరవం: రాజకీయ విశ్లేషకులు కల్లూరి: సిఎంకె.చంద్రశేఖర్‌రావుకు అగ్రి కల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం గొప్ప విషయమని రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్ట్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధికి కేసీఆర్ చేస్తున్న కృషికి దక్కిన గౌరవమని చెప్పారు. రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయం, రైతాంగ అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ తీసుకున్న చర్యలు హర్షించదగ్గ విషయ మని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కోటి ఎరాలకు సాగు నీటిని అందించే లక్ష్యంతో పనిచేయడం గొప్ప విషయ మన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల రీడిజైనింగ్ చేయ డం మంచి కార్యక్రమని చెప్పారు. రైతులకు ఎక రానికి 8 వేల రూపాయల చొప్పున వ్యవసాయ పెట్టుబడికి ఆర్థిక సహాయాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం రైతుల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతోందని పేర్కొన్నారు. రైతాంగానికి న్యాయం జరిగేందుకు సీఎం భూముల రీ సర్వేను చేపట్టారన్నారు.

కెసిఆర్‌కు అభినందనలు: ఎమ్మెల్సీ ప్రభాకర్
ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం హర్షణీయమని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు సీఎం కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి వ్యవసాయ రంగ, రైతుల అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. వ్యవ సాయంలో రైతులు పడే కష్టాలు ముఖ్య మంత్రికి తెలుసునని, అందుకు అనుగుణంగానే వారిని ఆర్థికంగా అదుకునేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు.

కెసిఆర్ చేస్తున్న కార్యక్రమాలకు గుర్తింపు: ఎమ్మెల్యే జలగం రాష్ట్రంలోని కోట్లాది మంది రైతుల సంక్షేమంకోసం సిఎంకేసీఆర్ అమలు చేస్తున్న కార్యక్రమాలకు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు గుర్తింపని కొత్తగూడెం శాసన సభ్యులు జలగం వెంకటరావు అన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రుణ మాఫీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు, దేశంలో ఎక్కడా లేనివిధ:గా వచ్చే ఏడాది నుండి రైతులకు ఎకరానికి 8 వేల రూపాయల పెట్టుబడి పథకం కింద ఇవ్వాలని నిర్ణయించడం చాలా గొప్ప విషయమన్నారు.

'ఎసిఎస్‌ఒలను డిసిఎస్‌ఒలుగా అప్‌గ్రేడ్ చేయాలి'

హైదరాబాద్, ఆగష్టు 19, ప్రభాతవార్త: తెలంగాణలోని 21 జిల్లాల్లో ఉన్న ఎసిఎస్‌ఓలను డిసిఎస్‌ఓలుగా అప్‌గ్రేడ్ చేయాలని, సుదీర్ఘ కాలంగా పెండిం గ్‌లో ఉన్న డిప్యూటీ తహాసీల్దార్లకు ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పౌరసరఫరాల కమిషనర్ సివి ఆనంద్‌కు విజ్ఞప్తి చేసింది. సివి ఆనంద్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పురస్కారాలు లభించిన సందర్భంగా తెలంగాణ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు ఎంబి క్రిష్ణా యాదవ్ ఆధ్వర్యంలో టీజీఓల బృందం శని వారం పౌరసరఫరాల భవన్‌లో కమిషనర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ల ప్రమోషన్లు, ఎసిఎస్‌ఓల అప్‌గ్రేడ్ చేసే అంశాలను ప్రస్తావించారు. అప్‌గ్రేడేషన్ అంశం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు ఎండి అబ్దుల్ ఖదీర్, కె.శ్రీనివాస్, వై.కృష్ణమూర్తి, నర్సింగ్‌రావు, కె.కొండల్‌రావు, కాశీ విష్ణువర్ధన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం సచివాలయంలో మహిళా హెల్ప్ లైన్-181 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం: మంత్రి తుమ్మల

మహిళా హెల్ప్‌లైన్-181 ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 19, ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం సచివాలయంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ లైన్ - 181 ను మంత్రి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసం మేమున్నామంటూ ప్రభుత్వం తరఫున ఈ హెల్ప్ లైన్ ను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ మహిళ కూడా కన్నీరు పెట్టకూడదని, మహిళలకు భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాల్లో కుటుంబం, సమాజం, పని ప్రదేశాలలో వేధింపులు, హింసకు గురి అవుతున్న మహిళలకు సహాయం అందించే విధంగా మహిళా హెల్ప్‌లైన్ పనిచేస్తుందన్నారు. ఈవ్ టీజర్ల బారి నుండి మహిళల భద్రత కోసం ఈ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఏ మారుమూల ప్రాంతం నుండైనా ఏ ఫోన్ ద్వారానైనా మహిళల సహాయం కోసం 181 కు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలియజేయాలన్నారు. ఈ హెల్ప్‌లైన్ ద్వారా 24 గంటలు, 365 రోజులు సలహా, కౌన్సిలింగ్, రక్షణ కోసం అవసరమైన సహాయ సహకారాలంది స్తామన్నారు. మహిళా హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసేందుకు ఎటువంటి వయోభేదం లేదని, కుల, మత భేదాలు లేకుండా ఎవరైనా ఫోన్ చేయవచ్చున్నారు. మహిళలు ఎటువంటి ఇబ్బందులు పడుతున్నా వారి ఇబ్బంది ఆధారంగా అవసరాన్ని బట్టి వారికి సఖీ సెంటర్లు, వైద్య, అంబులెన్స్, పోలీసు సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఆపద సమయాల్లో ఉన్నవారికి ప్రభుత్వం, ప్రభుత్వేతర నివాస గృహాల్లో తాత్కాలిక వసతి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. గృహ హింస, పనిచేసే కోట వేదింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, రవాణ కోసం హెల్ప్‌లైన్ పనిచేస్తుందన్నారు.

మహిళా హెల్ప్ లైన్ 181 ను పెద్దఎత్తున ప్రచారంలోకి తీసుకురావాలని ప్రతి మహిళ నోట్లో హెల్ప్‌లైన్ నంబరు ఉండేలా చేసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని మంత్రి సూచించారు. కష్టం వచ్చిన ప్రతి ఆడబిడ్డ వెంటనే హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి సహాయం పొందాల్సిందిగా ఆయన కోరారు. రాష్ట్రంలోని ప్రతి ఆడపడుచుకు ఇక నుంచి మహిళా హెల్ప్‌లైన్ ద్వారా కొండంత అండ లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి ట్రీట్‌మెంట్ తీసుకునే ధైర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని తుమ్మల అన్నారు. కెసిఆర్ కిట్ ద్వారా మహిళలకు లబ్ది చేకూరుతుందన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల పేరుమీదనే పించన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, 3 ఎకరాల భూమిని వారి పేర ఇవ్వడం జరుగుతందన్నారు. మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి, ఒంటరి మహిళలకు పించన్లు, కెసిఆర్ కిట్లు అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ను ఏర్పాటు చేశామని, భద్రత కోసం ఏర్పాటు చేసిన 181 హెల్ప్‌లైన్ ప్రతి శాఖకు అనుసంధానం చేయడం జరిగిందని దీని ద్వారా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి జగదీశ్వర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం పనిచేస్తోందన్నారు. హింసకు గురైన మహిళలకు తగు విధంగా సహకారం అందించడానికి వీలుగా ఆమె నివాస ప్రాంతాలలో కాని పనిచేసే చోట కాని అందుబాటులో ఉన్న సేవలు, సదుపాయాల వివరాలు హెల్ప్ లైన్ కలిగి ఉంటుందనానరు. అత్యవసర సేవల నిర్వహణలో జాతీయ స్థాయిలో అత్యంత నైపుణ్యం, అనుభవం కలిగిని జివికె-ఇ-ఎంఆర్ఐ సంస్థ సాంకేతిక సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఈ మహిళా హెల్ప్‌లైన్ ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్ర బోయి, హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, రీజనల్ ఆర్గనైజర్స్ సుశీలరెడ్డి, శరణ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాయత్‌నగర్ ప్రెషర్ కుక్కర్ పేలుడు ఘటనపై నిఘా వర్గాల ఆరా

మృతుడు పరశురాంను ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాదిగా అనుమానిస్తున్న పోలీసులు

హైదరాబాద్, ఆగష్టు 19, ప్రభాతవార్త: నగర శివార్లలోని హాయత్‌నగర్ పరిధిలో గల తొర్రూర్‌లో శనివారం ఉదయం ప్రెషర్ కుక్కర్ పేలిన ఘటనపై అనేక అను మానాలు వ్యక్తం కావడంతో దీని వెనుక వున్న నిజా నిజాలను వెలికి తీసేందుకు నిఘా వర్గాలు రంగంలో దిగాయి. ఈ ఘటనలో మరణించిన పరశురాం అలియాస్ కల్యాణ్ పాషాను ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. తొర్రూర్‌కు చెందిన ఈ యువకుడు 15 నెలల క్రితం అదే ప్రాంతానికి చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే కొంత కాలంగా పనీ పాట లేకుండా ఇంటి వద్దే ఒంటరిగా ఉండడంతో అతని భార్య పుట్టింటికి వెళ్లి పోయింది. తండ్రి ఇచ్చే డబ్బులతో జీవితం గడిపే పరశురాం కొద్ది నెలలుగా ఇంట్లో నుంచి కూడా బయటకు రావడం లేదు. కాగా శనివారం ఉదయం ఎనిమిది గంటల 15 నిమిషాల ప్రాంతంలో ఇంట్లో జరిగిన పేలుడులో పరశురాం తీవ్రంగా గాయపడి చనిపోయాడు. ఈ ఘటనపై మొదట ఎవరికీ ఎలాంటి అనుమానాలు రాకున్నా మధ్యాహ్నం తరువాత స్థానికుల నుంచి పోలీసులకు అతని గురించి కొంత సమాచారం అందడంతో ఉన్నతాధికారులు హఠాత్తుగా రాసాగారు. రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ మొదలుకుని నిఘా వర్గాల అధికారులు అనేక మంది ఘటనా స్థలాన్ని సందర్శించారు. పరశురాం ఇంట్లో మతపరమైన గ్రంథాలు లభించడం, మరికొన్ని అను మానాస్పద వస్తువులు వుండడంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. కాగా పరశురాం కొంత కాలంగా మసీదులో ప్రార్థనలకు వెళుతున్నట్లు స్థానికులు పోలీసులకు వెల్లడించారు. ఇదే సమయంలో తన పేరును కల్యాణ్ పాషాగా మారు ్చకున్నట్లు కూడా వారు తెలిపారు. పరశురాం మృతి కి ప్రెషర్ కుక్కర్ పేలుడు కారణం అయి వుండదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో కిరోసిన్ వాసన రావడం, కొన్ని పేలుడు వస్తువుల ఆనవాళ్లు వు ండడంతో పేలుడుకు మరేదైనా వస్తువు కారణం అయి వుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పరశురాం కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. కాగా పరశురాం అలియాస్ కల్యాణ్ పాషా ఐసిస్‌తో సంబంధాలు కలిగి వుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని గోల్కొండలో అరెస్టయిన కృష్ణా జిల్లా వాసి సుబ్రమణ్యం అలియాస్ ఉమర్ అనే ఐసిస్ ఉగ్రవాదికి ఇతనికి సంబంధం వుండివుండవచ్చని అనుమానిస్తున్నారు. వీ రిద్దరికి వున్న లింకులపై ఆరా తీస్తున్నారు. పరశురాం సెల్‌ఫోన్‌లోని నంబర్లను పోలీసులు పరిశీలిస్తూ ఇందులో వున్న వారి వివరాలను సేకరిస్తున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే వీలుంది.

రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించాలి: డా.కె.లక్ష్మణ్



శనివారం హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త: బీహార్ తరహాలో తెలంగాణాలో కూడా మద్యాన్ని నిషేధించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె లక్ష్మణ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ క్యాంపస్‌లో జరిగిన 'తెలంగాణపై మద్యం ప్రభావం-ప్రజల కష్టాలు' అనే అ ంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై ఆయన ప్రసంగించారు. తెలంగాణా ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో రాయితీలు కల్పిస్తున్నామని గొప్పలుచెప్పి, కల్పించిన రాయితీలనే మద్యం రూపంలో ముక్కుపిండి వసూలు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలు మద్యం నిషేదాన్ని కోరుకుంటున్నారని, ప్రభుత్వం మాత్రం దీనిద్వారా వచ్చేఆదాయాన్నే ప్రధాన ఆదాయంగా మలుచుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తుందని ఆయన విమర్శించారు. ఓ స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వే ప్రకారం ఒక హైదరాబాలోనే సుమారు 30వేల మంది 17నుండి 23 సంవత్సరాల వయస్సులోపు విద్యార్థులు కాలేజీకి పోకుండా బార్లల్లో కూర్చుంటున్నట్లు తెలిపారు. ఫైగా గోల్డెన్ అవర్స్‌అని, హ్యాప్పీ హావర్స్ అని రాయితీలు ప్రకటిస్తూ యువ తను తాగుబోతుల్నిని చేస్తుదన్నారు. కేవలం మద్యం దా ్వరానే 14వేల కోట్ల ఆదాయం వస్తుందంటే పరి స్థితిని అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వమే అర్థరాత్రి వరకు బార్లను నడిపే విధంగా అను మతులను ఇస్తుందని, తెలంగాణా ప్రభుత్వ ఏర్పడ్డాక 57పబ్బులకు అనుమతి ఇచ్చిందని అన్నారు. అడ్డ గోలుగా వైన్‌షాప్‌లకు అనుమతి లిస్తూ ప్రభుత్వమే మద్యాన్ని ప్రోత్సహించడం సరికాదన్నారు. గుడి,బడి దగ్గరలేని జనాలు వైన్స్‌ల ముందు ఉండే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మహ మ్మారిని తరిమివేయడానికి బిజెపి పక్షాన కార్యచరణ త్వరలో ప్రకటిస్థామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రొ. ఎస్.వి శేషగిరిరావు, బిజెపి నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, మరియు మేధావులు, నాయకులు పాల్గొన్నారు.



శనివారం శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో సబితారెడ్డి, సంపత్‌కుమార్

అన్ని రంగాలలో కెసిఆర్ విఫలం

❖ నిరుద్యోగులను మభ్యపెట్టెందుకే ఆషామాషీ నోటిఫికేషన్లు

❖ మంజూరు చేసిన ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేని

అసమర్ధుడు సిఎం: పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

శంషాబాద్, ఆగష్టు 19 ప్రభాతవార్త: తెలంగాణలోని అన్ని రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని గతంలో యుపిఎ ప్రభుత్వం మంజూరీ చేసిన ప్రాజెక్టులను సైతం పూర్తి చేయడంలో పూర్తి చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగౌడ్ నివాస గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ హోంమంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ ఎంపి మల్లు రవి తదితరులతో కలసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. యుపిఎ ప్రభుత్వం హయాంలో మంజూరీ చేసిన ఐటిఆర్ ప్రాజెక్టు ద్వారా రెండున్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తాయని యాభైలక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఇది మంచి ప్రాజెక్టు అని గతంలోఅనేక సార్లు ప్రకటించిన కేసిఆర్ ఆ ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోవడం లేదో సమాదానం చెప్పాలన్నారు. ఆ ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిదన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చడానికి ఏ మాత్రం చొరవ చూపడంలేదన్నారు. ఎన్నికల సమీపిస్తుండంతో నిరుద్యోగ యువతి, యువకులను మభ్యపెట్టడానికి అషామాషిగా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ జారీ చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు వరంలాంటి ఐటిఐఆర్ ప్రాజెక్టును పూర్తి చేస్తే రెండు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని కాంగ్రెస్‌కు మంచిపేరు వస్తుందనే ఈర్షతోనే దీనిని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రంగారెడ్డి జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తే కేసిఆర్ భూములను ఇతరులకు దారాదత్తం చేస్తున్నాడని ఆరోపించారు. మియాపూర్, ఘాంసిమియాగూడ భూకుంభకోణంపై సిబిఐ విచారణకు ఆదేశించి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

అవినీతికి కేరాఫ్ అడ్రస్ కేసిఆర్: కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఉత్తమ్ ఆరోపించారు. మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ, పోలీసు వాహనాల కొనుగోలు, భూముల అన్యాక్రాంతం ద్వారా వేలకోట్ల రూపాయలు ముడుపులు ముట్టాయని ఆరోపించారు. తెలంగాణ సంపద మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్తీక్‌రెడ్డి, క్యామ మల్లేష్, దాసోజు శ్రావణ్‌కుమార్, రాచమల్లసిద్ధేశ్వర్, మురళీధర్‌రెడ్డి,గుర్రం రణదీర్‌రెడ్డి, శ్రావణ్‌గౌడ్, కళ్లెం నర్సింహాగౌడ్, నందరాజ్‌గౌడ్, శంకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, సంజయ్‌యాదవ్, బండి శ్రీకాంత్‌యాదవ్, యాటకారి సిద్దేశ్వర్, నాగార్జునయాదవ్, బూరకుంట మహేష్, నజీరోద్దీన్, యాదగిరిరెడ్డి, విజయరాజ్, జగన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో జర్నలిస్టులకు 'బతుకమ్మ' పోటీలు నిర్వహించండి : ఎంపి కవిత



శనివారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఫోటో జర్నలిస్టుల రాష్ట్రస్థాయి ఫోటో ప్రదర్శన సభలో మాట్లాడుతున్న ఎంపి కవిత. చిత్రంలో అల్లం నారాయణ, తదితరులు

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగష్టు 19 ప్రభాతవార్త: మన సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఫోటోజర్నలిస్టులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పోటీలు నిర్వహించాలని తెలంగాణ ఫోటోజర్నలిస్టుల అసోసియేషన్‌కు నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత సూచించారు. ఫోటో అంటే ఒక సంభాషణ అని, రెండు మూడుపేజీలు వ్రాసే విషయాన్ని ఒక్క ఫోటో తెలియజేస్తుందన్నారు. తెలంగాణ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్, తెలంగాణ పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆవరణలో గత నాలుగురోజులుగా తెలంగాణ ఫోటో జర్నలిస్టుల రాష్ట్రస్థాయి ఫోటో ప్రదర్శన జరుగుతున్న విషయం మా పాఠకులకు విదితమే. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో ఈ ప్రదర్శనలో తెలంగాణ పండుగలు, జాతరలు, చారిత్రాత్మక కట్టడాలు, సంస్కృతి, పల్లె అందాలు, అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అద్దంపడుతూ తెలంగాణ ఫోటో జర్నలిస్టుల 390 ఫోటోగ్రఫీలలో రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వకుంట్ల కవిత, సభాధ్యక్షుడుగా తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ అల్లం నారాయణ, అసోసియేషన్ అధ్యక్షుడు జి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా ఫోటోజర్నలిస్టు అసోసియేషన్‌తో కలసి ప్రతీ గ్రామం నుండి బతుకమ్మ ఫోటోగ్రాఫర్లు తీసిన ఛాయాచిత్రాలను ఎంట్రీలుగా ఆహ్వానించి పోటీలు నిర్వహించాలని కోరారు. పోటీలోని విజేతలకు అవార్డులు ప్రదానం చేయడానికి తెలంగాణ జాగృతి సిద్ధంగా ఉందన్నారు. ముందుగా ఎంపి కవిత ఛాయాచిత్ర ప్రదర్శనను ఎంతో ఆసక్తితో తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్తలను సేకరించే రిపోర్టర్, ఫోటోలతో వార్తను తెలిపే ఫోటోగ్రాఫర్ ఒకే జర్నలిస్టు వృత్తిలోవున్నా భిన్నమైనదపి అన్నారు. రాజకీయ నాయకులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు సిమిలారిటీ ఉంటుందని, ఎప్పుడూ అప్రమత్తంగా ఉండడమే కీలకమన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని, ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమం కోసం కృషిచేస్తుందన్నారు. ఉద్యమ తీవ్రతను తమ ఫోటోల ద్వారా, వీడియోల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తూ ఉద్యమానికి ఊపందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫలాలు జర్నలిస్టులకు ప్రభుత్వం తప్పక అందజేస్తుందని, అకాడమీ ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుతుందని కవిత పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు పి.సోలోమన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎన్.గోపాల్, జి.చిన్న యాదగిరిగౌడ్ తదితర సభ్యులను అభినందించారు. అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ మిగతా జర్నలిస్టులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫోటోజర్నలిస్టులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా ఎంపికజేసిన ఎ-విభాగం బెస్ట్ న్యూస్ పిక్చర్స్‌లో 1. కంది శివప్రసాద్-ఈనాడు ఆదిలాబాద్, 2. శ్యాంకుమార్-ద హన్స్ ఇండియా, వరంగల్, 3. ఆవుల శ్రీనివాస్-ఈనాడు, హైదరాబాద్, కన్సోలేషన్స్: 1. దశరథ్ రజువా-సాక్షి, భద్రాద్రి కొత్తగూడెం, 2. ఆర్.ఆకాష్-నమస్తే తెలంగాణ, నల్గొండ, 3. సతీష్-ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్, 4. శ్రావణ్‌కుమార్-ఈనాడు, హైదరాబాద్. బి-విభాగంలో : 1. పిట్టల శ్రీధర్-ఆంధ్రజ్యోతి, జగిత్యాల, 2. వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి, వరంగల్, 3. సింగం వెంకటరమణ-ద హిందూ, నల్గొండ, కన్సోలేషన్స్: 1. రాకేష్-సాక్షి, హైదరాబాద్, 2. ఎం.శ్రీనివాస్-ద హన్స్ ఇండియా, నల్గొండ, 3. సన్నీ-నమస్తే తెలంగాణ, 4. వినయ్‌కుమార్-ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్. సి-విభాగంలో : 1. బందిగే గోపి-నమస్తే తెలంగాణ, మహబూబ్‌నగర్, 2. చెంచల లక్ష్మణ్-'వార్త', సూర్యాపేట, 3. సత్యం-ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి, కన్సోలేషన్ ్స: 1. భాస్కరచారి-సాక్షి, మహబూబ్‌నగర్, 2. సంపేట సుధాకర్-ఆంధ్రజ్యోతి, వరంగల్, 3. కుంట్ల శ్రీనివాస్-ఈనాడు, హైదరాబాద్ద్, 4. జి.ఎన్.రావు-ద హిందూ, ఖమ్మం. పై మూడు విభాగాల్లో ప్రతి విభాగానికి విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.3 వేలు, అలాగే ప్రతీ విభాగంలో కన్సోలేషన్ బహుమతులకు రూ.2వేలుతోపాటు ప్రశంసాపత్రం, మొమెంటో ప్రదానం అతిథుల చేతులమీదుగా ప్రదానం చేశారు.



చెలి కానుక

◆ గ్లాసులో వేడి ద్రవం పోసేటప్పుడు ఒక స్పూన్ వేస్తే గ్లాసు చిట్లదు. అలాగే చెక్క టేబుల్ మీద గ్లాసు పెట్టి పోసినా పగలదు.

◆ ఫ్రేమ్‌కుర్చీలుగాని, మంచాలుగాని వదులు అయితే బాగా వేడినీళ్లు పోసి ఒక గంట ఎండలో పెడితే బిగుసుకొంటాయి.

◆ బాగా బిరుసుగా ఉండే పాదాలకు నాలుగు చెంచాల పెరుగు, ఒక చెంచా వెనిగర్ కలిపి పట్టిస్తే మృదువుగా ఉంటాయి.

◆ ఒక చెంచా టమాటా, నిమ్మ, దోసరసాలు కలిపి ముఖంపైన, మెడపైన బాగా పట్టించి 15,20 నిమిషాల తర్వాత కడిగితే జిడ్డుగా ఉన్న చర్మం తేటగా అవుతుంది.

◆ అరుగుదల సరిగా లేనివారు కాగుతున్న నీటిలో అల్లంముక్కను చితక్కొట్టి వేసి ఆ నీటిని తాగుతుంటే చాలా మంచిది.

◆ జంతికలు, కారప్పూస మొదలైన కారపు పదార్థాలు పెట్టే డబ్బాలో 3 చెంచాల టేబుల్ సాల్ట్‌ను ఒక పలుచని క్లాత్‌లో మూటగట్టి అడుగున వేస్తే అవి చాలా రోజులు తాజాగా ఉంటాయి. మెత్తబడవు.

◆ ఒక ఆస్ప్రిన్ మాత్రను పొడిచేసి పూలకుండీలో ఉండే నీటిలో కలిపితే 3రోజుల వరకూ పువ్వులు నవనవలాడుతూ ఉంటాయి. ❐

నేర్పుగా మసలుకోండి

జీవితం అంటే పెద్ద మెలోడ్రామాయే మరి! అందులోనూ ఇంటి విషయాల కొచ్చేసరికి స్త్రీలందరికి ఎదురయ్యే మెలోడ్రామా ఒకటే. బయటకెళ్లి సంపాదించుకునే స్వతంత్రం ఇచ్చాం కదా ఇంకేం కావాలనే ధోరణి ఇంటాయన, ఇంటి వాళ్లది. ఆఫీసు బరువు, ఇంటి బరువు అన్నీ కలిపి తడిపి మోపెడు. అలాగని భర్తలని, ఇంటివాళ్లని మార్చేసి ఉద్ధరిద్దామంటే ఇదేమీ నవల, సినిమా కాదు, జీవితం మరి. అయితే అదే జీవితంలోని మెలోడ్రామాకు మెలోడ్రామాయే విరుగుడు. ఎలాగంటారా చదవండి మరి?

'మేమూ బయటకెళ్లి సంపాదిస్తున్నాం కదా, ఇంటి పనుల్లో కాస్త సాయం చేస్తే ఏం పోతుంది' అని ఏ భర్తనైనా కదిపి చూడండి. కొంతమంది మహానుభావుల్ని మినహాయిస్తే మిగిలిన అందరూ అదేదో తగనిమాట అయినట్టే చూస్తారు. 'నూతన తరం గృహిణి-ఆమె బాధ్యతలు' అనే అంశం మీద వారిదైన 'బాణీ'లో భార్యకి హితబోధ చేసేందుకే ప్రయత్నిస్తారు. ఎన్నో కొత్తరంగాల్లో ప్రవేశించి సరికొత్త జీవనశైలిలోకి జీవితాన్ని ఒంపుకున్న నేటి మహిళకి ఇదో కొత్త బాధ్యత. ఎంత స్పీడైన అమ్మా యిలైనా తమ అర్ధభాగంతో ఇంటిపని కాస్తయినా చేయించాలంటే ఆచరించాల్సిన మార్గాలివి. (ఇవి మేం చెబుతున్నవి కావు సుమా!) 'బద్ధకం భర్త: మగవారికి పిల్లల పెంపకం, ఇంటి బాధ్యతలు అప్పగించడం ఎలా' అనే పుస్తకంలో ఒక మగ రచయిత డాక్టర్ జోష్వా కోల్‌మాన్ చెప్పిన సలహాలు, సూచనలు ఇవి. చదివి ఆనందిస్తే సరిపోదనిపిస్తే, ఆచరించండి మరి-

మృదుమధురంగా చెప్పండి

ప్రియ సంభాషణలు ప్రియమైన భర్తల మీద బాగా పనిచేస్తాయి. అప్పటివరకు అప్రియమను కున్న పనుల్ని చేయిస్తాయి. ఎందుకంటే పురుషులు లోలోపల తాము స్త్రీల కన్నా అధికులం అను కుంటారు కాబట్టి వారికి స్త్రీలు 'ఈ పని చేయండి' అని ఆజ్ఞాపిస్తే తిక్కరేగుతుందట. ఒక ఇంట్లో అయితే అసలు వినిపించుకోరు. మరీ పోరు పెడితే బయటకి వెళ్లిపోతారు కానీ వంటింట్లోకి మాత్రం వెళ్లరు. (ఇది బహుశా వివాహిత స్త్రీలందరికీ స్వానుభవం) 'ఎందుకు చేయవు, నీకు మాత్రం బాధ్యతలేదా' అని గట్టిగా అడిగితే మొత్తం సీను రివర్సు కావచ్చు. అలాగని అంతపని చేయమని కాలరు పట్టుకుని బతిమాలే సమయం కూడా ఉండదు కాబట్టి చిన్న తిరకాసు పెట్టవచ్చు. 'ఇంటి పని చేయడం అంటే నా భార్యకి నేను చేస్తున్న మేలు' అనే భావం కలిగించగలిగితే మాత్రం ఒళ్లు వంచి పనిచేస్తారని ఆ రచయితే సలహా ఇస్తున్నారు.

చాలామంది భర్తలు వేసే ప్రశ్న ఇది. 'నేను ఆఫీసుకి వెళ్లిన దగ్గర నుంచి నువ్వు చేసేదేముంది. చుట్టుపక్కల ఇళ్లవారితో కబుర్లు చెప్పుకోవటం లేదంటే టీవి పెట్టుకుని చూడటం అంతేకదా' అంటారు. ఇది వినీవినీ విసుగొచ్చిన ఓ భార్య ఒకరోజు ఆయనగారు ఆఫీసుకెళ్లగానే దుప్పటి ముసుగుపెట్టి నిద్రపోయింది. అయ్యగారు ఆఫీస్ నుంచి వచ్చారు. పరాయి ఇంటికి వచ్చానేమోనని బయటకి పరిగెత్తబోయి ఆగి అనుమానంగా చూశాడు. ఇంకేముంది. ఇల్లంతా నేల కొంచెమైనా కనిపించకుండా పిల్లలు గిరాటు వేసిన వస్తువులు, బొమ్మలు, విడిచిన బట్టలు, కూరగాయల తొక్కలు, చెల్లాచెదురుగా దుప్పట్లు, దిండ్లు వగైరాలతో నానా గందరగోళంగా ఉంది. భార్య రూపం కూడా రోజూలా కడిగిన ముత్యంలా కాకుండా ఇల్లులాగే ఉంది.



'ఏమైంది'? అన్నాడు కంగారుగా. 'ఏమీ కాలేదు, ఏమీ చేయలేదు. అందామె తాపీగా' ఉదయం నుంచి భార్య ఏం చేస్తూ ఉంటుందో ఆయనకి అర్థమైంది.

అందుకే- ఏ ఆదివారమో అతను తీరిగ్గా ఇంట్లో ఉన్న సమయంలో మీ ఇద్దరు సిసింద్రీలను అతని మీద వదిలేసి, ఇంట్లో ఉన్న పనులను చేసే పరిస్థితి కల్పించండి. లేని బిజీని మీకు మీరు సృష్టించుకోండి. లేదా మీ భర్తతో పందెం వేయండి. 'రెండు గంటల్లో ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూ, ఓ మోపెడు బట్టలు ఇస్త్రీ చేయటం, ఇల్లు సర్దేయటం వంటివి చేయగలరా' అని. అంతే! మీ వారు రెండుచేతులు ఎత్తేసి మీకో నమస్కారం పెట్టేస్తారు.

పొగడండి

పనులు చేయించుకోవడానికి పిల్లలకు తల్లులు లంచాలు ఇవ్వటం ఇళ్లలో మామూలే. అటువంటి లంచం పొగడ్త రూపంలో భర్తకీ ఇవ్వమని డాక్టరు గారు సెలవిస్తున్నారు. 'మీ పనులు, పద్ధతులు నాకు బాగా నచ్చుతాయి. మీరు చాలా సమర్థ వంతులు' ఇలాంటి మాటలతో వారిని మురిపించి పనులు చేయించుకోవచ్చు.

నచ్చేలా చెప్పండి

మగవారికి సాధారణంగా ఇంటిపనులంటే చచ్చేంత చిరాకుగా ఉంటుంది. మేమేంటి ఈ పనులు చేయడమేంటి అనే భావం వారిలో సహ జంగానే ఉంటుంది. అయినా వారి నుంచి సహాయం పొందితీరాలి అని మీరు నిశ్చయించు కున్నారు కాబట్టి వారికి పనులు చెప్పే తీరులో చెప్పాలి. మగవారు ఏదైనా పనిని సవాలుగా తీసుకుని చేయడానికి ఇష్టపడతారు. అలాగే వారు వెనక ఎవరైనా ఉండి సతాయించడాన్ని సహించలేరు. ఇంటిపనుల్ని ఒక్కొక్కటి వారి వెంటపడి చెప్పే బదులు ఏమేం చేయాలో ఒక్కసారే చెప్పాలట. మళ్లీ మళ్లీ చెప్పే అవసరం లేకుండా అన్నింటినీ ఒకేసారి చెప్పేయాలి. పనులు ఎలా చేస్తున్నారని వారిమీద అజమాయిషీ చేయ కుండా వదిలేయాలి. భర్తలతో పని చేయించడానికి కోల్‌మాన్ మరో చిట్కా కూడా చెబుతున్నారు. మీ నుంచి వారు సరదాలు, సరసాలు ఆశిస్తుంటే ఇంటి పని నుంచి మీకు కొంత విముక్తి కావాలని అడగమంటున్నారు. వాళ్లు ఆశించినట్టుగా వారితో ఎక్కువ సమయం గడపాలంటే వంట, ఇంటి పనులనుంచి కాస్త విశ్రాంతి ఉండాలని తీయగా చెప్పిచూడమం టున్నారు ఆయన.

ఇవన్నీ పనిచేయకపోతే ఏం చేయాలి?

◆ సహాయనిరాకరణని ప్రకటించవచ్చు. దీనివల్ల పిల్లలు ఇబ్బంది పడకుండా చూసుకునే బాధ్యత మీదే.

◆ చిన్న చిన్న ఇబ్బందులకు గురిచేయవచ్చు. కూరల్లో ఉప్పుకారాలు ఎక్కువ వేయడాలు, బట్టలు ఆయన ఆశించినంత శుభ్రంగా ఉంచక పోవటం. అన్నీ అనుకూలంగా అమర్చిపెట్టక పోవటం ఇలాంటివి.

◆ ఆరోగ్యం అసలు సహకరించడంలేదని (నటనే) మంచం ఎక్కేయవచ్చు.

◆ మీరు అత్యవసరంగా తనకి దూరంగా ఉండే పరిస్థితులు కల్పించుకోండి. ఉదా. ఎవరి కైనా ఆరోగ్యం బాగోలేదని, మీ అవసరం అత్య వసరం అయ్యే పరిస్థితులు కల్పించుకోండి. ఓ వారం పాటు 'అన్ని' బరువు బాధ్యతలు ఆయనపై వేసి తప్పుకోండి. ❐

ఆలూ పాలక్ గ్రేవీ



కావలసినవి

100 గ్రా., పాలకూర (తరగాలి)
1 ఉల్లిగడ్డ (తరగాలి)
6 ఉడికించి పొట్టుతీసి చిన్న ఆలుగడ్డలు
1 చెంచా అల్లం, వెల్లుల్లి పేస్టు
3 పచ్చిమిరపకాయలు
1 చెంచా పచ్చి ధనియాల పొడి
ఉప్పు తగినంత
2 గరిటెడు నూనె

తయారు చేసే విధానం:

గిన్నెలో ఒక గరిటెడు నూనె వేసి వేడిచేసి ఉల్లిముక్కలు, పచ్చిమిరపకాయముక్కలు వేసి వేయించాలి. ఆ తరు వాత అల్లం, వెల్లుల్లి పేస్టు వేసి మరో రెండు నిమి షాలు వేయించి పాలకూర కూడా వేసి మూతపెట్టి ఉడికించాలి. ఐదు నిమిషాలు ఉడికిన తరువాత ధనియాల పొడి, ఉప్పు చేర్చి రెండు నిమిషాలు ఉంచి స్టౌమీద నుంచి దించాలి. చల్లారిన తరువాత మిక్సీలో వేసి గ్రైండ్ చెయ్యాలి. దీన్ని తిరిగి గిన్నెలోకి తీసుకుని చివరిగా ఉడికించిన ఆలుగడ్డలు పాలకూర గ్రేవీలో వేసి స్టౌమీద రెండు నిమిషాలు ఉడికించి వేడి వేడిగా అన్నంలోకి వడ్డించండి. ❐

పలకరింపుతోటే...

నవ్వినా ముఖం తిప్పుకునేవారి పట్ల అభిమానంగా ఉండాలంటే...



ప్రేమించడం అనేది వ్యక్తిత్వం. దానిని వీధి వీధంతా ప్రకటించాల్సిన అవసరం లేదు. మీరు అభిమానించడాన్ని ఎదుటివాళ్లు గుర్తించాలి అనుకుంటున్నారంటే, మీకు అనురాగ స్వరూపం సరిగా తెలియదన్నమాట. పూర్తిగా అర్థం కాలేదన్న మాట. ప్రేమ ఎదురుచూడదు. ప్రతిఫలం ఆశించదు. ఎదుటివాళ్లూ మీ ప్రేమ కలిగి ఉండాలనే నిబంధన ఏమీలేదు. వెయ్యి మందికి సేవచేసినా, ఇంట్లో ఇద్దరికే వండిపెట్టినా అదే ప్రేమని మీరు గుర్తిం చాలి. ప్రేమించగలగడం తెలివైన విషయమని మీకు తెలిసింది. ఇంకేం కావాలి. కోపం తెప్పించే పని ఎదుటివాళ్లు చేస్తే నీకంటే నేను గొప్ప మూర్ఖుణ్ణి అని నిరూపించుకునే పని మీరు చేయాలా...లేదు. ముందు ఈ ప్రపంచంలో అందరూ ప్రేమించే మనసు కలిగి ఉండనీ, చివరగా నేను మారతాను అంటూ మూర్ఖపు పట్టుదలతో ఇంకా అలాగే ఉంటారా? ఆలోచిం చండి. అప్పుడు బోధపడుతుంది. ❐

కుంభక విధానాలు

ప్రాణాయామంలో శ్వాసను ఎక్కువ సమయం బంధించి ఉంచే 'కుంభక క్రియ' చాలా ప్రధాన మైనది. యోగశాస్త్రంలో దీనిని ఎనిమిది రకాలుగా విభజించి వివరించారు.

సూర్యభేది ప్రాణాయామం



ఈ విధానం వలన ముఖ్యంగా పింగళనాడిని ప్రేరేపించడం జరుగుతుంది. అందువలన మెదడులోని శక్తిని వెలికి తీయడం సాధ్యమ వుతుంది. ప్రాణశక్తి వృద్ధి చెందుతుంది. దీని సాధన వలన శరీరానికి వేడి అధికం అవుతుంది. కాబట్టి ఈ సాధనను శీతాకాలంలోనే చేయాలి.

ముందుగా పద్మాసనంలోగానీ, సిద్ధాసనంలో గానీ కూర్చుని కళ్లు మూసుకోవాలి.

ముక్కు రంధ్రాన్ని మూసి, చుబుక భాగాన్ని ఛాతిమీదకు బాగా అదిమిపెట్టి శ్వాసను తీసుకుని, శ్వాసను కుంభించి ఉంచగలిగినంతసేపు ఉంచి, కుడిరంధ్రాన్ని మూసి, ఎడమరంధ్రంలోంచే శ్వాసను వదలాలి.

దీనివలన మానసిక ప్రశాంతత వృద్ధి చెందు తుంది. ప్రేగులకు సంబంధించిన అన్ని వ్యాధులు నివారిస్తాయి. వాతపు వ్యాధులు నయమవు తాయి. కీళ్లనొప్పులు తగ్గిపోతాయి. చర్మవ్యాధులు నివారించి, చర్మసౌందర్యం వృద్ధి చెందుతుంది. కుండలినీ శక్తి మేల్కొంటుంది. దీనిని సూర్యోదయకాలంలోనే చేయడమంచిది. ❐

మెప్పించే కానుకలు

బహుమతులు ఇవ్వడం పుచ్చుకోవటం అనేది చాలా పాత విషయమే. అన్ని ప్రాంతాల్లోనూ, అందరిలోనూ ఉన్న సంప్రదాయం ఇది. అందరికీ ఇష్టమైన విషయం కూడా. ఎదుటివారిపై మన ఇష్టాన్ని వ్యక్తం చేయడానికి ఉన్న మార్గాల్లో ఇది ఎంతో ముఖ్యమైనది. అయితే సమయం, సందర్భాన్ని బట్టి

- కానుక ఇస్తున్నపుడు మనం ఆశించే ప్రతిఫలం దానిని ఇవ్వటం ద్వారా పొందే ఆనందమే. అంతేకానీ వారి నుంచి తిరిగి పొగడ్తలో, మరింత పెద్దకానుకో వస్తుందని ఆశించవద్దు.
- కానుక అనేది చాలా సమయాల్లో మనల్ని మనం వ్యక్తం చేసుకోవటం. అప్పుడది పూర్తిగా అంతరంగిక విషయం అవుతుంది. అందుకే బహు మతులు పదిమంది సమక్షంలో అట్టహాసంగా ఇవ్వాలని లేదు. ఏకాంతంలో మీ ఇష్టాన్ని రంగరించి ఇవ్వవచ్చు.
- బహుమతి ఇవ్వటం మీకు ఇష్టం కాబట్టి, అందులో మీకు, పొందిన వారికి ఆనందం ఉంది కాబట్టి ఇవ్వండి. అంతేకాని ఏదో ఇచ్చామంటే ఇచ్చాం. ఆ సమయంలో ఇవ్వాలి కాబట్టి ఇచ్చాం అన్నట్టు ఉండకూడదు.
- కానుక ఇచ్చాక ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోవడమే మంచిది.

ఇవన్నీ కానుకలే

బహుమతులు అనగానే వందలు వేలుపోసి కొనేవే అయివుండాల్సిన పనిలేదు. అవతలి వారి మనసుకి ఆనందాన్ని ఇచ్చే అంశం ఏదైనా కానుకే అవుతుంది. అవసరమైన సమయంలో మంచి సలహాలు, ఓదార్పు ఇవ్వటం కూడా కానుకలే. అటువంటి కానుకలు కొన్ని:



- ఇలాంటి కానుకల్లో ముందుగా చెప్పుకోవాల్సినవి పసివారి నవ్వులు. అందమైన పువ్వులు. అందరికీ సమానంగా అందే కానుకలు ఇవి.
- మబ్బులు ముసురేసినట్టున్న మనసుల్లో దిగులు చీకట్లని చెదరగొట్టే కానుకలు ఆత్మీయుల చిరునవ్వులు. ఇవి ఎంతో విలువైనవి.
- ఎవరికైనా అవసర సమయంలో మంచి సలహా ఇవ్వటం చక్కని కానుక అవుతుంది. ఆ సలహాని అవతలివారు స్వీకరించకపోతే కినుక వహించకపోవటం కూడా ఒక కానుకే మరి.
- మీ స్నేహితుడు ఏదైనా ఆపదలో లేదా కష్టంలో ఉన్నపుడు ఎలాంటి మీమాంసలు లేకుండా అతను లేదా ఆమె తప్పొప్పులు ఎత్తి చూపి న్యాయనిర్ణయం చేయకుండా వెంటనే సహాయం చేయటం ఒక కానుక.
- స్నేహితుల బాధ్యతల్లో పాలు పంచుకోవటం. మరీ ముఖ్యంగా స్నేహితుని తల్లిదండ్రులు వృద్ధులైనపుడు వారికి సంబంధించిన బాధ్యతల్లో పాలుపంచుకోవటం కూడా మంచి కానుక.
- కానుక విలువ మన పర్సు బరువుని బట్టి ఉండదు. అది కచ్చితంగా మనసులోని భావాలకు ఒక ప్రతిబింబం మాత్రమే.
- ఆ కానుకతో అక్కడి మనిషిని మీ పక్కన ఉన్నట్టు అనుభూతి చెందటం, అవతలి వారికి కూడా అలా అనుభూతిని కలిగించడం.
- ఇతరులను వారు వేసుకున్న దుస్తులను బట్టి ఎలా అంచనా వేయకూడదో, వారిచ్చే కానుకలను బట్టి, వాటి విలువను బట్టి కూడా అంచనా వేయకూడదు. చిన్నపిల్లలకు, ముసలివారికి మనమిచ్చే మొదటి కానుక ప్రేమ... అను కుంటున్నారా, అంతకంటే ముఖ్యమైనది వారిపట్ల శ్రద్ధని చూపించడం. వారి పనులు చేస్తున్నపుడు, వారి మాటలు వింటున్నపుడు ఆ శ్రద్ధని చూపించాలి. పిల్లలుగానీ, పెద్దవాళ్లుగానీ ఏవైనా చెబుతున్నపుడు సాధా రణంగా చాలామంది శ్రద్ధగా వినరు. లేదా చిరాకు వ్యక్తం చేస్తుంటారు. ఇది వారిని బాగా చిన్నబుచ్చుతుంది. మనం ఎంతో విలువైనది అనుకునే సమయాన్ని వారికోసం కాస్త వినియోగించడం ఒక మంచి కానుక. ఎదుటివారి గొప్పతనాన్ని మనస్ఫూర్తిగా అభినందించడం కూడా మన మిచ్చే ఒక కానుక. ఎందుకంటే ఇది ఎదుటివారికి ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని మిగులుస్తుంది కాబట్టి. ❐

ప్రేమతో ప్రోత్సాహం

అంతర్వాణి

ఒకబ్బాయి ఇంటర్ ఫెయిల్ అయ్యాడు. దీంతో అతని తల్లిదండ్రులు 'నువ్వెందుకు పనికిరావు, చనిపోవడం మంచిది' అంటూ తింటి, ఈ ఊర్లో నుంచి వెళ్లిపోయారు. 'ఈ ఊర్లో మాకు పరువు లేదు, నువ్వు పరువు తీసివేసావు, రోడ్లపై జులాయిగా తిరిగేవారు మంచిమార్కులతో పాస్ అయితే, నువ్వేమో ఫెయిల్ అయ్యావు, ఛీ నీది ఒక బతుకేనా!' అంటూ ఈసడించుకున్నాడు. ఏంచేయాల్లో తోచని ఆ అబ్బాయి, మొదట చనిపోవాలనుకున్నాడు. కానీ ఎందుకనో మోకరించి, ప్రార్థించాడు. ఎందుకంటే వారు క్రైస్తవులు కాబట్టి. 'ప్రభువా! నేను ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నాను, నేను ఎందుకు పనికిరాను' అంటూ ఏడుస్తూ, ప్రభువు సన్నిధిలో కన్నీటిపర్యంతరం అయ్యాడు. దేవుడు ఆ అబ్బాయితో మాట్లాడాడు, 'నువ్వెందుకు చనిపోవాతావు? లేచి, చదివి, మళ్లీ పరీక్ష రాయి, పక్కఊర్లో యూత్‌మీటింగ్ జరుగుతుంది, అక్కడి వెళ్లు' అని దేవుడు చెప్పాడు. ఆ మీటింగ్‌కు వెళ్లిన ఆ అబ్బాయి, దేవుడిలో బలపడ్డాడు. పరీక్ష రాసి, పాసై, తాను చదివి, ఫెయిల్ అయిన కాలేజీలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నాడు. దేవుడి కోసం సాక్షిగా జీవిస్తున్నాడు. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు కొందరు, చదువు ఒత్తిడిని భరించలేని మరికొందరు, కుటుంబ సమస్యలు, ఇతర కారణాలతో చావుకోసం పరితపిస్తున్న వారు ఎందరో మనచుట్టూ ఉన్నారు. **'నీ కాలమునకు ముందుగా నీవేల చనిపోదువు? (ప్రసంగి 7:17)'** అని దేవుడు ప్రశ్నిస్తున్న విషయం వీరికి తెలియదు. దేవుడు మనం నాశనం అయ్యేందుకు పుట్టించలేదు. ఏ సమస్యకైనా చావు పరిష్కారం కాదు. క్షణికావేశంలో ఘోరమైన నిర్ణయాలు తీసుకుని, కన్నవారిని, అయిన వారిని కడుపుకోతకు, గుండెవేదనకు గురిచేస్తున్నారు. జీవితం పోరాటం ఆఖరి శ్వాస ఆగిపోయేంత వరకు మనం పోరాడుతూనే వుండాలి. సరే ఇలాంటివారిపై మనకున్న భారం ఏంటి? దేవుడిని అంగీకరించి, రక్షణలో కొనసాగుతున్న వారు ఎంతసేపూ తమ కష్టసుఖాలను, బాధలపైనే దృష్టిని ఉంచి, దానికోసం పోరాడుతున్నారే తప్ప, ఇతరుల క్షేమాన్ని ఆలోచించడం లేదు. ***'మీ క్షేమవిషయమై నిజముగా చింతించువాడు అతని (తిమోతి) వంటి వాడెవడును నాయొద్ద లేడు. అందరును తమ సొంత కార్యములచే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు' (ఫిలి 2:20,21).*** ఈ వాక్యం సత్యం. దేవుడి ప్రజలపట్ల, నశిస్తున్న ఆత్మలపట్ల భారంగల వారు చాలా కొద్దిమంది మాత్రమే. 'నేను, నా ఇంటివారు హ్యాపీగా వుంటేచాలు, మేం పరలోకానికి వెళ్తే చాలు, ఇబ్బందుల్లో, బాధల్లో వున్నవారి గురించి, కాస్త ప్రార్థిస్తే చాల్లే' అనుకుంటూ, తమ స్వార్థప్రయోజనాల కోసమే పరుగులు తీస్తున్నారు. దేవుడు సమస్త ప్రాణకోటిని జలప్రళయం ద్వారా అంతం చేయాలనుకున్నప్పుడు ఒక్క నీతిమంతుడైన నోవహు వల్ల మనం జీవిస్తున్నాం. నోవహు తన నీతినిబట్టి, దేవుడి ఆజ్ఞ ప్రకారం ఒక ఓడను చేసి, అందులో జంతువులు, పక్షులలో ప్రతి జాతిలో ఒక మగది, ఆడదాన్ని ఓడలో భద్రం చేసాడు. దేవుడు విస్తారమైన వర్షాన్ని కురిపించి, సమస్త జీవరాశి చనిపోయేలా చేశాడు. నోవహు, అతని భార్య, అతని ముగ్గురు కొడుకులు, ముగ్గురు కోడళ్లు మొత్తం ఎనిమిదిమంది రక్షించబడ్డారు. వీరిద్వారా మనం జీవిస్తున్నాం. ఒకవేళ నోవహు ఏవో కుటుంబ సమస్యలున్నాయని, ఆర్థిక ఇబ్బందులున్నాయని, ఏమాత్రం భారం లేకుండా, సువార్తను ప్రకటించకుండా తన స్వార్థంలో జీవించివుంటే మనం వుండేవారం కాదేమో!. నోవహు ఓడను తయారు చేస్తున్న సమయంలో అనేకులకు సువార్తను ప్రకటించాడు. దేవుడి ఉగ్రతను గురించి ఎలుగెత్తి చాటించాడు. కానీ ఎవరూ ఆయన మాటల్ని లెక్కచేయలేదు. తద్వారా మరణించారు. కానీ నోవహు నీతిని బట్టి, మనం ఉన్నాం అనేది వాస్తవం. అలాగే అపొస్తలుడైన పౌలు మనలాగే ఆలోచించి, తన సొంత వ్యాపారాన్ని చేసుకుంటూ వుండివుంటే మనకు బైబిల్‌లో 14 గ్రంధాలు వుండివుండేవి కావు. ఆధునిక సంఘ నియమాలు ఎలా వుండాలో మనకు తెలిసేవి కావు. పౌలు సువార్త కోసం తన ప్రాణాలనే ధారపోసాడు. నశిస్తున్న ఆత్మలపట్ల ఎంతో భారంతో దినదినం మరణిస్తూ, జీవించాడు. యేసుక్రీస్తు శిష్యుల్లో ప్రధాన శిష్యుడైన యోహానును చంపేందుకు రోమా అధికారుల ఎన్నోవిధాలుగా ప్రయత్నించారు. హింసించారు.

ఆ బాధల్ని తాళలేక, ఆత్మహత్య చేసుకుని వుంటే, మనకు ప్రకటన గ్రంధం లభించేది కాదేమో!. ఆయన పత్మాసుద్వీపంలో ఒంటరిగా నిరాశ, నిర్వేదంతో ఉన్న సమయంలో దేవుడివైపు చూశాడు. తద్వారా గొప్ప ప్రత్యక్షతను చూసి, తాను చూసిన వాటన్నింటిని గ్రంధంగా రాశాడు. అదే ప్రకటన గ్రంధం. ఇతరుల కోసం పరితపించే మనసు మనకు ఉండాలి. వారు దేవుడి ప్రేమను తెలుసుకుని, ఆయనను సేవించే గుంపులో చేర్చాలి. తద్వారా పరలోకపు ధన్యతలో చేర్చాలి. ఇదే దేవుడు మనకు ఇచ్చిన గొప్ప భాగ్యం, వరం. యేసుప్రభువు ఈలోకంలో జీవించిన కాలంలో ప్రజలకు సువార్తను ప్రకటించాడు. అనారోగ్యంతో బాధపడుతున్నవారిని స్వస్థపరిచాడు. ప్రజలకు మేలుచేస్తూ, చివరికి తాను ప్రేమించిన మానవుడి కోసం సిలువలో మరణించాడు. ఆ ప్రభువు కృపలో జీవిస్తున్న మనం ఇతరులను ప్రేమించాలి. వారు వ్యసనాల్లో ఉన్నా, వ్యభిచారం జీవిస్తున్నా ఇతర పాపపు మలినంలో కొట్టుమిట్టాడుతున్నా అసహ్యించుకోవడం కాదుకాని, ఆదరించి, సువార్తను బోధించాలి. ప్రేమతో వారి అవసరాల్లో చేయూతనివ్వాలి. ఇదే గొప్ప ధన్యత. చావుకోసం తపిస్తున్న వారిని ప్రేమతో క్రీస్తువైపు తిరిగి, తమ జీవితాలను చక్కదిద్దుకునేందుకు సహాయహస్తాన్ని అందించాలి. కనీసం నేటినుంచైనా నిరాశ, నిస్పృహలో జీవిస్తున్నవారికి క్రీస్తు మాటల ద్వారా ప్రేమను అందిద్దాం.

- పి.వాణీపుష్ప

వారఫలం

మేషం: కుటుంబ సభ్యులతో సౌఖ్యంగా ఉంటారు. ఉద్యోగప్రాప్తి, మృష్టాన్న భోజనం. వృత్తి యందు ధన లాభాలను పొందుతారు. దేశాంతర వాసుల గోష్ఠి. బంధువులతో చర్చించి కీలక నిర్ణయాలను తీసుకుంటారు. కొన్ని సంఘటనలు తెలుసుకుంటారు.

వృషభం: ఆరోగ్య లోపం, దూర దేశ ప్రయాణాలు చేస్తారు. శత్రువుపై విజయాలను పొందుతారు. వాహనాన్ని జాగ్రత్తగా నడపడం మంచిది. మానసిక ఆందోళనలకు అవకాశం. రుణాలు చేస్తారు. శుభవార్తలను అందుకుంటారు.

మిథునం: గృహసౌఖ్యం, వాహనయోగం, ఆరోగ్యం. సమావేశాలకుగాను ఆహ్వానాలు అందివస్తాయి. యోగా మెడిటేషన్ వంటివి అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్య పరంగా స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొనే సూచన.

కర్కాటకం: వ్యసనాలచే డబ్బువృధా, వ్యాపారంలో లాభాలు. సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి. మీ ఆలోచనలలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

సింహం: కార్యసాధన, సామాన్య ధనలాభం, సుఖం, బంధుమిత్ర కలహాలకు అవకాశం. వాస్తవాలను పరిశీలించి వాటి ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకుంటారు. కొంగ్రొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

కన్య: కుటుంబ సమస్యలకు అవకాశం. వాహనయోగం. ఉన్నత పదవులకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్ పొందుతారు. విపరీతమైన కోపం, శపథాలు జరిగిపోయిన వాటిని గుర్తు చేసుకోవడం వలన కాలహరణం.

తుల: పుత్రపుత్రిక మనోవేదనలు, శత్రువులచే హాని. రుణ సంబంధమైన విషయాల నుండి ఊపిరి పీల్చుకోగలుగుతారు. ప్రతిష్ఠ పెరుగుతుంది. అనూహ్యంగా ఒక సందర్భంలో అవమానాన్ని ఎదుర్కొంటారు.

వృశ్చికం: చంచలత్వం, జాయింటు సమస్యలు. శుభకార్యానుకూలం. అధిక శ్రమలకు అవకాశం. జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపి ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంటారు.

ధనుస్సు: వ్యాపారంలో రుణాలు హెచ్చు. కొన్నిచోట్ల ధనహానికి, ప్రమాదాలకు అవకాశం. మానసిక చంచలత్వం. దీర్ఘకాలిక ఆలోచనల కన్నా వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వలన లాభపడతారు. కుటుంబ సభ్యులతో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి.

మకరం: బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. సామాన్య ధనలాభాలు. ధననష్టాలను అనుభవిస్తారు. వ్యాపారంలో మీ ప్రతిభాపాటవాలను కనబరుస్తారు.

కుంభం: కుటుంబ సౌఖ్యాలు, వృత్తివ్యాపారాల్లో ధన లాభాలను పొందుతారు. విలాసములు, రుణాలు తీరుస్తారు. టెండర్స్, కాంట్రాక్టర్స్, వర్క్ ఆర్డర్స్ లాభదాయకంగా ఉంటాయి. వ్యసనాలకు దూరంగా ఉండటం చెప్పదగినది.

మీనం: మీ ఆలోచనలకు కార్యరూపం దాల్చుతారు. వ్యాపారంలో లాభాలు కనబడతాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవహారాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



సెప్టెంబరు 8న సరసుడు
గ్రాండ్ రిలీజ్

యంగ్ ఛార్మింగ్ హీరో శింబు, అందాల తారలు నయనతార, ఆండ్రియా, ఆదాశర్మ క్రేజీ కాంబినేషన్‌లో ప్రేమసాగరం టి.రాజేందర్ సమర్పణలో శింబు సినీ ఆర్ట్స్ అండ్ జేసన్‌రాజ్ ఫిలింస్ బేనర్స్‌పై పాండిరాజ్ దర్శకత్వంలో తమిళ్, తెలుగు భాషల్లో టి.రాజేందర్ నిర్మించిన చిత్రం సరసుడు. శింబు సోదరుడు టి.ఆర్. కురళరసన్ అందించిన ఈ చిత్రం ఆడియో సూపర్‌హిట్ అయింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం తెలుగులో సెప్టెంబరు 8న అత్యధిక థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. హీరో శింబు మాట్లాడుతూ మన్మథ, వల్లభ చిత్రాలు తెలుగులో రిలీజ్ సూపర్‌హిట్ అయిన విషయం అందరికీ తెల్సిందే. మళ్లీ కొద్దికాలం గ్యాప్ తర్వాత సరసుడు చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రం తమిళంలో రిలీజై నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. తెలుగులో కూడా మన్మథ, వల్లభ చిత్రాల కంటే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. ఈ చిత్రంలో సత్యం రాజేష్ చేసిన క్యారెక్టర్ తప్పకుండా మంచి రెస్పాన్స్ వస్తుంది అన్నారు. యూత్‌కి బాగా కనెక్ట్ అవుతుంది!! నిర్మాత టి.రాజేందర్ మాట్లాడుతూ శింబు సినీ ఆర్ట్స్ బేనర్‌లో కుర్రాడొచ్చాడు చిత్రంతో శింబుని హీరోగా లాంచ్ చేశాం. మళ్లీ అదే బేనర్‌లో సరసుడు చిత్రాన్ని తెలుగులో నిర్మించాం. తెలుగు, తమిళ్ బైలాంగ్వేజ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించాం. ఈ చిత్రానికి మాటలు, పాటలు నేనే రాశాను. మా చిన్నబ్బాయి కురల్ అరసన మ్యూజిక్ చేశాడు. నన్ను, శింబుని ఆదరించాడు. ఇప్పుడు మా అబ్బాయి కురల్ అరసన్‌ని సంగీత దర్శకుడిగా ఆదరించాడలని కోరుకుంటున్నాను. శింబు సినీ ఆర్ట్స్‌లో కుర్రాడొచ్చాడు సినిమా తర్వాత డైరెక్ట్‌గా రిలీజ్ అవుతున్న తెలుగు సినిమా ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. సెప్టెంబరు 8న గ్రాండ్‌గా రిలీజ్ అవుతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి చాలా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



హంసలదీవిలో ఘనంగా విజయోత్సవం

యంగ్ సెన్సేషన్ బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరెక్కించిన 'జయ జానకి నాయక' గతవారంవిడుదలై ఘన విజయం సొంతం చేసుకుని సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న సంగతి తెలిసిందే.. ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈచిత్రంలో రకుల్‌ప్రీత్ సింగ్, ప్రగ్యాజైస్వాల్ కథానాయికలుగా నటించగా, తమిళస్టార్ నటుడు శరత్‌కుమార్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం విజయోత్సవం వేడుకపుణ్యక్షేత్రం హంసలదీవిలో ఘనంగా నిర్వహించారు.. చిత్ర బృందంతోపాటు కృష్ణాజిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఎపి డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, నేను తీసిన ప్రతి సినిమాను ప్రేక్షకులు ఆదరించారు. నేను అందరు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేస్తాను.. అవి మీరుచూస్తారు.. ఏ ఒక్కరూ ఇబ్బందిపడకుండా గుండెలమీద చెయ్యేసుకుని నా సినిమాల్ని ప్రేక్షకులు చూడొచ్చు అన్నారు.. కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, మా జయ జానకి నాయక చిత్రానికి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. మంచి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావటానికి కష్టపడతాను అన్నారు.. నేను జీవితంలో గర్వంగా చెప్పుకునే సినిమా జయ జానకి నాయక అన్నారు.. జగపతి బాబు మాట్లాడుతూ, 30ఏళ్లుగా నన్ను ఆదరిసుత్న్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు. ఎలాంటి పాత్ర చేసిన నన్ను ఆదరించారని, అన్నారు.. అసలు హంసలదీవి అనే ప్లేస్ ఒకటి ఉందని కూడ నాకు తెలీదని, బోయపాటి మమ్మల్ని తీసుకొచ్చి షూటింగ్ చేయించారని అన్నారు.

హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ మాట్లాడుతూ, మా సినిమాను అదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతులు అన్నారు.. ఈసినిమాను ప్రేక్షకులు మళ్లీమళ్లీ చూసి మరింత విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.



హైతమ్‌లో రాశిఖన్నా సందడి

హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంటలో ఢిల్లీ బ్యూటీ రాశిఖన్నా సందడి చేశారు.. కాలేజ్‌కి సంబంధించిన కాన్వకేషన్ కమ్ ఫ్రెషర్స్‌డే సెలబ్రేషన్స్‌కు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. హైతమ్ కాలేజ్‌లో నాలుగేళ్ల ఇంజనీరింగ్ పూర్తిచేసుకున్న పట్టభద్రుల్ని రాశిఖన్నా అభినందించారు.. వారితో ఆమె స్వయంగా సెల్ఫీలు దిగారు.. అనంతరం ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు.. కాలేజ్ చైర్మన్ ప్రసాద్ ఆరుట్ల అతిథులకు స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఫ్రెషర్స్‌డే వేడుకలల్లో విద్యార్థులతో కలిసి రాశిఖన్నాచిందేశారు.. ప్రశాంత్ ఆరుట్ల, రామకృష్ణరాజు, ప్రభార్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎం.సి.ఎ డబ్బింగ్ మొదలు



డబుల్ హ్యాట్రిక్ హీరో నేచురల్ స్టార్ నాని, హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఎంసిఎ షూటింగ్ 50శాతం పూర్తయిందది. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న సినిమా ఇది. ఈ సంస్థలో ఇటీవల ఫిదాతో తెలుగువారి మనసుల్ని దోచుకున న్ సాయిపల్లవి తొలిసారి నానితో జోడీకడుతున్నారు. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున ఆనరు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్‌రాజు మాట్లాడుతూ మా బ్యానర్‌లో నాని హీోగా ఈ ఏడాది నేను లోకల్ సినిమా విడుదలై బాక్సాఫిస్ వద్ద సూపర్‌డూపర్‌హిట్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడ మా హిట్ కాంబినేషన్‌లో మరోసారి పునరావృత్తం అవుతుంది. శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొంద నున్న ఎంసిఎ చిత్రం మా బ్యానర్‌లో మరో హిట్ చిత్రంగా నిలుస్తుంది. అద్భుతమైన కథ, అన్నీ సమపాళ్లలో ఎలిమెంట్స్‌తో ఈ చిత్రంలో నానిని దర్శకుడు వేణు సరికొత్త స్టయిల్లో చూపించనునానరు. నేను లోకల్ చిత్రానికి ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా మ్యూజిక్ అందిస్తున్నాడు. సాయిపల్లవి నానికి జోడిగా నటిస్తుండగా, ప్రముఖ హీరోయిన్ భూమిక ఇందులో కీలకపాత్రలో నటిస్తుంది. తప్పకుండా సినిమా అందరినీ ఆకట్టుకోవడమే కాదు, ప్రేక్షకుల్లో మా బ్యానర్ వాల్యూను పెంచే చిత్రమవుతుందన్నారు. నాని, సాయిపల్లవి, భూమిక, విజయ్, సీనియర్ నరేష్, ఆమని తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి డైలాగ్స్: మామిడాల తిరుపతి, శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: రామాంజనేయులు, మ్యూజిక్: దేవిశ్రీప్రసాద్, సినిమాటోగ్రఫీ: సమీర్‌రెడ్డి, నిర్మాణం: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీరామ్‌వేణు,

హేయ్...పిల్లగాడ లోగో



ఓకే బంగారం సినిమాతో దుల్కర్ సల్మాన్ ఇటీవల విడుదలైన సెన్సేషనల్ హిట్ అయిన ఫిదాతో భానుమతిగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సాయిపల్లవి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తెలుగులో మహానటి సావిత్రి బయోపిక్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాను తెలుగులో లక్ష్మి చెన్నకేశవ ఫిలింస్ పతాకంపై హేయ్..పిల్లగాడ అనే పేరుతో ప్రముఖ సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ డి.వి.కృష్ణస్వామి విడుదల ఏస్తున్నారు. సమీర్ తాహిర్ దర్శకుడు. ఈ సినిమా లోగోను దర్శకుడు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం కలి. ఈ చిత్రం మలయాళం, తమిళంలో పెద్ద విజయాన్ని సాధించింది. ఈ సినిమానుతెలుగులో హే పిల్లగాడా! అనే పేరుతో విడుదల చేస్తున్నారు. తెలుగులో సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత డి.వి.కృష్ణస్వామి మాట్లాడుతూ ఓకే బంగారం దుల్కర్ సల్మాన్, ఫిదా సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం హేయ్ పిల్లగాడ ఇదొక టిసిరల్ లవ్‌స్టోరి అన్నారు. ఈ చిత్రానికి మాటలు: భాషాశ్రీ, సాహిత్యం: సురేంద్ర కృష్ణ, సంగీతం: గోపీసుందర్, సినిమాటోగ్రఫీ: గిరీష్ గంగాధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దక్షిణ్ శ్రీనివాస్, కో ప్రొడ్యూసర్: వి.చంద్రశేఖర్, నిర్మాత: డి.వి.కృష్ణస్వామి, దర్శకత్వం: సమీర్ తాహిర్.

ఒక్కడు మిగిలాడు ట్రైలర్

అజయ్ ఆండ్రస్ నూతక్కి దర్శకత్వంలో మంచు మనోజ్ హీరోగా పద్మజ ఫిలింస్ ఇండియా ప్రై.లిబ్యానర్‌పై ఒక్కడు మిగిలాడు చిత్రాన్ని ఎస్.ఎన్.రెడ్డి లక్ష్మీకాంత్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకొని ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని శనివారం థియేట్రికల్ ట్రైలర్‌ను మంచు లక్ష్మి చేత హైదరాబాద్ ప్రసాద్‌ల్యాబ్స్‌లో జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో



మంచు లక్ష్మి ప్రసన్న ట్రైలర్‌ను చాలాసార్లు చూశాను. నా తమ్ముడు మనోజ్ ఒక నటుడిగా నాకెంతో ఇన్‌స్పిరేషన్ ఇస్తుంటాడు. డైరెక్టర్ అజయ్ ఇంటెన్స్ ఉన్న వ్యక్తి. ఇలాంటి సినిమాను చేయడం కూడా ఫ్యాషనే. అలాంటి ఫ్యాషన్ ఉన్న నిర్మాతలను కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అన్నారు. దర్శకుడు అజయ్ అండ్రూస్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం మనోజ్‌తో ఏడాదిన్నరగా ట్రావెల్ అవుతున్నాను. హింస-అహింస అనే రెండు అనుభవాలు ఎదురైతే పరిస్థితులకు తగ్గట్టు ఎలా అయితే ప్రవర్తిస్తామో అదేవిధంగా ఉంటుంది మనోజ్‌గారి క్యారెక్టరైజేషన్. సినిమాలో రెండు పాత్రలను నేను చేయగలను నమ్మి నాతో సినిమా చేసిన దర్శకుడు అజయ్‌కు, నిర్మాతలకు నా కృతజ్ఞతలని హీరో మంచు మనోజ్ తెలిపారు. నిర్మాతలు ఎస్.ఎన్.రెడ్డి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆడు మగాడ్రా బుజ్జి సినిమా తరువాత చేస్తున్న చిత్రం ఇది. ఈ సినిమా కోసం మనోజ్‌గారు బరువు తగ్గడం పెరగడం లాంటివి చసి చాలా కష్టపడ్డారు. కొత్త కథ అందులోనూ డిఫరెంట్ చిత్రం కనుకే ఈ చిత్రాన్ని చేయడానికి ముందుకొచ్చాం. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక 2రికీ, ముఖ్యంగా టెక్నీషియన్స్‌కు మంచి పేరొస్తుంది అని తెలిపారు. మ్యూజిక్ డైరెక్టర్ శివ నందిగామ మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చింది. సినిమాకు చాలా మంచి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కుదిరింది అన్నారు. మంచు మనోజ్, అనీషా ఆంబ్రోస్, మిలింద గునాజీ, పోసాని, సుహాసిని, సూర్య, బెనర్జీ, జెన్నిఫర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ: పి.ఎస్.వర్మ, సినిమాటోగ్రాఫర్: వి.కోదండ రామరాజు, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, స్క్రీన్‌ప్లే: గోపీమోహన్, సంగీతం: శివ నందిగామ, నిర్మాత: ఎస్.ఎన్.రెడ్డి-లక్ష్మీకాంత్, దర్శకత్వం: అజయ్ ఆండ్రూస్ నూతక్కి.

రిలీజ్‌కు దేవి రెడీ



ప్రముఖ నటి నదియా ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం తిరుక్కువ రాధకాది. తమిళ్లంఓ పదిహేను కోట్ల రూపాయలను వసూలు చేసిన ఈ సినిమా ను వైనవి సమర్పణలో సువర్ణ పిక్చర్స్ బేనర్‌పై తెలుగులో దేవి పేరుతో విడుదల చేస్తున్నారు. సువర్ణ నిర్మాత. డి.తులసిదాస్ దర్శకుడు. పగ, ప్రతీకార నేపథ్యంలో హారర్ జోనర్‌లో ఈ సిఇమా రూపొందింది. ఈ సినిమా ప్రస్తుతం తెలుగులో అనువాద కార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. దృశ్యం తర్వాత నదియా పోలీస్ పాత్రలో నటించిన చిత్రమిది. ఈ సినిమాలో నదియా పాత్రకు చాలా అద్భుతంగా ఉంటుంది. దర్శకుడు తులసీదాస్‌గారు సినిమాను ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మా సువర్ణ తెలిపారు. నదియా, కోవై సరళ, ఇనియా, ఆర్తి, సంగీత, అర్చన తదితరులు నటించిన ఈ చిత్రానికి కథశ మనోజ్ ఆర్, సంగీతం: ఎం.జి.శ్రీకుమార్, ఎడిటర్: కె.శ్రీనివాస్, సినిమాటోగ్రఫి: సంజీవ్ శంకర్, నిర్మాత: సువర్ణ, దర్శకత్వం: తులసీదాస్.



ఇన్ స్టాగ్రామ్ ఫోటో
-తేజస్వి

భారత్‌లో కార్పొరేట్ వివాదాలు మామూలే..!

టాటా నుంచి ఇన్ఫీ వరకూ అదే తీరు..

న్యూఢిల్లీ, ఆగస్టు 19: భారత్‌లో కార్పొరేట్‌రంగంలో పలు వివాదాలు ఎల్లవేళలా జరుగుతూనే ఉన్నాయి. వ్యవస్థాపకులు, యాజమాన్యంలో ఉన్న కంపెనీలు, వృత్తిపరమైన సిఇఒలు, డైరెక్టర్ల బోర్డులమధ్య ఈ వివాదాలు నలుగుతూనే ఉన్నాయి. ఇన్‌గవర్న్ డైరెక్టర్ శ్రీరామ్ సుబ్రహ్మణియన్ ఇదే అభిప్రాయం వ్యక్తంచేశారు. గత ఏడాది సైరస్‌మిస్త్రీ, రతన్ టాటాలమధ్య నెలకొన్న ఆధిపత్య పోరు భారత్‌కార్పొరేట్‌రంగానికి చిరపరిచితమే. టాటాగ్రూప్ టాప్ బాస్‌గా మిస్త్రీని నవంబరులో ఉద్వాసన పలికిన తర్వాత న్యాయపరమైన, కంపెనీ లాబోర్డు ట్రిబ్యునళ్ల చుట్టూ తిరిగింది. కొందరు డైరెక్టర్ల మద్దతు,మరికొందరి వ్యతిరేకతల మధ్య మిస్త్రీకి పదవీగండం తప్పలేదు. టాటా కుటుంబ వారసుడు రతన్‌టాటాకు మళ్లీ తాత్కాలిక బాధ్యతలు అప్పగించిన తర్వాత కంపెనీలో విధేయునిగా పనిచేస్తూ వచ్చిన టిసిఎస్ సిఇఒ ఎండి నటరాజన్‌చంద్రశేఖరన్‌కు బాధ్యతలు అప్పగించారు. అంతర్జాతీయంగా మైక్రోసాఫ్ట్,యాపిల్, ఐబిఎం సంస్థలు దేశీయంగా ఎల్అండ్‌టి, బ్రిటానియా, ఐసిఐసిఐ బ్యాంక్ వంటి కంపెనీలకు వృత్తిపరమైన సిఇఒలే కొనసాగుతున్నారు. ఇవన్నీ వ్యవస్థాపక ప్రమోటర్ల హయాంలో ఒక వెలుగు వెలిగిన సంస్థలే. అయితే వారంతా పక్కకు తప్పుకున్న తర్వాత ఈసంస్థలు అదే సామర్ధ్యంతో పనిచేస్తున్నాయి. అప్పటి వ్యవస్థాపక యాజమాన్యాలు తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయకపోవడం, కొత్త నాయకత్వంపై నమ్మకం ఉంచడమే. అవిలేకపోవడం వల్లనే ఇపుడు విశాల్ సిక్కా వంటి వృత్తి నిపుణులకు కష్టంగా మారింది. సిఇఒగా ఉద్యోగంలో చేరిన తర్వాత స్వేచ్ఛ ఇవ్వకపోతే ఎలా నెగ్గుకురాగలనంటూ పదేపదే విశాల్‌సిక్కా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా భావించాలి. ఇన్ఫోసిస్‌పరంగాచూస్తే సిక్కా అడుగుపెట్టినప్పటి నుంచి పాతబోర్డు సభ్యులైన నందన్‌నీలేకని, మోహన్‌దాస్‌పాయ్, క్రిస్ గోపాలకృష్ణన్ వంటివారు చేస్తున్న వ్యాఖ్యలు మనస్తాపానికి గురిచేసాయి. సిక్కా అనూహ్యంగా జీతాలు పెంచుకున్నారనే ఆరోపణ మొదటినుంచి వివాదాస్పదం అయింది. అంతర్జాతీయంగా ఐటిరంగాన్ని పరిగణనలోనికి తీసుకుంటే సహేతుకమయిన వేతనమేనని వాదనను బోర్డు వినిపించింది. కార్పొరేట్ సుపరిపాలన, పింక్‌స్లిప్స్, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఒక్కొక్కరుగా నిష్క్రమించడం, ఉద్యోగుల్లో అసంతృప్తి అనే అంశాలను పదేపదే చెప్పడం ద్వారా ప్రస్తుత బోర్డుపై అపనమ్మకాన్ని సృష్టించారు. దీనితో ఇపుడున్న బోర్డు కూడా న్యూనతా భావంతో విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి వంటి వారు కూడా పదేపదే బోర్డుపై అనుచిత వ్యాఖ్యలుచేయడం,మార్కెట్లో వినిపిస్తున్న





పుకార్లను ప్రస్తావించడం,నిజమని తెలని వ్యాఖ్యలను పదేపదే టాప్‌మేనేజ్‌మెంట్‌పై రుద్దడం కూడా సిక్కా అసహనానికి దారి తీసింది. అయితే ఇలాంటి పరిణామాలు ఈ రంగంపైనే తీవ్ర ప్రభావాన్నిచూపిస్తాయని నిపుణులు చెపుతున్నారు. అంతర్జాతీయంగా బిలిగేట్స్ తర్వాత మైక్రోసాఫ్ట్, ఐబిఎం వంటి సంస్థలు అద్భుతంగా పనితీరు చూపిస్తున్నాయి. ఒకసారి పటిష్టమైన నాయకత్వాన్ని ఎంపికచేసిన తర్వాత మళ్లీ ఆ సంస్థవైపు కన్నెత్తి చూడాల్సినఅవసరం వారికిరాలేదు. దేశీయంగా ఐసిఐసిఐ బ్యాంకును నెలకొల్పిన కెవికామత్‌ది కూడా అదేబాట. చందాకొచ్చర్ వంటి వారికి సారధ్య బాధ్యతలు ఇచ్చిన తర్వాత ప్రతి అంశంలోను, నిర్ణయంలోను వేలుపెట్టడం వల్ల విభేదాలకే ఆస్కారం ఎక్కువ. టాటాగ్రూపు బాధ్యతలుచేపట్టిన సైరస్ మిస్త్రీ పరంగా కూడా ఇదే జరిగింది. అప్పుడప్పుడే గ్రూపును అర్ధంచేసుకుని మెల్లిగాతానేం స్పష్టత వస్తున్న సమయంలో మిస్త్రీని ఇంటికి పంపించేశారు. అంతపెద్దగ్రూపు సంస్థఛైర్మన్‌ను సులువగా ఉద్వాసన పలకడం కార్పొరేట్‌ప్రపంచాన్ని విస్మయానికిగురిచేసింది. రతన్‌టాటా వంటి వారు కూడా అలాంటి నిర్ణయాలను ఎలా సమర్ధించారనే విమర్శలు వెల్లువెత్తాయి. తర్వాత జరిగినపరిణామాలు టాటాగ్రూప్‌ను చాలాకాలంపాటు ఇబ్బందిపాలుచేసాయని చెప్పకతప్పదు. కంపెనీ మనుగడ, అభివృద్ధిలో వ్యవస్థాపకుల పాత్ర అసామాన్యమేకానీ కంపెనీని ఓ ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన వ్యవస్థాపకులు వయసు మీరిన బాధ్యతలతో సతమతం కాలేక ఇతరులకు అప్పగించాల్సి వస్తుంది.ప్రస్తుతం ఇన్ఫీపరంగాచూస్తే సిక్కా ఒక్కరే బయటినుంచి వచ్చిన సిఇఒగా ఉన్నారు. సంస్థనుతమ వారసులు, వారసురాళ్లే నిర్వహించాలని భావించినపుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఉద్యోగులుసంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వృత్తినిపుణులకు అప్పగిస్తే పూర్తిస్వేచ్ఛను ఇవ్వాల్సిన అవసరముంది. లేని పక్షంలో ఇలాంటి రచ్చకెక్కే సంఘటనలకే ఆస్కారం ఎక్కువుంటుంది.

ఐసిఐసిఐ లాంబార్డ్ నుంచి 'ఇన్‌స్టాస్పెక్ట్'

ముంబయి,ఆగస్టు 19: ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్‌స్టాస్పెక్ట్ అనే కొత్త సత్వర పరిష్కార వేదికనుప్రారంభించింది. అంతేకాకుండా భారత్‌లోనే మొట్టమొదటిసారిగా వీడియో తనిఖీ ఫీచర్‌ను మోటారు బీమా క్లెయిలకు అమలుచేస్తోంది. స్పాట్‌లోనే వాహనాన్ని తనిఖీచేసి వేచిచూసే సమయాన్ని వృధా చేస్తుంది. కవరేజి, తగ్గింపులపై సహాయం పికప్ సేవలపై తోడ్పాటు, పారదర్శకత విధానం, సత్వరమే క్లెయింలను పరిష్కరించడం కోసం ఇన్‌స్టాస్పెక్ తోడ్పడుతుందని లాంబార్డ్ చెపుతోంది. దేశవ్యాప్తంగా మొత్తం 810 మంది వాహనయజమానులను సర్వేచేసిన ఐసిఐసిఐలాంబార్డ్ ఎక్కువ మంది 25-55 వయసు మధ్యలో ఉన్నవారినుంచే సమాచారం రాబట్టింది. 94శాతం మంది ఈ విధానానికి మద్దతునిచ్చారు. సర్వే సమయాన్ని వృధా కాకుండా చూడాలని పలువరు కోరారు. ఇన్‌స్టాస్పెక్ట్‌లోని ఇన్సూరేయాప్‌ను తెరిచి ఇన్‌స్టాస్పెక్ట్ ఆప్షన్‌ను క్లిక్‌చేస్తే క్లెయిమ్స్‌మేనేజర్‌కు కనెక్ట్ చేస్తుందని, తదనంతరం వీడియో వీక్షణంద్వారా కస్టమర్లకు సలహాలు సూచనలు అందుతాయని ఐసిఐసిఐలాంబార్డ్ వివరించింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి మాట్లాడుతూ కస్టమర్లకు అత్యుత్తమ సేవలందించడంలో ఐసిఐసిఐలాంబార్డ్ ఎల్లవేళలా ముందుంటుందని వెల్లడించారు. టెక్నాలజీ వినియోగంతో కస్టమర్లకు మరింత చేరువకాగలమన్నారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్డ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	136
స్కిన్‌లెస్	(Skinless)	160

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (20 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	393	Kolkata
బెంగళూరు	380	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	19 ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29680	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27800	27130
వెండి .999 (కేజి)	41933	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	27100
వెండి .999 (కేజి)	41921	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41948	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29720	29030
22 క్యారెట్లు (10గ్రా)	27840	27150
వెండి (కేజి)	41956	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29670	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27790	27120
వెండి .999 (కేజి)	41933	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41933	41072

ఇన్ఫోసిస్‌కు సిఇఒ ఎంపిక శిరోభారమే!

ముంబయి, ఆగస్టు 19: దేశంలోనిఐటిసేవల్లో రెండో అతిపెద్ద కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ నుంచి విశాల్ సిక్కా రాజీనామా పరిణామాల అనంతరం కంపెనీకి ఇపుడు కొత్తగా అత్యున్నతస్థాయి బాస్ నియామకం శిరోభారం అవుతుందని చెప్పవచ్చు. 2014 ఆగస్టు ఒకటవ తేదీనుంచి నిఫ్టీ ఐటి సూచీలో 6.3శాతంగా కొనసాగుతోంది. కంపెనీకి గత 2014 నుంచే సిఇఒలకోసం వేట ప్రారంభించింది. సవాల్‌గానేనిలిచింది. సిక్కా బయటి ప్రాంత సిఇఒగా బాధ్యతలు స్వీకరించారు. శాప్‌నుంచి అత్యున్నతస్థాయి పదవి నుంచి సిక్కా ఇన్ఫోసిస్ ఛీఫ్‌గా నియమితులయ్యారు. మూడేళ్లక్రితం కొంత సంక్లిష్టంగానే ముగిసిన సిఇఒ నియామకం ఇపుడు తాజాగా మరింత సంక్లిష్టమైన సవాల్‌నే ఇన్ఫోసిస్ బోర్డుఎదుర్కొనాల్సి ఉంటుందని నిపుణుల అంచనా. బయటి ప్రాంత సిఇఒలను ఎంపికచేసిన మూడేళ్ల తర్వాత తాజాగా మళ్లీ సిఇఒను అన్వేషించాల్సి వచ్చింది. అయితే ఈసారి బయటిప్రాంత అభ్యర్ధులకు తక్కువ అవకాశం ఉండవచ్చని సంస్థాగతంగా వినిపిస్తోంది. 2014 నాటి స్థాయి కంటే మంచి స్థాయికి తీసుకెళ్లగలిగే సిఇఒను కంపెనీ నియమించాలిస ఉంటుంది. బేసిక్ ఐటి ఔట్‌సోర్సింగ్ సేవలనుంచి మరింతగా గిట్టుబాటు ప్రాంతాలకు కంపెనీని విస్తరించాల్సి ఉంటుంది. క్లౌడ్ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలకు కంపెనీని విస్తరించాల్సి ఉంటుంది. ఇన్ఫోసిస్ షేర్‌ధరలు 2014 ఆగస్టు 1వతేదీనాటికి 22శాతంగా ఉన్నాయి. సిక్కా బాధ్యతలు స్వీకరించే నాటికి షేర్లు నిఫ్టీ ఐటిసూచీ



లో భారీ ర్యాలీ తీసాయి. ఆకాలంలోనే షేర్లు 6.3శాతంపెరిగాయి. భారత్‌లోని 150 బిలియన్ డాలర్ల ఐటిరంగం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్న తరుణంలో కొత్త సిఇఒగా తాత్కాలికంగా అయినా ప్రవీణ్‌రావు బాధ్యతలు స్వీకరించారు. బ్రెగ్జిట్ పరిణామాలు, మార్జిన్ల తగ్గుదల వంటి వాటితో ఐటిరంగం సతమతం అవుతోంది. అమెరికాలో ఐటి ఆంక్షలు, భవిష్యత్తు అనిశ్చితి, వీసా విధానాలు వంటివి ఎక్కువ ఉన్నాయి. ఇన్ఫోసిస్ ఛైర్మన్‌ఆర్.శేషసాయి విలేకరులతో మాట్లాడుతూ కంపెనీ భారీ ఎత్తున మార్పులు చేయాలని భావించడంలేదని, వ్యూహాలు, విస్తరణ, నెట్‌వర్క్ యధాతథంగా కొనసాగుతాయని, అలాగే ప్రతిభావంతులను మరింతగా ఇన్ఫీ ఆకర్షించగలదని పేర్కొన్నారు. తాత్కాలిక ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌ప్రవీణ్‌రావు, సిఎఫ్ఒ రంగనాథ్, డి.మావినకేరే, డిప్యూటీ సిఇఒ రవికుమార్‌ఎస్, మోహిత్‌జోషి వంటి వారిని కమిటీగా నియమించింది. బ్యాంకింమగ్ ఫైనాన్షియల్, బీమా సేవల రంగాలకు సంబంధించిన వారిని ఈ కమిటీలో నియమించింది. ఇన్ఫోసిస్ బోర్డు ఇప్పటికీ సిక్కాకు మద్దతునే ఇస్తోంది. జూపిటర్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి చెందిన అవినాష్ వజీరాని వంటి వారు విశ్లేషిస్తూ కంపెనీ డైరెక్టర్లు ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపేందుకు అవసరమైనకార్యాచరణ అమలు చేయలేకపోయారని పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు, వాటాదారుల విశ్వాసాన్ని చూరగొంటుందా అన్న సంశయం కూడా వజీరాని వ్యక్తం చేసారు.

కొత్త వనరులతోనే ప్రభుత్వరంగ బ్యాంకుల మనుగడ

ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్

ముంబయి, ఆగస్టు 19: ప్రభుత్వరంగ బ్యాంకులకు మరింతగామూలధన వనరులు అవసరమని రిజర్వు బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్‌పటేల్ శనివారం స్పష్టంచేవారు. రానిబాకీల సమస్యల పరిష్కారానికి, బ్యాంకుల ఆర్ధిపరిపుష్టికి ప్రభుత్వ నిధులు అవసరం అవుతాయని అన్నారు. అదనపుమూలధన వనరులు కేవలం ప్రభుత్వ వనరులే కాకుండా మార్కెట్లనుంచి నిధులు ఏకరణ, ప్రభుత్వ వాటాను విక్రయించడం వంటి విధానాలతో నిధులు సమకూర్చుకోవచ్చని వెల్లడించారు. రానిబాకీల సమస్యల పరిష్కారంలో బ్యాంకులు మరికొంత కఠిన వైఖరి అవలంభించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఎదురవుతున్న రానిబాకీల సమస్యను కాలక్రమంలో తొలగించగలమని అన్నారు. ఇందుకు ప్రధానంగా మూలధన వనరుల తోడ్పాటు ఎంతోముఖ్యమమన్నారు. నిర్దిష్ట కాలమానంలోపు ఎన్‌పిఎలను పరిష్కరించుకోవచ్చని, ఆర్ధికరంగంలో మొత్తం 9.6శాతం



రానిబాకీలున్నాయన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో స్థూల నిష్పత్తి 9.6శాతం ఉంటే సమస్యాత్మక రుణాల నిష్పత్తి 12శాతంగా ఉంది. బ్యాంకర్లు, పారిశ్రామిక వేత్తలతో ఆర్ధిక మంత్రి అరున్‌జైట్లీ హాజరైన సదస్సులో ఆర్‌బిఐ గవర్నర్ ఈ వ్యాఖ్యలుచేసారు. కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల ఆస్తిఅప్పుల పట్టీలు ఆరోగ్యకరంగా లేవని, ఎన్‌పిఎ పరిష్కారం ఎక్కువ మూలధనీకరణతోనే సాధ్యం అవుతుందన్నారు. నిర్దిష్టకాల వ్యవధిలోపు ప్రభుత్వరంగ బ్యాంకులకు అవసరమైన మూలధన వనరుల నివేదికలు ఇవ్వాలని సూచించారు. స్థూల నిరర్ధక ఆస్తుల్లో 86.5శాతం భారీ రుణగ్రస్తులు అంటే కార్పొరేట్ల పరిధిలోనే ఉన్నాయి. బహుళ అంచెల విధానంలోప్రభుత్వం, రిజర్వుబ్యాంకు సంయుక్తంగా కార్యాచరణను అమలు చేస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారు. మొత్తంగాచూస్తే బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.9లక్షల కోట్లకు పైబడి నిరర్ధక ఆస్తులు అంటే మొండిబకాయిలు పేరుకుని ఉన్నాయన్న సంగతి అందరికీ విదితమే.

డొల్లకంపెనీల సంఖ్య తక్కువేమీ కాదు

కార్పొరేట్ మంత్రిత్వశాఖపరిధిలో మరికొన్ని కంపెనీలు

ముంబయి, ఆగస్టు 19: దేశవ్యాప్తంగా 331షెల్ కంపెనీలపై సెబి క్రమశిక్షణ చర్యల వేటు వేయడంతో మార్కెట్లు సైతం ఒక్కరోజుకు కుదేలయి ఇన్వెస్టర్ల సంపదనకు నష్టం తెచ్చిన సంగతి తెలిసిందే. మొత్తంగా ఉన్న డొల్ల కంపెనీల స్థానంలో మరిన్ని ఉండవచ్చనఅనుమానాలతో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తాజాగా మరికొన్ని కంపెనీలను గుర్తించింది. వాటిని సెబీకి నివేదించి చర్యలకు పరిశీలించాలని ఆదేశించినట్లు సమాచారం. కొత్తగా మరో 16,794 కంపెనీల జాబితాను విడుదలచేసింది. రియాల్టీ, ఆర్థికసేవలు, వినోదరంగ కంపెనీలే ఎక్కువగా ఉన్నాయి. నల్లధనం ఎక్కువగా రియల్‌ఎస్టేట్ కంపెనీల రూపంలోనే చెలామణి అవుతున్నదని కొంతమంది చేసే వాదనకు ఈ కంపెనీలు మరింత బలం చేకూరుస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత పాతకరెన్సీని రియాల్టీ రంగంలోకి మార్చారనే ఆరోఫణలు ఉండటంతో వాటిపైనే ఫోకస్ పెట్టినప్రభుత్వం 700 రియల్‌ఎస్టేట్ కంపెనీల డొల్లతనాన్ని కనిపెట్టింది. తాజా శ్వేతపత్రంలో




వీటన్నింటికీ హోల్‌సేల్‌గా మరింత చెక్ ఉంటుందని తెలుస్తోంది. మొత్తం 16వేలకుపైబడినకంపెనీల్లో 400 వరకూ ఆర్ధికసేవల ముసుగులో పన్ను ఎగవేత దారులకు సహాయసహకారాలందిస్తున్నట్లు కేంద్ర నిఘా బృందాలు పసిగట్టాయి. మరో 20వరకూ ఉన్న వినోదరంగ కంపెనీలు కూడా ఇదే బాటలో నల్ల ధనాన్ని చెలామణి చేసేందుకు ఉపయోగపడుతున్నాయి. ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిందీ లేనిదీ అన్వేషించడం కూడా నిజంగా కష్టమేనని తేలింది. డొల్లకంపెనీలుగా చెపుతున్న వీటిలో ఎక్కువశాతం రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉంటాయని అంచనా. అయితే ఇదంతా అవాస్తవమని కేవలం వీటిస్థాపన ఉద్దేశ్యం బడాబాబుల నల్లధనాన్ని చెలామణిలోనికి తీసుకురావడమేనని తేలింది. బాలివుడ్‌నిర్మాతల కంపెనీలకు కొన్ని డొల్లకంపెనీలు పనిచేస్తున్నాయి. వందలాదికోట్ల రూపాయలు ఈ డొల్లకంపెనీల లావాదేవీలతో వైట్ అవుతున్నట్లు అంచనా. ఆర్ధికరంగ కంపెనీలు మరింత చురుకుగా పనిచేస్తున్నాయి.

ఎస్‌ఒటిసి ట్రావెల్స్ 'వింటర్ హాలిడే బజార్'

హైదరాబాద్, ఆగస్టు 19: నగరంలోరానున్న సెలవుల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ వాణిజ్య సంస్థ ఎస్‌ఒటిసి వింటర్, ఫెస్టివ్‌సీజన్‌ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ట్రావెల్‌టూరిజం కంపెనీ ఎస్‌ఒటిసి నగరంలో వింటర్ హాలిడే బజార్ నిర్వహిస్తోంది. ఒక్కరోజు మాత్రమే ఉన్న ఈ బజార్‌లో ట్రావెలర్లు ఉత్సాహభరితమైన ఆఫర్లు, రాయితీలు అందుకోవచ్చని వివరించింది. ప్రతి పర్యాటకుడు తాము కోరుకున్న శెలవుల గమ్యస్థానంపై అధికంగా ఆదాచేసేందుకు తగిన అవకాశాలు ఎస్‌ఒటిసి కల్పిస్తుంది. హాలీడే ప్యాకేజ్‌లలో రిటర్న్‌ఎయిర్‌ఫేర్స్, భారతీయఆహార అవకాశాలు, సైట్ సీయింగ్‌కోసం టూర్ మేనేజర్, విశ్రాంతివంటి ఆప్షన్లు ఉంటాయి. నగదుకు తగ్గ విలువలు కోరుకునే భారతీయులను లక్ష్యంగాచేసుకుని విస్తృత శ్రేణిలో వ్యక్తిగతంగా క్యూరేట్‌చేసిన ఆఫర్లు ఎస్‌ఒటిసి అందిస్తుందని ఎస్‌ఒటిసి ట్రావెల్‌ట్రేడ్ సేల్స్‌హెడ్ డానియేల్ డిసౌజావెల్లడించారు. వింటర్ హాలిడే బజార్‌ను తాజ్‌డెక్కన్‌లో ఈనెల 20వ తేదీ నిర్వహించనున్నట్లు డిసౌజా వివరించారు.

ఫ్లోరోసెంట్ బ్లూ బ్లూకలర్ రూ.50నోట్లు


ముంబయి, ఆగస్టు 19: చిల్లర కష్టాలనుంచి ప్రజలను గట్టెక్కించేందుకురిజర్వుబ్యాంకుకొత్త రూ.50 నోటును తెస్తోంది. నోట్లరద్దు తర్వాత వచ్చిన రెండువేల రూపాయలు, 500రూపాయల నోట్లతో జనం చిల్లర లభించక ఇబ్బందులు చవిచూస్తున్నారు. వీటినికట్టడిచేసేందుకు ఆర్‌బిఐ త్వరలోనే కొత్తరూ50 నోటుతో ముందుకు వస్తోంది. ఫ్లోరోసెంట్ బ్లూకలర్‌లో మహాత్మాగాంధీ సిరీస్‌తో వస్తున్న రూ.50నోటు ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్లకంటే కొంతచిన్నవిగా ఉంటాయి. వీటిపై ఒకవైపు హంపీ రథం, స్వచ్ఛ్ భారత్‌లోగో, మరోవైపు మహాత్మాగాంధీ ఫోటో, అశోకస్తంభం చిహ్నం ఉంటాయి.కొత్తనోట్లుమార్కెట్‌కు వచ్చినాపాత రూ.50



నోట్లు చెల్లుతాయని ఆర్‌బిఐ వివరించింది. గడచిన కొన్ని రోజులుగా ఆర్‌బిఐ కొత్తగా రూ.200 నోటును మార్కెట్‌కు తెస్తుందన్న ప్రచారం ఊపందుకుంటున్ననేపథ్యంలోఆర్‌బిఐ ఇంకాఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. త్వరలోనే బ్యాంకుల్లోనే అందుబాటులో ఉండేఈ రూ.50నోట్లు ఎటిఎంలనుంచి పొందేందుకు మరికొంతవ్యవధి పడుతుందని చెపుతున్నారు.

కాస్పెరస్కీ నుంచి టోటల్ సెక్యూరిటీ

ముంబయి,ఆగస్టు 19: ప్రపంచంలో అగ్రగామి సైబర్ సెక్యూరిటీబ్రాండ్ అయిన కాస్పర్‌స్కైలాబ్ తన తాజా శ్రేణి ఉత్పత్తులను ప్రకటించింది. వాటి కొనుగోలుదారులు వివిధరకాల ఉపకరణాలకు అత్యుత్తమభద్రతను అందిస్తుందని చెపుతున్నారు. ఇటలీలోని మరాన్లెలోని ఫెర్రాయ్ ఫ్యాక్టరీని సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు కాస్పరెస్కీ వివరించింది. సాఫ్ట్‌వేర్ వైరస్ కట్టడి సంస్థ కాస్పరెస్కీ యాంటివైరస్, ఇంటర్నెట్ సెక్యూరిటీ, టోటల్ సెక్యూరిటీ వంటి ఉత్పత్తులు ఈ ఆఫర్‌లో ఉంటాయి. మొత్తం ఆసియా పసిఫిక్‌ప్రాంతం నుంచి ఆరుగురు విజేతలను ఎంపికచేసి వారు



గెలుచుకునేందుకు వీలుగా మినియేచర్‌కార్, కీచెయిన్, క్యాప్ ఫ్యాషనబుల్ బ్యాగ్ వంటి ఫెర్రాయ్ యాక్సెసరీస్ అందిస్తుంది. సంస్థ దక్షిణాసియా ఎండి అల్తాఫ్ హాల్దీ మాట్లాడుతూ కస్టమర్లను మరింత సురక్షితంగా కొనసాగించలాన్న లక్ష్యంతో ఈ ఉత్పత్తులు ప్రవేశపెట్టామన్నారు. టోటల్ సెక్యూరిటీ ఫీచర్ అత్యాధునిక నియంత్రణ ఫీచర్లు అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

మందగమనం అయినా లాభాలే

గత వారం స్టాక్‌మార్కెట్లు

ముంబయి, ఆగస్టు 19: దేశీయస్టాక్ మార్కెట్లు గతవారం మెరుగైన పనితీరునే కనబరిచాయి. శుక్రవారంతో ముగిసిన వారంలో సెన్సెక్స్ 311 పాయింట్లు జంప్‌చేసి 31,525 పాయింట్ల వద్ద నిలిస్తే నిఫ్టీ 127 పాయింట్లు పెరిగి 9837వద్ద ముగించింది. గత వారం చివరిలో స్పెయిన్‌లో ఉగ్రవాదుల దాడుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్లు పతనంఅయ్యాయి. ఆ ప్రభావం దేశీయంగా కూడా మార్కెట్లపై చూపించింది. మార్కెట్లు వెనకడుగు వేసినా వారం మొత్తంగా లాభాల్లోనే ముగిసాయి. మార్కెట్లను మించుతూ బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచి 482పాయింట్లు, పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 582 పాయింట్లు అంటే దాదాపు నాలుగుశాతం పెరిగాయి. బ్లూచిప్ కంపెనీల్లో ఇన్ఫోసిస్ డీలాపడింది. సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా కారణంగా వారం మొత్తం ఇన్ఫోసిస్ 6.6శాతం పతనం అయింది. ఇతర బ్లూచిప్ కంపెనీల్లో టాటాస్టీల్, సన్‌ఫార్మా, సిప్లా, హిందూస్థాన్‌యూనిలీవర్ 4-5శాతం మధ్య ఎగిసాయి. ఇదే బాటలో కోల్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, రిల్, పవర్‌గ్రిడ్ 2-3 శాతం మధ్య బలపడ్డాయి. ఫెడ్ రిజర్వు సానుకూల వైఖరి, ఉత్తరకొరియా, అమెరికాలమధ్య ఉద్రిక్తతలు సడలడం వంటివాటితో కొంతమేర పెరిగాయని అంచనా. మెటల్స్, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ, ఆటో రంగాలు మంచి పనితీరుచూపించాయి. అమెరికా ఎఫ్‌డిఎనుంచి ఫార్మారంగానికి కొంత ఆంక్షలు ఎదురుకావడంతో కొంతమేర ఒడిదుడుకులకు లోనయ్యాయి. ట్రంప్ పరిపాలన సామర్ధ్యంపై ఆందోలనలు పెరిగాయి. ఆర్ధికసంస్కరణలు ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపుతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దేశీయంగా ఐటి మేజర్ ఇన్ఫోసిస్‌లో భారీ



స్థాయిలో నెలకొన్న పరిణామాలు కూడా కొంత భారం అయ్యాయి. విశాల్‌సిక్కా సిఇఒగా రాజీనామా చేయడం, యూరోప్‌లో ఉగ్రవాదుల దాడులు వంటివి మార్కెట్లను అప్రమత్తం చేసాయి. ఇటీవలి కాలంలో మూడునెలలుగా విదేశీ నిధుల రాక కొంతమేర తగ్గాయి. దీనివల్ల భవిష్యత్తులో కొంత ప్రభావం కనిపిస్తుందని జియోజిత్ సేవల సంస్థ వ్యూహకర్త వెల్లడించారు. ఇప్పటివరకూ మార్కెట్ల నుంచి 7628 కోట్లు వెనక్కుపోయాయి. ఎక్కువ విలువలు కట్టడం, అంచనాలకంటే తక్కువ ఆర్థికఫలితాలు వంటివి నిధులు తగ్గుదలకు దోహదంచేసాయి. 2018 ఆర్ధికఫలితాలే ముందు మార్కెట్లకు కీలకమైన సమస్యగా నిలిచాయి. ఇక రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్లు, డాలర్ చమురు ధరలు కరెన్సీ మార్కెట్ల ఆధారంగా మాత్రమే మార్కెట్లు పనిచేస్తాయని చెప్పగలమని జియోజిత్ ఆర్ధికసేవల సంస్థ వెల్లడించింది. గత వారంలో దేశీయంగా మార్కెట్లను కలవరపరిచిన అంశం ఇన్ఫోసిస్ ఒక్కటేనని చెప్పవచ్చు.

ఏవియేషన్, రక్షణరంగాల్లో కీలకం 'న్యూకాన్'

మంత్రి కెటిఆర్ చేతులమీదుగా కొత్త ఉత్పత్తికేంద్రంప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 19: విమానయానం, అంతరిక్షం, రక్షణరంగాల్లో పూర్తిస్థాయి పరిష్కారాలు అందించేందుకు న్యూకాన్ ఏరోస్పేస్ నగరంలోని ఐటిహబ్‌లో అతిపెద్ద ప్లాంట్‌ను ఏర్పాటుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కెటిరామారావు, హోంమంత్రి నాయినినరసింహారెడ్డి, ఐటిశాఖ కార్యదర్శి జయేష్‌రంజన్‌లు సంయుక్తంగా ఈ ఉత్పత్తి హబ్‌ను ప్రారంభించారు. డిఆర్‌డిఒ డైరెక్టర్, రక్షామంత్రి సలహాదారు డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ఎల్‌పిఎస్‌సి ఇస్రో డైరెక్టర్ ఎస్‌సోమనాథ్, భారత్ డైనిమక్స్ డైరెక్టర్ వి.ఉదయభాస్కర్, ఆర్‌సిఐ ఇమ్రాత్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ బిహెచ్‌విఎస్ నారాయణమూర్తి, డిఆర్‌డిఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.చంద్రమౌళి, న్యూకాన్ సిఎండి హేమంత్ జలాన్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదకేంద్రంగా ఉన్న న్యూకాన్ విమానయానరక్షణ రంగ ఉత్పత్తులపరంగాప్రతిష్టాత్మక స్థానం సాధించింది.



అంతేకాకుండా పలు కీలకప్రాజెక్టులను సంపాదించి మెగా క్లయింట్లకు పరిష్కారాలు అందిస్తోంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్, బిఇఎంఎల్, బిడిఎల్, ఇస్రో, డిఆర్‌డిఒ, బ్రహ్మోస్, రఫేల్, ఐఎఐ,యుటిసి వంటి సంస్థలు క్లయింట్లుగా ఉన్నాయి. అంతరిక్ష, రక్షణరంగాల్లో అత్యుత్తమ పనితీరు చూపే ఉత్పత్తులకు డిమాండ్ అధికంగా ఉన్నందున అదే స్థాయి మెకానిజం విడిభాగాలు కూడా అవసరం అవుతున్నాయి. డిమాండ్‌ను అందుకోడానికి విప్లవాత్మక ఫలితాలు రాబట్టేందుకు న్యూకాన్ ఎల్లవేళలా ముందుంటుందని సిఎండి జలాన్ పేర్కొన్నారు. మూడుదశాబ్దాల్లో న్యూకాన్ అసలైన గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందని, వృత్తినిబద్ధతతోపాటు ప్రపంచంలో అత్యుత్తమ సాంకేతికతను స్వీకరించడం, అత్యంత నైపుణ్యం కలిగిన సిబ్బంది ఆవిష్కరణలు ప్రోత్సహించడం నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు న్యూకాన్ ప్రయత్నించిందన్నారు. న్యూకాన్ ఉత్పత్తిశ్రేణిలో కంట్రోల్ ఆక్చ్యుయేషన్ సిస్టమ్, అనలాగ్ అండ్ డిజిటల్ కంట్రోలర్స్, రిలే యూనిట్స్, ప్రెసిషన్ మెకానికల్ అసెంబ్లీస్, కంట్రోల్ ఆక్చ్యుయేషన్, ఎలక్ట్రో హైడ్రలిక్, ఎలక్ట్రోమెకానికల్ అండ్ ఎలక్ట్రోన్యుమాటిక్ యాక్చ్యుయేటర్స్, ఇంటిగ్రేటెడ్ మిస్సైల్ ఎజెక్షన్‌వ్యవస్థ, కేబుల్‌లూమ్ అండ్ హార్నెస్ అసెంబ్లీస్ హైప్రెజర్‌న్యుమాటిక్ సిస్టమ్స్ బిఎల్‌డిసి మోటార్లు ఉన్నాయని జలాన్ వివరించారు. ఏవియేషన్, రక్షణ రంగానికి సంబంధించి హైదరాబాద్‌లోన్యూకాన్ కొత్తకేంద్రం ఏర్పాటు ముదావహమనిమంత్రికెటిఆర్ అభినందించారు.

లాట్‌మొబైల్స్ 127షోరూం ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 19: మొబైల్‌ఫోన్ల విక్రయాల్లో స్మార్ట్ రిటైల్ దిగ్గజం లాట్‌మొబైల్స్ 127వ షోరూంను విజయవాడ సూర్యారావుపేట ఏలూరురోడ్డులోప్రారంభించింది. ప్రముఖ నటి పూజా హెగ్డే ఈ షోరూంను ప్రారంభించారు. ఐదో వార్షికోత్సవానికి విజయవాడలో అతిపెద్ద తొమ్మిదవ లాట్‌షోరం ప్రారంభించడం ఎంతోసంతోషంగా ఉందని పూజా వెల్లడించింది. వార్షికోత్సవ ఆఫర్లలో భాగంగా రూ.ఐదు కోట్లవిలువైన బహుమతులను లక్కీడ్రాగా గెలుపొందవచ్చని ఈఆఫర్లు కస్టమర్లకు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని నటి పూజాహెగ్డే వెల్లడించారు. ప్రారంభోత్సవం సందర్భంగా శాంసంగ్ జె7 మొబైల్‌పై రూ.3850 విలువైన టవర్‌ఫ్యాన్, ఎల్‌జికె 10 మొబైల్‌కు రూ.3850విలువైన టవర్‌ఫ్యాన్లు లభిస్తాయి. ఐఫోన్6 -32జిబి ఫోన్ కొనుగోలుపై రూ.3వేలవరకూ డిస్కౌంట్, మైక్రోమాక్స్ క్యూ300 మొబైల్‌కొనుగోలుపై 55శాతం వరకూ డిస్కౌంట్



ఉంటుంది. మొబైల్ కొనుగోలుపై ప్రతి కస్టమరుకు రూ.4వేల వరకూ ఖచ్చితమైన బహుమతి ఉంది. ఐదోవార్షికోత్సవం సందర్భంగా మొబైల్ కొనుగోళ్లపై రూ5కోట్ల విలువైన బహుమతులు ప్రకటించింది. 5వివిధ్రా మొబైల్స్, ఐదు స్మార్ట్‌టివిలు, ఐదుఐమాక్‌లు, ఐదురేడియో వాచ్‌లు, ఐదుశాతం క్యాష్‌బ్యాక్, 55శాతం డిస్కౌంట్, రూ.5తో డౌన్‌పేమెంట్, ఫైనాన్స్ సౌకర్యంతో ఫోన్లు అందుబాటులో ఉంటాయి.

సెంట్రమ్‌గ్రూప్‌కు బీమాబ్రోకరేజి లైసెన్స్

ముంబయి,ఆగస్టు 19: దేశీయ ఆర్ధికసేవల్లో అగ్రగామిసంస్థగా నిలిచిన సెంట్రమ్‌గ్రూప్ తాజాగా ప్రత్యక్ష బీమా బ్రోకరేజి లైసెన్సును పొందింది. దీనితో సెంట్రమ్ అన్ని బీమా, కంపెనీలతో టైఅప్ చేసుకునేందుకు వీలు కలుగుతోంది. 2016లోనే సెంట్రమ్ బీమారంగంలోనికి ప్రవేశించింది. కుబేరులు, కార్పొరేట్లు, రిటైల్‌రంగాల్లో క్లయింట్లు ఉన్న కంపెనీ గత ఏడాది పదివేల పాలసీలు విక్రయించింది. సెంట్రమ్ ఇన్సూరెన్స్ హెడ్ అనిరుధ్ జైన్ మాట్లాడుతూ దేశంలో బీమా బ్రోకింగ్ వ్యాపారం వార్షిక వృద్ధిప్రాతిపదికన 27శాతం వృద్ధిచెందుతోందని అన్నారు. బీమా ప్రీమియంలద్వారా వచ్చేఐదేళ్లలో రూ.500కోట్లు సాధించే లక్ష్యంతో ఉన్నామని అన్నారు. గ్రూప్ ఇతర వ్యాపారాలుగా వెల్త్‌మేనేజ్‌మెంట్, హౌసింగ్ ఫైనాన్స్, ఫోరెక్స్ వంటి రంగాల్లో పనిచేస్తోంది.ఈఆర్ధిక సంవత్సరంలోనే కంపెనీ లక్ష పాలసీలను విక్రయిస్తుందని వివరించారు.

జిఎస్‌టి రిటర్నుల సమర్పణకు 25 దాకా గడువు

నిలిచిపోయిన వెబ్‌సైట్ పనితీరు - వ్యాపార వర్గాల్లో ఆందోళన
స్వయం మదింపు ఆధారంగా ప్రక్రియ - జిఎస్‌టిఆర్ 3బి ఫారం సమర్పిస్తే చాలు

హైదరాబాద్,ఆగస్టు 19 ప్రభాతవార్త: జిఎస్‌టిలో మొదటిసారి రిటర్నులు ఫైల్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.ఇందుకు ఆగస్టు 5 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది.జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తరువాత ఆగస్టు 20లోపు పన్ను రిటర్నులను సమర్పించేందుకు అవకాశం ఇచ్చినట్లు జిఎస్‌టి నెట్‌వర్క్ వెల్లడించింది. అయితే దానిని 25 దాకా పొడిగించారు. వ్యాపారులందరికి సులువుగా ఉండేందుకు రెండు నెలల్లో స్వయం మదింపు ఆధారంగా పన్ను రిటర్నులను చేసేందుకు వీలు కల్పించారు.జిఎస్‌టి రిటర్ను గడువు చివరి దశకు చేరుకున్న సమయంలో శనివారం జిఎస్‌టి ఫైలింగ్ వెబ్‌సైట్ పనితీరు నిలిచిపోయింది.దీంతో పలువురు వ్యాపారులు ఆందోళన చెందారు. మధ్యాహ్నం నుంచి జిఎస్‌టి సైట్ సరిగా వినియోగంలోకి రాలేకపోయింది. వ్యాపారులకు ఒక్కసారిగా కంగారు పెరిగిపోయింది. పలువురు వినియోదారులకు ఈ పరిస్థితి జిఎస్‌టి చెల్లింపులో ఆటంకం కల్పించింది. ఇదేతీరు కొనసాగితే జిఎస్‌టి రిటర్నులకు ఇబ్బంది కలుగనుంది. కాగా ప్రభుత్వం ఈ సమస్యను గమనించి మరో రెండు రోజులు జిఎస్‌టి చెల్లింపునకు గడువు పెంచాలని పలువురు వ్యాపారవేత్తలు కోరుతున్నారు.జిఎస్‌టి -38 ఫైలింగ్ ఆఖరు తేది శనివారం మధ్యాహ్నం నుంచి సైట్ సరిగా పని చేయలేదు. ఔట్ వార్డ్ సప్లైస్, ఇన్‌వార్డ్ సప్లయిస్, క్రెడిట్ అండ్ పేమెంట్‌కు అడ్డుగా మారి పోయింది. జులై, ఆగస్టు నెలలకు సంబంధించి జిఎస్‌టి పోర్టల్‌లో జిఎస్‌టిఆర్ 3బి ఫారం నింపితే సరిపోతుంది. జులైలో చేసిన వ్యాపారానికి సంబంధించి వచ్చిన ఆదాయ వివరాలను పన్ను రిటర్నుల్లో వెల్లడించాలి.వీరంతా ఆగస్టు 20లోపు ఈ పని పూర్తి చేయాలని నిబంధనలను తెలియజేస్తున్నాయి. అందుకు తగినట్లు ఏర్పాట్లలో భాగంగా ఫారం బిని సిద్ధం చేశారు.అదే విధంగా పన్ను చెల్లింపు లకు వీలుగా జిఎస్‌టి 25 బ్యాంకులతో రిటర్ను దాఖలు చేయవచ్చు.వీటిలో ఎక్కడైనా పన్ను చెల్లింపునకు అవకాశం కల్పించారు.



ఉత్పాదక పన్ను వివరాలు..
కంపెనీలు విక్రయం గావించే వస్తువులపై కేంద్ర పన్ను, రాష్ట్రపన్ను, సమీకృతపన్ను అనగా ఐజిఎస్‌టి లేదా కేంద్ర పాలిత ప్రాంత పన్ను (యూటిజిఎస్‌టి) పన్ను,ఎదురు చెల్లింపు ప్రాతిపదికన చెల్లింపు పన్ను.దిగుమతులపై విధించే సమీకృత వస్తు, సేవల పన్ను ఇందులో అంతర్భాగమే. అయితే మిశ్రమ విధింపుకింద చెల్లించిన పన్ను ఇందులో భాగమై ఉండదు. ఇన్‌పుట్‌టాక్స్ అంతే విధంగా ఉంటుంది. ఇక కంప్యూటర్‌ను తయారీ చేయాలంటే విడి భాగాలు వివిధ సంస్థలనుంచి ముడిసరుకు రూపంలో సేకరిస్తారు.అప్పుడు వివిధస్థాయిలో పన్ను చెల్లిస్తారు. మళ్లీ ప్రభుత్వానికి జిఎస్‌టి రూపంలో వస్తువు విక్రయం మీద పన్ను కట్టినపుడు ఇదివరకు చెల్లించిన పన్నులను తీసివేసి మిగిలిన పన్ను మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. దీని అమలు వాస్తవంగా ఎలా జరుగుతుందో, దానిపై అనుమానాలను తెలుసుకుందాం. ఎదురు చెల్లింపు ప్రాతిపదికన చెల్లించిన జిఎస్‌టిని ఉత్పాదక పన్నుగా పరిగణిస్తారు. ఉత్పాదక వస్తువులు, సేవలు, మూల ధన వస్తువులపై చెల్లించిన పన్ను(సిజిఎస్‌టి, ఐజి ఎస్‌టి,ఎస్‌టిఎస్‌టి) ఉత్పాదక పన్నులో భాగం అవుతాయి.మూల ధన వస్తువులపై చెల్లించిన పన్ను ఒకేసారి వాడుకునేందుకు సైతం చట్టం అనుమతిస్తుంది. ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ పరిగణన...ఒక నమోదిత వ్యక్తి తన వ్యాపార విస్తరణ లేదా అందులో భాగంగా ఉద్దేశించిన వస్తువులు లేదా రెండింటి సరఫరాపై విధించిన ఉత్పాదక పన్ను జమ(ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్) పొందడానికి అర్హత కలిగి ఉంటాడు. కానీ ఇది కొన్ని షరతులు, పరిమితులకు లోబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

ఇన్‌పుట్ టాక్స్ పొందాలంటే: ఇన్‌పుట్ ట్యాక్స్ పొందాలంటే కొన్ని షరతులను పాటించాల్సి ఉంటుంది.పన్ను రసీదు లేదా తగ్గింపు పత్రం డెబిట్ నోట్ లేదా అటువంటి నిర్దేశిత పన్ను చెల్లింపు పత్రం కలిగి ఉండాలి.అంటే ప్రతి దశలో రసీదు ఉండాలి. వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిలో ఏదైనా స్వీకరించి ఉండాలి. ప్రభుత్వానికి చేసిన సరఫరాలకు సంబంధించి విధించిన పన్నును సరఫరాదారు వాస్తవంగా చెల్లించి ఉండాలి.సెక్షన్ 39 కింద అతడు రిటర్ను సమరించి ఉండాలి. మొత్తం వస్తు సరఫరా పూర్తయిన తరువాత మాత్రమే నమోదిత వ్యక్తి ఐటిసి పొందేందుకు అర్హుడు. పన్ను చెల్లించక పోయినా కొన్నిసార్లు ప్రతిఫలం పొందగలడు, అయితే ఇందు కోసం తాను స్వీకరించిన వస్తువులకు బిల్లు జారీ అయిన తేది నుంచి 180 రోజుల్లోగా ప్రతిఫలం పాటు పన్నును అతడు చెల్లించాల్సి ఉంటుంది. ఎదురు చెల్లింపు ప్రాతిపదికన పన్ను చెల్లించేట్లయితే ఈ షరతు వర్తించదు. నమోదిత వ్యక్తి పొందిన ఐటిసి మొత్తం అతడి పన్ను చెల్లింపు బాధ్యతకు జమ కావడమే కాకుండా దానిపై వడ్డీ కూడా చెల్లించాలి ఉంటుంది. అయితే ఆ తరువాతనైనా ప్రతిఫలంతో పాటు పన్ను చెల్లిస్తే అతడు ఐటిసిని తిరిగి పొందే వీలుంది. పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి సూచన మేరకు వస్తువులను మూడవపక్షం స్వీకరించినప్పటికి వాటిని అతడే స్వీకరించినట్లు ప్రభుత్వం పరిగణలోకి తీసు కుంటుంది. అందువల్ల వస్తువులను మూడవ వ్యక్తికి చేర్చాల్సిందిగా ఆదేశించిన వ్యక్తి ఐటిసిని వినియోగించుకోగలడు. తదుపరి ఆర్థిక సంవత్సరం అక్టోబరు 20 లేదా వార్షిక రిటర్ను సమర్పణ తేదీల్లో ఏది ముందైతే అదే ఐటిసి పొందేందుకు తుది గడువు అవుతుంది.ఈ నిబంధనలోని అర్థం ఏమిటంటే సెక్షన్ 39 ప్రకారం నమోదిత వ్యక్తి తదుపరి ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు ఆఖరులోగా తన వార్షిక రిటర్ను సమర్పించాలి. కాబట్టి ఆ తరువాత అందులో మార్పులుచేసే అవకాశం లభించదు. ఒకవేళ సెప్టెంబర్‌కు ముందే రిటర్ను సమర్పించినా ఆ ప్రక్రియ పూర్తయ్యాక ఇందులో మార్పు చేర్పులను చట్టం అనుమతించదు. కాబట్టి నమోదిత వ్యక్తి ఈ నిబంధన పాటించని సందర్భంలో ఐటిసిని వినియోగించుకోలేడు. పన్ను విధించదగిన నమోదిత వ్యక్తి ఆదాయపు పన్ను చట్టం 1961 కింద తరుగుదల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ముందే మూలధన వస్తువుల విలువపై ఐటి చట్టం,1961 కింద ఆ పన్ను మిన హాయింపు పొందినట్లయతే ఐటిసి పొందడానికి అనుమతించరు.పన్ను విధించదగిన వస్తువులు లేదా సేవల సరఫరా కోసం ఉపయోగించే ముడి పదార్థంపై చెల్లించిన పన్ను జమ పొందడానికి జిఎస్‌టి చట్టం అనుమతిస్తుంది. చట్టంలో పొందుపరిచిన ఒక చిన్న జాబితాలోని కొన్ని వస్తువులు మినహా మిగిలిన అన్నింటిపైనా పన్ను జమ పొందవచ్చు. ఈ జాబితాలో ప్రధానంగా వ్యక్తిగత వినియోగ వస్తువులు, స్థిరాస్థి (యంత్రాలు, యంత్ర పరికాలు మినహా) నిర్మాణంలో వినియోగించిన ఉత్పాదకాలు, టెలికాం టవర్లు, కంపెనీల ప్రాంగణాల బయట నిర్మించిన పైపులైన్లు వంటి వాటితోపాటు పన్ను ఎగవేత బయట పడటంవల్ల చెల్లించిన పన్నులు ఉన్నాయి.

అన్నా డిఎంకె వర్గాల విలీనంపై రెండు రోజుల్లో నిర్ణయం

మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం



చెన్నై, ఆగస్టు 19, ప్రభాతవార్త : తమిళనాడులో ఏఐఎడిఎంకె గ్రూపుల విలీన ప్రక్రియ సాఫీగా సాగు తోందని ఒకట్రెండు రోజుల్లో అందరూ ఎదురుచూసే విధంగా ప్రజలు, పార్టీ శ్రేణులు సంతోషించేలా మంచి నిర్ణయం వెలువడుతుందని మాజీ ముఖ్య మంత్రి పన్నీర్ సెల్వం తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు వర్గాలమధ్య ఎటువంటి భేదాభిప్రయాలు లేవు, మేమంతా ఎంజీఆర్, అమ్మ అడుగు జాడల్లోనే పయనిస్తాం, అని పన్నీర్ సెల్వం అన్నారు. మధురైలోని తన వర్గీయులతో ఆదివారం చర్చలు జరుపనున్నారు. ఓపిఎస్ (పన్నీవర్ సెల్వం), ఈపీఎస్ (పళనిస్వామి) వర్గాలు వేర్వేరుగా చర్చలు జరిపి విలీనం విషయంలో ఏకాభిప్రా యానికి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. శుక్రవారం విలీనానికి సంబంధించి అధికారిక ప్రకటన వస్తుందని అందరూ అనుకున్నప్పటికి ఓపిఎస్ సభ్యుల కారణంగా అది కాస్త వాయిదా పడింది. అన్నా డిఎంకే వర్గాల విలీనం విషయంలో గత కొన్నిరోజులుగా వాడి వేడి చర్చలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే అమ్మ జయలలిత మృతిపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేయడంతో పాటు వేద నిలయాన్ని స్మారక మందిరంగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి పళనిస్వామి రెండు రోజుల క్రితం ప్రకటించడంతో విలీనం అడుగులు దగ్గర పడుతున్న సంకేతాలు కనిపించాయి. ముఖ్యమంత్రి పదవి నుంచి పళనిస్వామి వైదొలగాలని పన్నీర్ సెల్వం శిబిరంలోని కొందరు నేతలు కోరడంతో విలీన ప్రక్రి యకు బ్రేక్‌పడిందని తెలిసింది.ఈ నేపథ్యంలో పన్నీర్ సెల్వం శనివారం ప్రకటనచేశారు. శశికళ స్థానంలో ఆ పదవిని పన్నీర్ సెల్వంకు కట్టబెట్టాలని ఆయన వర్గీయులు కోరుతున్నారు. పళనిస్వామి, పన్నీర్ సెల్వం ఇటీవల ప్రధాని నరేంద్ర మోడితో వేరు వేరుగా జరిపిన భేటీల అనంతరం విలీన ప్రక్రియ ఊపందుకుంది.

ఎన్డీయే గూటికి జెడియు



పాట్నా, ఆగస్టు 19: ఎన్డీయే కూటమిలో జనతాదళ్ యునైటెడ్ (జెడియు) పార్టీ చేరింది. బీహార్‌లో ఇటీవలే భారతీయ జనతాపార్టీతో చేతులు కలిపిన నితీశ్‌కుమార్ జేడీయూ పార్టీ శనివారం అధికారిక ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యమైంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలో పట్నాలో శనివారం జరిగిన పార్టీ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో అధికారిక ఎన్డీయే కూటమిలో చేరాలని తీర్మానం చేసింది. దీంతో కేంద్ర మంత్రివర్గంలో జెడియు ఎంపీలకు చోటు దక్కేందుకు మార్గం సుగమమైంది. బీహార్‌లో భారతీయ జనతాపార్టీ, జేడీయూ పార్టీలు దశాబ్దాలుగా కలిసే ఉన్నాయి. అయితే 2013లో జేడీయూ, ఎన్డీయే నుంచి విడిపోయింది. ఆ తర్వాత 2015 సంవత్సరంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో చిరకాల ప్రత్యర్థి అయిన ఆర్జేడీతో పొత్తు పెట్టుకుంది. వీటికి కాంగ్రెస్ కూడా తోడై మహాకూటమిగా అవతరించాయి. ఆ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీపై మహాకూటమి ఘన విజయం సాధించింది. లాలూ ఆర్జేడీ పార్టీకే ఎక్కువ సీట్లు వచ్చినా నితీశ్‌కుమార్‌నే ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. దీంతో లాలూ తనయులు ఇద్దరికీ నితీశ్ తన మంత్రివర్గంలో చోటిచ్చారు. అయితే ఇటీవల లాలూ, ఆయన తనయులపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో నితీశ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీతో చేతులు కలిపిన నితీశ్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే మళ్లీ సీఎం పీఠాన్ని దక్కించుకున్నారు. ఈనేపథ్యంలో తాజా తీర్మానంతో నాలుగేళ్ల తర్వాత మళ్లీ చేడీయూ ఎన్డీయే గూటికి చేరింది.

యుపి ప్రభుత్వం చేసిన విషాదమిది

ప్రభుత్వ నిర్లక్ష్యమే 120 మంది మృతులకు కారణం- పూర్తిగా యుపి ప్రభుత్వ వైఫల్యం : రాహుల్‌గాంధీ
గోరఖ్‌పూర్ సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించిన రాహుల్

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేసిన విశాదం గోరఖ్‌పూర్ సంఘటన అని అఖిల భారత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ విమర్శించారు. శనివారం గోరఖ్‌పూర్‌లోని బాబా రాఘవ్ దాస్ వైద్యకళాశాల ఆసుపత్రిలో ప్రాణవాయువు (ఆక్సీ జన్) సరఫరా నిలిచిపోవడంతో ఇటీవల ఆసుపత్రిలో దాదాపు 102మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన రాహుల్‌గాంధీ సంఘటన వివరాలు తెలుసుకునేందుకు గోరఖ్‌పూర్ పర్యటించారు, ఈ సందర్భంగా ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ బాగగఢాలోని బ్రహ్మదేవ్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా వారి కుటుంబానికి భరోసా కల్పిస్తానని హామీఇవ్వడంతో పాటు మనోధైర్యాన్ని కల్పించారు. రాహుల్ శనివారం గోరఖ్‌పూర్‌లోని నాలుగు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఎలాంటి వైద్యులు, అంబులెన్స్ వాహనాలు లేకపోవడం విచారకరమని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని గోరఖ్‌పూర్ వైద్యకళాశాల ఆసుపత్రి సంఘటన స్పష్టం చేస్తుందన్నారు. ప్రధాని మేకిన్ ఇండియా అంటున్నాని, అయితే ప్రజలు ఇలాంటి



శనివారం గోరఖ్‌పూర్‌లో బాధితులను పరామర్శిస్తున్న ఎఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ

పరిస్థితులను కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. సంఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్య తీసుకోవాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. అయితే యువరాజు రాహుల్‌కు గోరఖ్‌పూర్ పిక్నిక్ స్పాట్ కాదని యుపి సిఎం ఆదిత్యనాథ్ విమర్శించడం కొసమెరుపు.

ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు

చెన్నై, ఆగస్టు 19, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ స్కాలర్‌షిప్స్ కోసం (ఆర్‌టిఎఫ్) రూ.112,99,65,000 పాలనా పరంగా మంజూరు ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి విడత ఇదివరలో మంజూరు చేసిన విషయం విదితమే. రెండో విడత ఇన్‌స్టాల్ మెంట్‌కింద ఈ నిధులు మంజూరు చేశారు. ఆర్థికంగా వెనుక బడిన తరగతులకు సంబంధించి (ఇబిసి) స్కాలర్‌షిప్స్(ఆర్‌టిఎఫ్)కు రూ.37.80 కోట్లు మంజూరు చేశారు. బిసి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం రూ.51 కోట్ల43 లక్షల 57 వేలు మంజూరు చేశారు. ఒబిసి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు, ఒబిసి అభివృద్ధి పథకాలకుగాను రెండో విడత నిధులు రూ. 6 కోట్ల ఒక లక్ష 25 వేలు మంజూరు చేశారు. ప్రభుత్వ హాస్టళ్లకు రూ.14 కోట్లు, 23 లక్షల 84 వేలు, తెలంగాణ స్టడీ సర్కి ల్‌కు రూ. 2 కోట్ల 10 లక్షలు మంజూరు చేస్తూ బిసి సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఎసిబి కోర్టులో హాజరుకు వాయిదా కోరిన యెడ్యూరప్ప



బెంగళూర్, ఆగస్టు 19: యెడ్యూరప్పపై నమోదైన అవినీతి కేసులో ఎసిబి కోర్టులో హాజరుకావడానికి మరో పది రోజులు గడువు కావాలని ఆయన కోరారు.. గృహ నిర్మాణ ప్రాజెక్టు కోసం భూమిని డీనోటిఫై చేయడంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపిస్తూ ఏసిబి యడ్యూరప్పకు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో యడ్యూరప్పకు వ్యతిరేకంగా సాక్ష్యమివ్వాలని తనపై ఏసిబి ఒత్తిడి తెచ్చిందని కర్ణాటక అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అధికారి హెచ్.బసవరాజేంద్ర శనివారం ఓ లేఖలో వివరించడం సంచలనం సృష్టించింది. ఈ లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, సిబ్బంది, పరిపాలనా సంస్కరణల శాఖలకు పంపించారు. యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శివరామ కారంత్ లే అవుట్ కోసం చట్ట విరుద్ధంగా 257ఎకరాల భూమిని డీ నోటిఫై చేస్తూ ఆదేశాలు జారీ చేశారంటూ అబద్ధం చెప్పాలని ఏసిబి అధికారులు ఒత్తిడి తెచ్చారని ఆయన ఆరోపించారు. తాను తిరస్కరించడంతో తనపై ఏసిబి కేసులో సహనిందితునిగా చేర్చుతామని ఏసిబి డిప్యూటి ఎస్‌పి జేకె ఆంథోని బెదిరించారని ఆయన ఆరోపించారు. అన్నట్లుగా ఈ కేసులో నిందితునిగా హాజరుకావాలని ఆంథోని ఫోన్ చేశారన్నారు.

పోలీస్ కమిషనరేట్ కోసం అనాథ పిల్లల బడి భూములా?

వామపక్షాలు, ప్రజాసంఘాల విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో వందేళ్ల వైభవం కలిగిన విక్టోరియా రెసిడెన్షియల్ స్కూల్‌ను పోలీస్ కమిషనరేట్ కోసం సిగ్గుచేటని వామపక్షాలతోపాటు ప్రజాసంఘాలు వ్యాఖ్యానించాయి. అనాథ పిల్లలకోసం కొనసాగుతున్న పాఠశాల భూములను పోలీసు కార్యాలయానికి కేటాయించడాన్ని వామపక్ష పార్టీలతో పాటు ప్రజాసంఘాలు తీవ్రంగా నిరసించాయి. సచివాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ కార్యదర్శి అజయ్‌మిశ్రాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ నిజాం రాజు అనాథ పిల్లల విద్యాభివృద్ధి కోసం ట్రస్టును ఏర్పాటుచేసి అభివృద్ధి చేశారన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఈ భూ ములను ఆక్రమించుకొని పోలీసులకు అప్పగించడం దురదృష్టకరమన్నారు. సిఎం కెసిఆర్ ప్రకటించిన కేజీ టు పిజి విద్యకోసం విక్టోరియా పాఠశాలలోని పది ఎకరాల భూమిలో భవనాలు నిర్మించి విద్యావ్యాప్తికి మరింత కృషిచేయాలన్నారు. దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూలాంటి అనేకమంది ఈ స్కూల్‌ను సందర్శించిన చరిత్ర ఉందన్నారు.
అనేక మంది ముఖ్యమంత్రులు ఈ అనాథ ఆశ్రమాన్ని సందర్శించి దాని తోడ్పాడుకు కృషిచేశారని తెలిపారు. కానీ సిఎం కెసిఆర్‌మాత్రం విక్టోరియా రెసిడెన్షియల్ భూములను పోలీసులపరం చేయడాన్ని మానుకోవాలన్నారు. భూములను స్వాధీనం చేసుకునే 48 జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిపిఎఫ్ అధ్యక్షుడు ఎన్.కృష్ణ, సిపిఐ నేత మల్లేపల్లి ఆదిరెడ్డి, సిపిఎంఎంఎల్ (ఎన్‌డి) హన్మేష్, విద్యాపరిరక్షణ కమిటీ నేత రవిచంద్ర, పిఒడబ్ల్యూ నాయకురాలు సంధ్య, విరసంనేత అరవింద్, మరిన్ని సంఘాల నేతలు పాల్గొన్నారు.

రద్దయిన నోట్ల చెలామణి ముఠా అరెస్టు

కోటి రూపాయల పాత నోట్లు స్వాధీనం...ఆరుగురి పట్టివేత



హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: వెయ్యి, 500 రూపాయల నోట్లు రద్దయి పది నెలలు కావస్తున్నా ఈ నోట్లను చలామణి చేసేందుకు యత్నిస్తున్న ముఠాల ఆ గడాలు కొనసాగుతూనే వున్నాయి. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఇప్పటికే అనేక ముఠాలు పట్టుబడగా తాజాగా మరో ముఠాను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఈ ముఠా నుంచి కోటి రూపాయల పాతనోట్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబా రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని పుత్లిబౌలిలో గల సంతోషి ఫిల్లింగ్ స్టేషన్ అనే పెట్రోల్ బంకు యజమాని రాజ్‌కుమార్ బగ్గాది (51) రద్దయిన నోట్ల చలామణికి కొంత కాలంగా ప్రయత్నిస్తున్నాడు. గత ఏప్రిల్ నెలలో ఇటువంటి నేరంలో అరెస్టయిన పాతబస్తీలోని తలాబ్‌కట్టకు చెందిన అహ్మద్ బిన్ అలి (30)తో రెండు నెలల క్రితం ఏర్పడ్డ పరిచయం రాజ్‌కుమార్ బగ్గాదిని రద్దయిన నోట్ల చలామణి విషయంలో ప్రేరేపించింది. ఈ క్రమంలో అహ్మద్ బిన్ అలి తనకు పరిచయం వున్న కరీంనగర్‌కు చెందిన వ్యాపారుల నుంచి కోటి రూపాయల రద్దయిన నోట్లను తెప్పించాడు. ఈ నోట్లకు గాను రాజ్‌కుమార్ బగ్గాది 12 లక్షల రూపాయల అసలు నోట్లను చెల్లించాడు. రద్దయిన నోట్లను బహదూర్‌పురాకు చెందిన మహమ్మద్ సల్మాన్ (28), శాలిబండకు చెందిన మహమ్మద్ షబ్బీర్ (43)లు కరీంనగర్ నుం చి గత జులై నెలలో తీసుకు వచ్చారు. అప్పటి నుంచి కోటి రూపాయల రద్దయిన వెయ్యి, 500 రూపాయల నోట్లు రాజ్‌కుమార్ బగ్గాది తన ఇంట్లో భద్రంగా దాచా డు. ఈ నోట్లను 30 శాతం కమీషన్‌పై మార్పిడికి రాజ్‌కుమార్ బగ్గాది, అహ్మద్ బిన్ అలిలు అప్పటి నుంచి ప్రయత్నిస్తూనే వున్నారు. ఇందులో భాగంగా వీరిద్దరితో పా టు మహమ్మద్ సలా ్మన్, మహమ్మద్ షబ్బీర్, కొత్తగా చేరిన నేరేడ్‌మెట్ వాసి మహమ్మద్ అహ్మద్ షరీఫ్ (30), పెద్ద శెట్టి రెడ్డి శేఖర్ (63)లతో కలిసి శనివారం ఉదయ ం బర్కత్‌పురాలోని ఓ ప్రాంతానికి వచ్చారు. ఆరుగురు కలిసి నోట్ల మార్పిడి కోసం వచ్చే నూతన ఏజెంట్ల కోసం ఎదురు చూస్తుండగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరివద్ద నుంచి కోటి రూపాయల పాతనోట్లతో పాటు 76 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ కోసం కాచిగూడ పోలీసులకు అప్పగించారు.

పోలీసుశాఖలో రచ్చకెక్కిన పదోన్నతుల రగడ

సుదీర్ఘ కాలంగా పదోన్నతులు రాకపోవడంతో సామూహిక సెలవులపై వెళతామంటున్న 1991 బ్యాచ్ ఎస్‌ఐలు
చీఫ్ సెక్రటరీ ఎస్‌పి సింగ్‌కు వినతి పత్రం...సచివాలయంలో మౌనంగా ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖలో పదోన్నతుల వివాదం రచ్చకెక్కింది. రెండున్నర దశాబ్దాలకు పైబడి సర్వీసు వుండి, అన్ని అర్హతలు వున్నా తమకు రావాల్సిన డిఎస్‌పి పదోన్నతులు రాకపోవడంపై 1991 బ్యాచ్ ఎస్‌ఐలు ఒక్కసారిగా రోడ్డుకెక్కి భగ్గుమన్నారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలని కోరుతూ ఈ బ్యాచ్‌కు చెందిన అధికారులు శని వారం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ ఎస్‌పి సింగ్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వడంతోపాటు అక్కడే కొద్దిసేపు మౌనంగా ఆందోళనకు దిగి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ పదోన్నతులకు సంబంధించిన ఫైల్‌ను హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి కావాలని తొక్కిపెట్టారని సచివాలయానికి వచ్చిన ఆ బ్యాచ్‌కు చెందిన కొందరు అధికారులు బాహాటంగానే చెప్ప డంతోపాటు ఆయన పేషీలోని అధికారులు వ్యవహరిస్తున్న తీరుపైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో సర్కారు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో సామూహిక సెలవులపై వెళతామని వారు హెచ్చరించారు. క్రమశిక్షణ కలిగిన పోలీసుశాఖలో పదోన్నతుల విషయమై కొందరు అధికారులు సర్కారు వైఖరిపై బాహాటంగా వీధికెక్కడం సంచలనం సృష్టించగా ఈ తరహా ఘటనలు తెలంగాణతో పాటు ఉమ్మడి ఏపిలో ఇటీవల కాలంలో జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

తెలంగాణ పోలీసు విభాగంలో కొంత కాలంగా వివాదాస్పదంగా మారిన పదోన్నతుల అంశం మరింత ముదిరింది. ఇప్పటికే ఖాళీగా వున్న నాన్ కేడర్ ఎస్పీలు, అదనపు ఎస్పీ పోస్టుల కోసం 1985, 1989 బ్యాచ్ అధికారులు ఓవైపు సర్కారుతో పోరాడుతుండగా తాజాగా 1991 బ్యాచ్ అధికారులు డిఎస్‌పిల ప్రమోషన్ల కోసం ప్ర త్యక్ష ఆందోళనకు దిగారు. ఉమ్మడి ఏపిలో అతిపెద్ద ఎస్‌ఐ బ్యాచ్‌గా వున్న 1991 బ్యాచ్‌లో వెయ్యి మంది వరకు వుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇ క్కడకు 400 మందికి పైగా వచ్చారు. అయితే ఈ బ్యాచ్‌కు సంబంధించి హైదరాబాద్ పూర్వపు రేంజి, కరీంనగర్ రేంజి అధికారుల్లో దాదాపు అందరు పదోన్నతులు అందుకోగా హైదరాబాద్ సిటీ విభాగం, వరంగల్ రేంజిలకు చెందిన వందమందికి పైగా అధికారులకు ఇంకా ప్రమోషన్లు రాలేదు. వీరంతా 26 ఏళ్ల సర్వీసు కలిగి వున్నవారే. ఇందులో 90 శాతం అధికారులు అత్యుత్తమ సర్వీసు రికార్డు కలిగిన వారు కావడం గమనార్హం. ఈ బ్యాచ్‌కు సంబంధించి హైదరాబాద్ సిటీ విభాగం అధికారులు పలువురు ఉగ్రవాదులు, తీవ్రవాదులు, మాఫియా డాన్‌లను అరెస్టు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనేక అవార్డులు, రివార్డులు కూడా అందుకున్నారు. అయినప్పటికీ హైదరాబాద్ సిటీ విభాగం, వరంగల్ రేంజి అధికారులకు డిఎస్‌పి పదోన్నతులు ఎనిమిదేళ్లుగా అందని ద్రాక్షగానే మిగిలింది. ఇదే బ్యాచ్‌కు చెందిన ఇతర రేంజిల అధికారులు ఎనిమిదేళ్ల క్రితమే డిఎస్‌పిలుగా పదోన్నతులు అందుకోగా హైదరాబాద్ సిటీ వరంగల్ రేంజి అధికారులకు మాత్రం ఇంకా ప్రమోషన్లు రాలేదు. దీ నిపై వీరంతా డిజిపితో పాటు సిఎంను అనేకసార్లు కలిసి తమకు న్యాయంచేయాలని వేడుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఉమ్మడి ఎపి హయాం నుంచి ఈ బ్యాచ్ అధికారులు పదోన్నతుల కోసం పోరాటం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత సర్కారు కరుణించినట్లుగానే కనిపించినా చివరి వరకు వచ్చే సరికి హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి పేషీలో ఫైల్ ఆగిపోయింది. ఏడాదిగా ఈ ఫైల్ హోం మంత్రి పేషీలో వుండి పోవడం పట్ల 1991 బ్యాచ్ అధికారులు తీవ్ర నిరసన వ్యక్తం చేయసాగారు. ఈ విషయమై హోంమంత్రి నాయినిని పలుమార్లు కలిసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నా ఫైల్ కదలక పోవడంతో శుక్రవారం నాడు వందమంది వరకు అధికారులు ఒక్కసారిగా సచివాలయానికి చేరుకుని సిఎస్ ఎస్‌పి సింగ్‌ను కలిసి తమ సమస్యను ఏకరువు పెట్టి న్యాయం చేయాలని వేడుకున్నారు. అనంతరం సచివాలయంలోనే మౌనంగా కొద్దిసేపు ఆందోళనకు దిగి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా కొందరు ఎస్‌ఐలు తమ పదోన్నతుల విషయం లో జరుగుతున్న అన్యాయంపై తీవ్రంగా స్పందించారు. హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి కావాలనే తమ ఫైల్‌ను తొక్కి పెట్టారని వారు విమర్శించారు. ఆయన పేషీకి చెందిన కొందరు అధికారులకు తమ పదోన్నతుల వ్యవహారం నచ్చడం లేదని, అందుకే కావాలనివారు ఈ ఫైల్‌ను ముందుకు వెళ్లనీయడంలేదని వారు దుయ్యబట్టారు. తమ కన్నా నాలుగేళ్ల జూనియర్లయిన 1995 బ్యాచ్ అధికారులతో పాటు తమకు కూడా ఒకేసారి డిఎస్‌పి లుగా పదోన్నతులు ఇవ్వాలని హోం మంత్రి పేషీకి చెందిన కొందరు అధికారులు కుట్రలు చేస్తున్నారని వారు దుమ్మెత్తి పోశారు. ఇలా చేయడం సరైన పద్ధతికాదని వారు వెల్లడించారు. తమ బ్యాచ్‌లో ఇప్పటికే కొందరు పదవీ విరమణ చేశారని, మరికొందరు ఏడాదిలోపు పదవీవిరమణ చేయనున్నారని వారు తెలిపారు. ఇటువంటి సమయంలో పదోన్నతులు రాకుంటే ఎలా...? అని వారు ప్రశ్నించారు. పదోన్నతుల విషయంలో తమకు జరుగుతున్న అన్యాయంపై సర్కారు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకుంటే త్వరలోనే అందరు సామూహిక సెలవులపై వెళతామని హెచ్చరించారు. ఈ విషయంలో ఇక వెనుకడుకు వేసేది లేదని వారు తేల్చిచెప్పారు.

నాన్ కేడర్ ఎస్పీ, అదనపు ఎస్పీ పోస్టుల భర్తీకీ 1989 బ్యాచ్ అధికారుల వేడుకోలు

ఇదిలావుండగా ఓవైపు 1991 బ్యాచ్ అధికారులు డిఎస్‌పి పదోన్నతుల కోసం సచివాలయం వచ్చిన సమయంలోనే 1989 బ్యాచ్‌కు చెందిన కొందరు అధికారులు నాన్‌కేడర్ ఎస్పీ, అదనపు ఎస్పీ పోస్టులను భర్తీ చేయాలని సిఎస్ ఎస్‌పి సింగ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. పోలీసు శాఖలో 50 వరకు నాన్ కేడర్ ఎస్పీ, అద నపు ఎస్పీ పోస్టులు ఖాళీగా వున్నాయని వీటిని వెంటనే భర్తీ చేసి తమ బ్యాచ్ అధికారులకు పదోన్నతులు ఇవ్వాలని వారు సిఎస్‌ను కోరారు. తమ బ్యాచ్‌లో ఇప్పటికే చాలా మంది పదవీ విరమణ చేశారని, మరికొందరు ఐదారు నెలల నుంచి ఏడాది సర్వీసు మాత్రమే కలిగి వున్నారని ఈ సమయంలో పదోన్నతులు ఇచ్చి వారికి న్యాయం చేయాలని 1989 బ్యాచ్ అధికారులు సిఎస్‌ను వేడుకున్నారు.

ఆర్టీసీలో 3950 ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేశారు?

ఖాళీల ఫైలు ఇంకా పెండింగ్‌లోనే!, నేటికి 2617 ఉద్యోగాలు ఖాళీ!!, సిబ్బందిలో సర్వత్రా ఆసక్తికర చర్చ

హైదరాబాద్, ఆగష్టు 19 ప్రభాతవార్త: ఆర్టీసీలో 3950 ఉద్యోగాలు భర్తీ చేశారనే ప్రచారంపై ఆశాఖ ఉదో్యగులు విస్తుపోతున్నారు. అసలు ఈపోస్టులు ఎప్పుడు భర్తీ చేశారనే చర్చ ప్రస్తుతం ఆశాఖలో ఆసక్తికరంగా సాగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన లక్షకు పైగా ఉద్యోగాల్లో భాగంగా ఆర్టీసీలో ఇప్పటికే 3950 పోస్టులను భర్తీ అయినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ఆర్టీసీ సిబ్బందిలో విస్మయం వ్యక్తం అవుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఆర్టీసీలో ఒక్క నియామకం కూడా జరగలేదని వారు అంటున్నారు. ఆయా ఉద్యోగ ఖాళీలు పెద్దఎత్తున ఉండటంతో కార్మి కులపై పనిభారం పెరుగుతోందని గత కొంతకాలంగా తాము యాజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నా..స్పందించడం లేదని కారిక్మక సంఘాల నాయకులు మండిపడుతోన్నారు.
ఈ దశలో ఆర్టీసీలో ఏకంగా 3950 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించడం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీలో చివరిసారిగా 2013లో నోటిఫికేషన్ ద్వారా ఆఫీసర్స్, ట్రాఫిక్, మెకానికల్ సూపర్‌వైజర్స్, జూనియర్ అసిస్టెంట్స్, పిటి, ఎడి, ఎంఇడి పోస్టులను భర్తీ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగాల భర్తీ కోసం టిఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఒక్క నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదని సదరు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం రెండు సంవత్సరాల కింద 2015 మే నెలలో టిఎస్‌ఆర్టీసీ ఏర్పడే నాటికి సంస్థలో 56,825 మంది ఉద్యోగులు పనిచేస్తుండే వారు. ప్రస్తుతం 2018 మార్చి నాటికి 54,008 సిబ్బంది ఉన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 2,617 వేల మంది సిబ్బంది తగ్గిపోయారు. ఇంతపెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవి విరమణ చేసినా..యాజమాన్యం కొత్తగా ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. అంతేకాకుండా నిర్వహణ వ్యయాన్ని తగ్గించే నెపంతో ఖాళీ ఉద్యోగాల భర్తీకి అభ్యంతరం చెబుతూ..అన్ని విభాగాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని గతంలో కంటే ఎక్కువగా పెంచుకుంటూ పోతుందని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. సంస్థలో 2015లో సమ్మె సమయంలో కార్మిక సంఘాలతో యాజమాన్యం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గతంలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించిన సమారు 4259 మంది కండక్టర్లు, డ్రైవర్లు, శ్రామిక్‌లలో సుమారు 3880 మంది సర్వీసును దశల వారీగా రెగ్యులర్ చేశారు. ఇంకా 450 మందిని చేయాల్సి ఉంది. ఈనేపథ్యంలో లక్ష ఉదో్యగాల లెక్కలో ఆర్టీసీలో ఉద్యోగాలు గురించి చెప్పిన అంకెలపై అనుమానాలు వ్యక్తం అవుతోన్నాయి. లేకపోతే సదరు అధికారులు తప్పుడు సమచారం ఇచ్చారా అనే అనుమానాలను కార్మిక సంఘాల నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ఆర్టీసీలో దాదాపు 2500 వివిధ కేటగిరీల్లోని ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అనుమతికి సంబంధించిన ఫైలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దనే పెండింగ్‌లో ఉంది. ఆర్టీసీ అధికారులు సమాచారం ప్రకారం సంస్థలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను తెలియజేస్తూ వాటి భర్తీకి అనుమతి ఇవ్వాలని యాజమాన్యం సంవత్సరం కింద ప్రతిపాదనలను సిఎంకు పంపింది. అయితే ఈఫైలు ఇప్పటి వరకు అనుమతి లేదు. ప్రభుత్వం నుండి అనుమతి రాకుండా తాము ఏమీ చేయలేమని సదరు అధికారులు చెబుతున్నారు. అయితే భర్తీ చేయని ఖాళీలను..భర్తీ చేసినట్లు ప్రకటించడంపై టిఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.



శనివారం నంద్యాల రోడ్‌షోలో మాట్లాడుతున్న ఏపి సిఎం చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమం నాకు రెండు కళ్లు

నంద్యాల ప్రచారంలో ఎపి సిఎం చంద్రబాబు

కర్నూలు, ఆగష్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి: అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్లు అని, చివరి రక్తపుబొట్టు వరకు ప్రజల కోసం బతుకు తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. శని వారం నంద్యాల ఉప ఎన్నికల పర్యటనలో భాగంగా నంద్యాల మండలంలోని అయ్య లూరు, పొన్నాపురం కాలనీ, నంద్యాల పట్టణం లోని ఎన్‌జీవో కాలనీ, సాయిబాబానగర్, గాంధీ చౌక్, పద్మావతినగర్ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్‌షోకు అనూహ్య స్పందన లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూసేందుకు ప్రజలు బారులు తీరారు. ఈ సందర్భంగా నంద్యాలలో జరిగిన పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుమాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం తనకు రెండుకళ్లన్నారు. తన ప్రాణాలు ఉన్నంత వరకుప్రజలకోసం బతుకుతానన్నారు. నంద్యాల అభివృద్ధిని ఇన్నాళ్లు అడ్డుకున్న శిల్పా మోహన్ రెడ్డి తిరిగి ఎన్నికలకు సిద్ధం కావడం విచారకర మన్నారు. నంద్యాల ఉపఎన్నికల్లో శిల్పా మోహన్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. 10సంవత్సరాల పాటు అభివృద్ధిని మరిచిన శిల్పా తిరిగి ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తు న్నారన్నారు. తన సొంతవ్యాపారాలు, ఆస్తులను పెంచుకోవడం తప్ప ప్రజలు అభివృద్ధి ఆయనకు అవసరంలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎమ్మె ల్యేగా, మంత్రిగా పనిచేసిన ఆయనప్రజలకు ఏమిచేశారని సూటిగా ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసమే శిల్పా మోహన్‌రెడ్డి రాజకీయాల్లో కొనసాగుతున్నారని విమర్శించారు.

ఎస్‌ఎల్‌బిసి మీటింగ్‌కు రాని సిఎం కెసిఆరే

సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారు: జీవన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: స్టేట్ లేవల్ బ్యాంకర్ల మీటింగ్‌కు హాజరు కాని సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కెసిఆరేనని కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్‌ఎల్‌బిసి మీటింగ్ జరుగుతుందని, ఈ సమావేశంలో రైతులకు ఎంతరుణం ఇవ్వాలి, ఇస్తున్నారా లేదా, ఒక వేళ ఇవ్వపోతే ఏం చేయాలని, వసూళ్లు ఎలా ఉన్నాయనే విషయాలను ఈ సమావేశంలో చర్చకు వస్తాయని తెలిపారు. ఈ మీటింగ్‌లకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాకపోవడం విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేదని, అడిగితే అది కేంద్రం బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. రైతులకు ఎకరాకు 4వేలు ఈ ఖరీఫ్ నుంచే అమలు చేయాల్సి ఉండగా రైతు సమ్యలను దృష్టి మళ్లించడానికే సమగ్ర భూ సర్వేను సిఎం తెరపైకి తీసువచ్చారని అన్నారు. మండలానికి ఒక్క సర్వేయర్ కూడా లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి 2నెలలు గడుస్తున్నా రైతులకు బ్యాంకులు ఇవ్వడం లేదన్నారు. ఎస్‌ఎల్‌బిసి మీటింగ్‌లపై ముఖ్యమంత్రికి ఆసక్తి లేకపోవడంతో వానాకాలం, యాసంగి పంటలపై బ్యాంకర్ల సమావేశం ఇంత వరకు నిర్వహించలేదన్నారు. సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. సమగ్ర భూ సర్వే మరో సమగ్ర కుటుంబసర్వే లాగా మారుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ధరల స్థిరీకరణకు ఒక్క రూపాయి కేటాయించలేదని జీవన్‌రెడ్డి విమర్శించారు.

దేశంలో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విద్యుత్తురంగం

ఆందోళన వ్యక్తం చేసిన ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అఖిల భారత అధ్యక్షుడు ఎంఎన్.చౌదరి



శనివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిల భారత అధ్యక్షుడు ఎంఎన్.చౌదరి

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 19 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా విద్యుత్తు రంగం పెను సవాళ్లను ఎదుర్కొంటోందని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిల భారత అధ్యక్షుడు ఎం.ఎన్.చౌదరీ ఆరాదోళన వ్యక్తం చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతున్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఈఫి) జాతీయ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం 2003లో విద్యుత్తు రంగం విషయంలో పార్లమెంట్‌కు వచ్చిన బిల్లు ఆగిపోయిందని, కాని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఆ బిల్లును పాస్ చేసిందని, ఫలితంగా విద్యుత్తురంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ బిల్లు ఆమోదం వల్ల విద్యుత్తురంగం ప్రైవేట్‌పరం అయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇందులో జనరేషన్, సర్క్యులేషన్ వంటి రంగాలు ప్రైవేట్‌పరం అయ్యేలా ఈ బిల్లు ఉందన్నారు. విద్యుత్తురంగం ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయి ఉందని, ప్రస్తుతం పార్లమెంట్‌లో ఈ బిల్లు పాస్ కావడం మూలంగా మరింత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో విద్యుత్తు రంగంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నియామకాలు విపరీతంగా పెరిగిపోయాయని, ఒక శాశ్వతప్రాతిపదికన నియామకాలు జరగకపోవడతో ఈ రంగం చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంటోందన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనైటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలకుముందు విద్యుత్తు ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కోర్టులో ప్రస్తుతం ఈ శాఖకు సంబంధించి కేసు ఉన్నందును కోర్టులో సరైన ఆధారాలను ప్రవేశపెట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిల భారత ప్రధాన కార్యదర్శి కె.ఓ.హాబీబ్, సిఐటియు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఆర్.సుధాభాస్కర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత కోసం సిసిఎల్‌ఎ పోస్టును భర్తీ చేయాలి: సిపిఐ

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: రెవెన్యూశాఖలో పారదర్శకతను కొనసాగించేందుకు శాఖలో అత్యంత కీలకమైన భూ పరిపాలన ప్రధాన కమిషనర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. సీనియర్ ఐఎఎస్ అధికారిని ఈ పోస్టులో నియమి ంచి పారదర్శకతను కొనసాగించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు లేఖ రాశారు. కీలకమైన ఈ పోస్టు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే అదనపు బాధ్యతలను అప్పగించారు. రాష్ట్ర పరిపాలన వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రధాన కార్యదర్శికి సీసీఎల్‌ఏ అదనపు భారమవుతుందన్నారు. ఇటీవలనే సమగ్ర భూ సర్వే చేపట్టడంతో పాటు భూ రికార్డులను కంప్యూటరీకరించేందుకు చర్యలు చేపడతామని ప్రకటించారని తెలిపారు. మియాపూర్‌లాంటి భూ కుంభకోణాలు వెలుగుచూడడంలాంటి కీలక తరుణంలో భూములకు సంబంధించిన రికార్డులు, పత్రాలను నిర్వహించే సీసీఎల్‌ఏ పోస్టు ఖాళీగా ఉండడం సరికాదన్నారు. తక్షణమే ఈ పోస్టులో ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని నియమించాలని కోరారు.

'కోర్టు స్టే' అవరోధం కావొద్దు

- పక్కా ప్రణాళికతోనే నోటిఫికేషన్లు

- విద్యార్థులెవరూ కోర్టుకు పోవద్దన్న కృష్ణయ్య



శనివారం హైదరాబాద్‌లో జరిగిన నిరుద్యోగుల సదస్సులో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ (విద్యానగర్), ఆగస్టు 19, ప్రభాతవార్త: ఉద్యోగాల భర్తీలో ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. అంతకన్నా ముందు ప్రభుత్వ శాఖలు, జిల్లాల వారీగా ఖాళీ పోస్టులు, కొత్త ఉద్యోగాల కల్పనపై స్పష్టత ఇవ్వాలన్నారు. శనివారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో తెలంగాణ నిరుద్యోగ సంఘర్షణ సమితి సమావేశం జరిగింది. ఉస్మానియా, కాకతీయ, జెఎన్‌టియు, శాతవాహన తదితర యూనివర్సిటీలకు చెందిన విద్యార్థినాయకులు హాజరైన ఈ సదస్సులో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. లక్షా ఇరవైవేల ఉద్యో గాలను భర్తీచేస్తామంటూ సిఎం కెసిఆర్ చేసిన ప్రకటనను ఈ సందర్భంగా స్వాగతించారు. అయితే కోర్టు స్టేల కారణంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిలిచిపోకుండా చూడాలన్నారు. టిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక 49570 ఉద్యోగాల భర్తీకోసం 29 నోటిఫికేషన్లు జారీచేసినప్పటికీ కేవలం 15791 పోస్టుల్లో మాత్రమే నియామకాలు జరిగాయన్నారు. న్యాయపరమైన చిక్కులతో భర్తీ ఆగిందని, ముమ్ముందు ఇదే పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలన్నారు. కొత్తజిల్లాలు, లోకల్, జోనల్, సర్వీస్ నిబంధనలన్నింటినీ పరిశీలించి సరళీకృత విధానాలతో పక్కాగా నోటిఫికేషన్లు ఇవ్వాలని సూచించారు. ఉద్యోగాల కోసమే ప్రత్యేక రాష్ట్ర పోరు జరిగినందున విద్యార్థులు సయితం నోటిఫికేషన్లకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేయకుండా భర్తీకి సహకరించాలని హితవు పలికారు. కొత్తగా ఏర్పడిన 21 జిల్లాలు సహా రిటైర్‌మెంట్ ఖాళీలు, మొత్తం ఉదో్యగాల సంఖ్యను శాఖల వారీగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కృష్ణయ్య కోరారు. 40 వేల టీచర్ పోస్టులతో పాటు 45 ప్రభుత్వ శాఖలలో గుర్తించిన క్లరికల్, టెక్నికల్ సహా అన్నిస్థాయిల్లోని ఉద్యోగాల వివరాలను సేకరించి ఆ తరువాతే నోటిఫికేషన్లను మొదలు పెట్టాలన్నారు. ఎర్ర సత్యన్నారయణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, గుజ్జ రమేష్, టి.ఆర్.చందర్, రాజేందర్, రామలింగం,కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పశుగ్రాస విత్తన ఉత్పత్తిని చేపట్టాలి: వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి

హైదరాబాద్, అగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో విత్తనాభివృద్ధికి ఉన్న అనుకూల నేలలు, వాతావరణ పరిస్థితులను ఉపయోగించుకుని నాణ్యమైన పశుగ్రాస విత్తన ఉత్పత్తిని చేపట్టాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారధి సూచించారు. సచివాలయం డి బ్లాక్‌లోని సమావేశమందిరంలో శనివారం పశుగ్రాస విత్తన ఉత్పత్తిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన గొర్రెలు, మేకల పంపిణీ పథకానికి ఉపయోగకరంగా ఉండే నాణ్య మైన పశుగ్రాస విత్తన ఉత్పత్తి, సరఫరా ఎంతో ఉపయోగపడనుందన్నారు. అన్నిటికి మించి విత్తన ఉత్పత్తి చేసే రైతులకు ఎంతో లాభసాటి కానుందని తెలిపారు. పశుగ్రాస విత్తనోత్పత్తి ఖర్చు తక్కువగా ఉంటుందని, అందువల్ల సన్న, చిన్నకారు రైతులకు ఎక్కువగా లాభసాటిగా ఉంటుందని పార్థసారధి వెల్లడించారు. నాణ్యమైన విత్తన సరఫరాను ఏటా కనీసం 20 శాతం అభివృద్ధి సాధించాలన్నారు. ప్రభుత్వ రంగంలో పిజెటిఎస్‌ఎయు ఆధ్వర్యంలో మేలైన సంకర జాతి రకాల అభివృద్ధి జరిగి బ్రీడర్ విత్తనం అందిచాలని తెలిపారు. టిఎస్‌ఎస్‌డిసి, ఆర్‌ఎఫ్‌ఎస్ పౌండేషన్ మ ఊల విత్తనం ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రైవేటు రంగంలో ధృవీకరణ విత్తనోత్పత్తి చేసి పాడి, గొర్రె, మేకల రైతులకు నాణ్యమైన పశుగ్రాస విత్తనం సరఫరా చేయవచ్చని పార్థసారధి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రీయ ధృవీకరణ అథారిటీ డైరక్టర్ డాక్టర్ కె కేశవులు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నాణ్యమైన విత్తనంతో అధిక పశుగ్రాసం దిగుబడి సాధించవచ్చిని ఆయన చెప్పారు. జొన్న, మొక్కజొన్న, సజ్జ, అలసంద వంటి పంటలలో 70 కిపైగా రకాల పశు గ్రాస విత్తన సరఫరా చేయవచ్చన్నారు. రాష్ట్రంలో 2.6 కోట్ల పశు సంపద ఉందని తెలిపారు. నాణ్యమైన పశుగ్రాస సరఫరాలో 66 శాతం లోటు ఉందని వెల్లడించారు. కాగా కార్యాచరణ నిమిత్తం సంబంధిత అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని వివిధ విభాగాలల అధికారులతో కూడిన ఒక కమిటీని వేశారు. ఈ కమిటీ ఈనెల 22 వతేదీన సమావేశం కావాలని సమావేశంలో తీర్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, టిజెటిఎస్‌ఎయు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శశికళ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో విద్యార్థిని అనుమానాస్పద మృతి



కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త: నగరంలోని దిన్నేదేవరపాడు రెసిడెన్సియల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థిని 'ప్రీతీబాయ్' అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. కర్నూలు జిల్లా కేంద్రంలోని బుధవారపేటకు చెందిన రాజ్ నాయక్ స్థానిక మూడో పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట మీసేవ కేంద్రం నిర్వహిస్తున్నాడు. ఇతని కుమార్తె ప్రీతిబాయ్(16) దిన్నేదేవరపాడులోని రెసిడెన్సియల్ స్కూల్లో పదో తరగతి చదువుతుంది. ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు నగరంలోని ఎస్‌బిఐ బ్రాంచ్ సమీపంలోని పాఠశాలలో బాలిక చదువుకుంది. ఆ తర్వాత నగర శివార్లలోని దిన్నేదేవరపాడు వద్దగల రెసిడెన్సియల్ స్కూల్ హాస్టల్లో ఉంటూచదువుకుంటుంది. ఈ క్రమంలో ప్రీతి అనారోగ్యానికి గురైనట్లు పాఠశాల యాజమాన్యం నుంచి ఆమె తల్లిదండ్రులకు ఉదయం ఫోన్ వచ్చింది. దీంతో మీ సేవలో ఉన్న రాజ్ కుమార్ కంగారుతో తమ బంధువులను వెంటబెట్టుకుని స్కూల్‌కు వెళ్లాడు. స్కూల్ డార్మెటరీలో ఫ్యాన్‌కు వేలాడుతూ ప్రీతి కనిపించింది. అప్పటికే అతని కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడికి చేరుకోగా విషయం తెలుసు కున్న విద్యార్థి సంఘాలు అక్కడికి చేరి ఆందోళనకు దిగాయి. విద్యార్థిని ఆత్మహత్య చేసుకోలేదని యాజమాన్యమే చంపి వాటిని ఉరిగా చిత్రీకరించేందుకు యత్నించిందని ఆరోపిస్తూ స్కూల్‌పై దాడికి దిగాయి. పాఠశాల ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అనంతరం శవ పంచనామ నిమిత్తం శవాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శవపంచనామ గది వద్దకు చేరుకున్నారు. ఇది గ్రహించిన విద్యార్థి సంఘాలు అతనిపై దాడికి దిగాయి. దీంతో అతని తలకు తీవ్ర గాయం కాగా ఆసుపత్రిలోని క్యాజ్‌వాలిటికి తరలించి చికిత్స అనంతర అక్కడి నుంచి పంపివేశారు. ఆ తర్వాత తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆసుపత్రి మార్చురీకి తరలించిన విద్యార్థిని శవంతో కర్నూలు కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి.

కేసు నమోదు : స్కూల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు పాల్పడినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొనగా, విద్యార్థిని చంపి ఆత్మహత్యగా చిత్రికరించేందుకు పాఠశాల యాజమాన్యం యత్నిస్తుందని ప్రీతి తల్లిదండ్రులు, బంధువుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు శారీరక హింస, లైంగిక వేధింపుల కింద కేసు నమోదు చేశారు.

33 ఒంటెల స్వాధీనం, గోశాలకు తరలించిన పోలీసులు

హైదరాబాద్ (మలక్‌పేట), ఆగస్టు 19 ప్రభాతవార్త: అక్రమంగా ఉంచిన ఒంటెలను స్వాధీనం చేసుకుని పోలీసులు గోశాలకు తరలించిన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మూసారాంబాగ్ తీగలగూడలో అక్రమంగా ఒంటెలు ఉన్నాయని సమాచారం అందడంతో ఎనిమల్ వెల్‌ఫేర్‌బోర్డు ఆఫ్ ఇండియా సభ్యురాలు పున్‌కౌర్ ఎడారి ప్రాంతంలో ఉండాల్సిన ఒంటెలు ఇక్కడ ఉంచడం సరైందికాదని మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే సంఘటన ప్రాంతానికి చేరుకుని అక్రమంగాఉంచిన 33 ఒంటెలను స్వాధీనం చేసుకుని మేడ్చేల్‌లోని గోశాలకు తరలించడంతోపాటు 7 మంది వ్యక్తులపై కేసులునమోదుచేశారు. ఈమేరకు పోలీసులుకేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కెసిఆర్ నియంతృత్వ పోకడలకు నిరసనగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి: చాడ

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియంతృత్వ పోకడలు నిరసిస్తూ ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ ప్రధాన కార్యాలయం ముఖ్దూంభవన్‌లో శని వారం జరిగిన రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. పౌర హక్కులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ధర్నాచౌక్ ఎత్తివేయడం, నేరేళ్లలో దళితులు, బడుగు, బలహీన వర్గాలపై పోలీసుల దాడులు, చిత్రహింసలకు గురి చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల కు ముందు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక వాగ్ధానాలను చేసిందని... అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల తీవ్రంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ధర్నాచౌక్‌ను కాపాడాలని డిమాండ్ చే స్తూ ఈ నెల 21న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రంగారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

టిఎస్ ఫార్మసీ సీట్ల తుది విడత కేటాయింపు

హైదరాబాద్, ఆగష్టు 19 ప్రభాతవార్త: తెలంగాణ ఫార్మసీ సీట్ల తుది విడత కేటాయింపును శనివారం ప్రకటించారు. ఈ విడతలో కేటాయించిన సీట్ల వివరాలను సదరు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. 125 ఫార్మసీ కాలేజీల్లో 100% సీట్లు పూర్తి కాగా ఒక్కసీటు పూర్తి కానీ కాలేజీ ఒక్కటి కూడా లేకపోవడం విశేషం. కాగా టిఎస్‌ఎంసెట్(బైపిసి) విద్యార్థులకు నిర్వహించిన ప్రవేశపరీక్షకు 67348 హాజరుకాగా.. 14136 మంది అర్హత సాధించారు. కన్వీనర్ కోటాలో 7839 సీట్లు ఉండగా ఇప్పటివరకు 7829 (99.87%) సీట్లును కేటాయించారు. ఇంకా కేవలం పది సీట్లు మిగిలాయి. వీటిని స్పాట్‌కోటాలో భర్తీ చేసుకునే అవకాశం ఆయా కాలేజీలకే ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 24లోగా తమకు సీట్టు కేటాయించిన కాలేజీల్లో విద్యార్థులు రిపోర్టు చేయాలనీ వారు సూచించారు.

మేమంతా రాజీనామాకు సిద్ధం..మీరు సిద్ధమా?

- దమ్ముంటే ప్రజల్లో తేల్చుకుందాం రండి..

- పాలమూరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు..

టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గువ్వల, చిట్టెం, ఎమ్మెల్సీ కసిరెడ్డి సవాల్

హైదరాబాద్, ఆగస్టు19, ప్రభాతవార్త: అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తామని, దమ్ముంటే జిల్లాలో కాంగ్రెస్ నుంచి గెలిచిన వారంతా రాజీనామా చేయాలని..ఎవరి సత్తా ఏమిటో ప్రజల్లోనే తేల్చుకుందామని టిఆర్‌ఎస్ శాసనసభాపక్షం తీవ్ర స్థాయిలో మండిపడింది. టిఆర్‌ఎస్‌ఎల్పీల శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ వయసు, అనుభవం, అవగాహనల్లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారనీ తీవ్రంగా ఖండించారు. తొలుత బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులది ద్వంద్వ వైఖరి అని, జిల్లాకో మాట మాట్లాడుతున్నారనీ, కల్వకుర్తి, డిండి ప్రాజెక్టులపై ఆపార్టీ నాయకులు తీరుచూస్తుంటే నల్గొండ జిల్లాకో న్యాయం, మహబూబ్‌నగర్ జిల్లాకో న్యాయం అన్నవిధంగా ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో కాంట్రాక్టర్లకు పెంచిపోషించడానికి ప్రాజెక్టులు చేపట్టారని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులకు రూపకల్పన చేసిందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి పద్ధతి తాతకు దగ్గులు నేర్పుతున్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఒక్కనాడన్న కల్వకుర్తి నియజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోయావా? ఒక్కసారైనా మున్సిపల్, మండల సమావేశాలకు హాజరయ్యావా? ఎమ్మెల్యేగా గెలిచిన రోజు రాత్రే డబ్బులివ్వలేదని కక్షగట్టి అమన్‌గల్‌లో కాటన్‌మిల్లుకు వ్యతి రేకంగా ఆందోళన చేసిన చరిత్ర వంశీదని దుయ్యబట్టారు. మా నియోజకవర్గాల అభివృద్ధి తాము చూసుకుంటమని..నీ నియోజకవర్గం అభివృద్ధి నువ్వు చూసుకో అని వంశీకి చిట్టెం హితవు పలికారు. ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం వేగవంతం కావడానికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావుపై వంశీచంద్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిసు్తన్నామ న్నారు. పాలమూరు ప్రజాక్షేత్రంలో జూపల్లి హీరోనని, కల్వకుర్తిలో వంశీ చంద్‌రెడ్డి జీరో అని ఆయన ఎద్దేవా చేశారు. నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి..తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని..ఇద్దరం పోటీచేసి ప్రజల మధ్యే తేల్చుకుందామని నారాయణరెడ్డి సవాల్ విసిరారు.

ఉద్యోగాల కల్పనలో ఆచరణకు అమలుకు పొంతనే లేదు: సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో యువత ఆశలను తెలంగాణ ప్రభుత్వం నీరుగారుస్తుందని సీపీఎం ఆరోపించింది. ఉద్యోగాల కల్పన విషయంలో అంకెలు అనేక తప్పులతడకలతో ఉండడంతో పాటు ఆచరణకు అమలుకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. నిరుద్యోగ యువతను మరోసారి మభ్యపెట్టే ప్రసంగాన్ని పంద్రాగస్టు నాడు గోల్కొండకోటలో సిఎంచంద్రశేఖర్‌రావు చేశారని దుయ్యబట్టారు. ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఏ శాఖలో ఎన్ని ఖాళీలున్నాయి, ఎన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల ఇచ్చారు, ఎన్ని భర్తీ చేశారనే వివరాలతో పాటు ప్రస్తుత పరిస్థితిలో అన్ని వివరాలతో కూడిన ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయ లని డిమాండ్ చేశారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా శాఖల వారీగా నోటిఫికేషన్లను జారీ చేయాలని తమ్మినేని కోరారు.

దంబుల్లా వన్డేకు సిద్ధం

2019 ప్రపంచకప్‌కి భారత్ తుది జట్టు వేట..?

భారత్ తొలి ప్రయోగ వేదికగా శ్రీలంక-ఇండియా వన్డే సిరీస్

రెండు మ్యాచ్‌లు గెలిస్తేనే శ్రీలంక ప్రపంచకప్‌కు అర్హత





ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: శ్రీలంక పర్యటన నుంచే 2019 ప్రపంచకప్ జట్టు కోసం భారత సెలెక్టర్లు వేట ప్రారంభిస్తున్నారా..? అంటే అవుననే సమాధానాలు ఎక్కువ వినిపిస్తున్నాయి. సీనియర్ క్రికెటర్ యువరాజ్ సింగ్‌పై వేటు వేయడం కూడా ఇందులో భాగమేనని... యువ క్రికెటర్లకి ఎక్కువ ఛాన్స్‌లివ్వడం ద్వారా జట్టుని తయారు చేసుకోవాలని సెలెక్టర్లు భావిస్తున్నారట. 2011 ప్రపంచ కప్ జట్టు తయారీ కోసం అప్పటి కెప్టెన్ ధోనికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన సెలెక్టర్లు...ప్రస్తుతం విరాట్ కోహ్లీకి కూడా ఇదే విధంగా ప్రాధాన్యం ఇస్తున్నారట. మూడు టెస్టుల సిరీస్‌లో 3-0తో వూడ్చేసిన టీమిండియా వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. అంతరాజతీయ వన్డేల్లో ఆరంగేట్రం చేసిన దంబుల్లాలోనే కోహ్లీ నేడు సారథిగాజట్టును ముందుండి నడిపించనున్నాడు. లంకతో పరిమిత ఓవర్ల సిరీస్ మామూలుగా కనిపిస్తున్నా భారత్‌కు మాత్రం అలకాదు. 2019లో జరిగే ప్రపంచకప్‌నకు వ్యూహరచన ఈ సిరీస్ నుంచే ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. మెగాటోర్నీకి భారత జట్టు తుదికూర్పు కోసం సెలెక్టర్లు చేస్తున్న తొలి ప్రయోగమే ఈసిరీసని తెలుస్తోంది.

2019 ప్రపంచకప్ జట్టులోకి బాటలు స్పష్టం

సీనియర్ క్రికెటర్లు అశ్విన్, జడేజా, షమీలకి విశ్రాంతినిచ్చి వారి స్థానంలో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్‌కి అవకాశమిచ్చారు. వీరిలో కుల్దీప్ ఇప్పటికే పర్వాలేదనిపించినా...ఇంకా నిరూపించుకోవాల్సి ఉంది. ఇక అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్‌లు ఎంత మేర సిరీస్‌లో రాణిస్తారో చూడాలి. బ్యాటింగ్ ఆర్డర్‌లో పోటీ పెరిగిన నేపథ్యంలో మనీశ్ పాండే, కేదార్ జాదవ్ తప్పకుండా సత్తాచాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరిలో ఎవరు విఫలమైనా...తర్వాత ఛాన్స్ రిషబ్ పంత్‌కి దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ఆదివారం నుంచి ప్రారంభంకానున్న ఐదు వన్డేల సిరీస్‌లో మెరిసిన క్రికెటర్లకే రెండో ఛాన్స్, 2019 ప్రపంచకప్ జట్టులోకి బాటలు అనేది మాత్రం స్పష్టం.

దంబుల్లా వన్డేకి టీమిండియా సిద్ధం

దంబుల్లా పిచ్‌పై పరుగుల వరద కష్టం. ఇక్కడ టీమిండియా 17 వన్డేలాడి 9 గెలిచింది. అందులో ఒక ద్వైపాక్షిక, విండీస్, కివీస్‌తో ముక్కోణపు సిరీస్ ఆడింది. 2004, 2010 ఆసియాకప్‌లో ఆడింది. ఇక శ్రీలంకతో 11 వన్డేలాడగా గెలిచింది మాత్రం నాలుగే. ఆతిథ్య టెస్టు జట్టు పేలవంగా ఆడినా వన్డే జట్టు మాత్రం అలాకాదు. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా నిర్దేశించిన 320పైగా లక్ష్యాన్ని లంకేయులు సునాయాసంగా ఛేదించిన సంగతి మరిచిపోవద్దు. పరిమిత ఓవర్లలో లంకేయులు ఎప్పుడూ ప్రమాదకారులే. అయితే జింబాబ్వేతో 2-3తో సిరీస్ కోల్పోయింది వారే. ఓపెనర్లుగా ధావన్, రోహిత్ దిగుతారు కాబట్టి స్ట్రోక్ ప్లేయర్ కెఎల్ నాలుగో స్థానంలో ఆడే అవకాశం ఉంది. సారథి కోహ్లీ వన్‌డౌన్‌లో క్రీజులోకి వస్తాడు. రాహుల్ ఐపిఎల్‌లో మిడిలార్డర్‌లో రాణించినా, వన్డేల్లో ఎలా ఆడతాడనేది కీలకం. ఓపెనర్‌గా అతడి ఆటతీరు బాగానే ఉంది. ధోని అయిదో బ్యాట్స్‌మెన్‌గా వస్తాడు. ఇక ఎప్పుడూ నాలుగో స్థానంలో వచ్చే మనీశ్ పాండే ఆరో బ్యాట్స్‌మన్‌గా ఆడాల్సి వస్తోంది. దక్షిణాఫ్రికా ముక్కోణపు సిరీస్‌లో భారత్-ఏ సారథిగా పాండే బ్యాటింగ్‌లో రాణించాడు. మరి లోయర్ ఆర్డర్‌లో ఎలా ఆడతాడనేది సందేహమే. మిడిల్, లోయర్‌లో పాండ్యా చక్కగా ఆడుతున్నాడు.

పాండ్యా ముందుగా వస్తే కేదార్ ఎనిమిదో స్థానానికి పరిమితం కావాల్సి వస్తుంది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్‌లో విఫలమయ్యాడు. భువి, బుమ్రా పేస్ దాడి ఆరంభిస్తే కుల్‌దీప్ తన స్పిన్ మాయాజాలం ప్రదర్శించవచ్చు. ఇక రెండో స్పిన్నర్‌గా అక్షర్ పటేల్, చాహల్ మధ్య పోటీ ఉంది.

రెండు వన్డేలు గెలిస్తేనే...శ్రీలంక నేరుగా ప్రపంచకప్‌కు అర్హత

ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే శ్రీలంక భారత్‌పై కనీసం రెండువన్డేలు గెలవాలి. ఒత్తిడి ఉన్న నేపథ్యంలో ఉపుల్‌తరంగా సారథిగా జట్టును ఎలా నడిపిస్తాడన్నది కీలకం. మాథ్యూస్ వంటి సీనియర్ వెంట ఉన్నా తరుచూ విఫలమవుతుండటం విచారం కలిగిస్తోంది. అయితే వారి ఆశలన్నీ కుశాల్ మెండిస్, గుణతిలక మీదే. టీమిండియాపై వీరు చక్కగా ఆడుతున్నారు. మలింగ, పెరీరా, చమీరా రావడంతో బౌలింగ్ దాడిలో పస పెరిగే అవకాశాలున్నాయి. ఈసిరీస్ ముందే ఆతిథ్య జట్టుపై జింబాబ్వే 3-2తో సిరీస్ గెలవడం లంకేయులను ఇంకా వెంటాడుతోంది.

హెచ్‌సిఏ కమిటీని రద్దు చేయాలి

భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్ అజహారుద్దీన్



పంజాగుట్ట (హైదరాబాద్), ఆగస్టు 19, ప్రభాత వార్త: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఎన్నికలు నిభందనలకు విరుద్ధంగా జరిగాయని వాటిని వెంటనే రద్దు చేయాలని భారత క్రికెట్ మాజీ కెప్టెన్ ముహమ్మద్ అజాహారుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిభ ఉన్న క్రీడాకారులకు న్యాయం జరుగకపోవడం బాధకలిగిస్తుందన్నారు. హైదరాబాద్ క్రికెట్ జట్టు నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఉద్దేశపూర్వకంగా రంజీట్రోఫీకి ఎంపికచేయలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయం తనకు ఎంతో ఆవేదన కలిగించిదన్నారు. అయితే ఇందుకు కారణం హెచ్‌సీఏలోని సభ్యులేనని ఆయన విమర్శించారు. హెచ్‌సీఏ ఎన్నికలు నిభందనలకు వ్యతిరేకంగా జరుగకపోవడమే కాకుండా లోథా కమిటీ సిఫార్సుల మేరకు క్రీడాకారులను ఎంపికచేసేందుకు ప్రస్తుతం ఉన్న సెలక్షన్ కమిటీకి ఎలాంటి అర్హత లేదని విమర్శించారు.

వెంటనే ఈ కమిటీని రద్దుచేయాలన్నారు. హెచ్‌సీఏ ఎన్నికల తరువాత ఇందులో అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన వ్యాఖ్యలు ఎవరికి నిందించడానికి కాదని ఎంతో పేరున్న హెచ్‌సీఏపై మచ్చ పడటం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఈ కమిటీ ఎన్నికపై సుప్రీం కోర్టును ఆశ్రయించారని, తీర్పు కోసం వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు.

శ్రీశాంత్‌ను కరుణించని బిసిసిఐ



కొచ్చి: కేరళ హైకోర్టు తనపై నిషేధాన్ని ఎత్తివేసినా బిసిసిఐ మాత్రం శ్రీశాంత్‌ను కరుణించేలా లేదు. స్కాట్లాండ్ లీగ్‌లో ఆడేందుకు అనుమతివ్వాలంటూ బిసిసిఐకి ఎన్‌ఓసి పంపిస్తే...ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదంటూ మరోసారి హైకోర్టును ఆశ్రయించాడు. స్కాట్లాండ్ లీగ్ ఇప్పటికే చివరి దశకు వచ్చేసిందని, కనీసం ఇప్పటికైనా బిసిసిఐ తనకు అనుమతివ్వకపోతే లీగ్‌లో ఆడే అవకాశాన్ని పూర్తి కోల్పోతానని పిటిషన్‌లో శ్రీశాంత్ పేర్కొన్నాడు. కోర్టు జోక్యం చేసుకుని బిసిసిఐ నుంచి త్వరితగతిన స్పందన వచ్చేలా చూడాలని కోరాడు. కాగా, ఐపిఎల్‌లో ఫిక్సింగ్‌కు పాల్పడి బిసిసిఐ చేత నిషేధం ఎదుర్కొంటున్న శ్రీశాంత్...కేరళ హైకోర్టు దాన్ని ఎత్తివేయడంతో ఊపిరి పీల్చుకున్నాడు. ఆగస్టు 7న కేరళ హైకోర్టు అతనిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. అయితే కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయపోరాటం చేయడానికి అటు బిసిసిఐ కూడా సన్నద్ధమవుతోంది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేసే యోచనలో బిసిసిఐ ఉంది. బిసిసిఐ కోర్టుకు వెళ్తే మాత్రం స్కాట్లాండ్ లీగ్‌కు సంబంధించి శ్రీశాంత్‌కు ఎన్‌ఓసి రావడం కష్టమే అని చెప్పాలి.

బిసిసిఐ పెద్దలపై 23 తర్వాత విచారణ



న్యూఢిల్లీ: బిసిసిఐ తాత్కాలిక అధ్యక్షుడు సికె ఖన్నా, కార్యదర్శి అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరిలను తప్పించడం కోసం మార్గదర్శకాలు ఇవ్వాలంటూ బిసిసిఐ పాలకుల కమిటీ (సిఓఏ) బుధవారం సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈమేరకు ఆగస్టు 23 తర్వాత విచారణ చేపడతామని ధర్మాసనం వెల్లడించింది. అసలేం జరిగిందంటే... సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం లోథా కమిటీ సిఫార్సుల్ని అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారన్న కారణంతో సికె ఖన్నా, అమితాబ్ చౌదరి, అనిరుధ్ చౌదరిని తప్పించాలని సిఓఏ అభిప్రాయపడింది. బిసిసిఐ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి బోర్డు కార్యాకలాపాలు, లోథా కమిటీ సిఫార్సుల అమలుపై సిఓఏ ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టుకు నివేదికలు అందజేస్తోంది. తాజాగా 26పేజీలతో సిఓఏ ఐదో నివేదిక ఇచ్చింది. లోథా కమిటీ సిఫార్సు అమలులో విఫలమైన అధ్యక్ష, కార్యదర్శులు అనురాగ్ ఠాగూర్, అజయ్ షిర్కేలపై ఏ విధంగా వేటు వేశారో...ఇప్పుడు వీరిపై కూడా వేటు వెయ్యాలని సిఓఏ సభ్యులు వినోద్ రాయ్, డయానా ఎడుల్జీ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయాలన్నీ వారు నివేదికలో పొందుపరిచారు. అంతేకాదు జూలై 26న బిసిసిఐ సమావేశం నుంచి బోర్డు సిఈఓ రాహుల్ జోహ్రి, పాలక, న్యాయ విభాగం సిబ్బందిని పంపించేయడం వెనుక ఈ ముగ్గురికీ దురుద్దేశాలు ఉన్నాయని సిఓఏ నివేదికలో ప్రస్తావించింది.

టీమిండియాను సొంతగడ్డపై ఓడించడం కష్టమే : క్లార్క్



సిడ్నీ: సొంతగడ్డపై టీమిండియాను ఓడించడం కష్టమేనని ఆస్ట్రేలియా మాజీ సారథి మైకెల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబర్ మధ్య ఆస్ట్రేలియా ఐదు వన్డేలు, మూడు టీ20ల కోసం భారత్ రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్లార్క్ మాట్లాడుతూ...వన్డే-టెస్టు క్రికెట్ మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వన్డే క్రికెట్‌లో కొంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. భారత్ పర్యటనలో ఆసీస్ మంచి ప్రదర్శన చేసి విజయం సాధిస్తుందని భావిస్తున్నా. కొకపోతే ఇది కొంచెం కష్టమని తెలుసు. ఎందుకంటే భారత్‌ను సొంతగడ్డపై ఎదుర్కోవడం సవాల్‌తో కూడుకున్నది అని క్లార్క్ అన్నాడు. భారత్ క్రికెట్ జట్టు సారథి కోహ్లీ వ్యూహాన్ని గమనిస్తే....అతను టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏ రెండు వరుస టెస్టు మ్యాచ్‌లకు ఒకే జట్టును ఎంచుకోలేదు. వెస్టిండీస్, శ్రీలంకను వారి సొంతగడ్డపై ఓడించి విజయాలు దక్కించుకున్నాడు. గత రెండేళ్లుగా నేను క్రికెట్‌కు దూరంగా ఉన్నాను. ప్రస్తుత భారత జట్టుపై నేను ఆడలేదు. కోహ్లీ జట్టును ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. తన విజయపరంపరను ఇలాగే కొనసాగిస్తే ప్రపంచలోనే టీమిండియా నంబర్‌వన్ టీమ్‌గా నిలవడం ఖాయమని క్లార్క్ తెలిపాడు.

ద్రోణాచార్య రేస్ నుంచి సత్యనారాయణ ఔట్!



న్యూఢిల్లీ : ద్రోణాచార్య అవార్డు నామినీస్ జాబితా నుంచి క్రీడల మంత్రి విజయ్ గోయల్ ఒకరి పేరును తొలగించారు. గత ఏడాది రియో ఒలింపిక్స్‌లో బంగారు పతకం గెలిచిన పారా అథ్లెట్ మరియప్ప తంగవేలుకి శిక్షణ ఇచ్చిన కోచ్ సత్యనారాయణ ఈ ఏడాది ప్రతిష్టాత్మక ద్రోణాచార్య అవార్డుకి నామినేట్‌అయ్యారు. అయితే... అతనిపై ఒక క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుతం సత్యనారాయణ పేరుని ఆ జాబితా నుంచి తొలగిస్తూ మంత్రి నిర్ణయం తీసుకున్నారు. ద్రోణాచార్య అవార్డు కోసం సత్యనారాయణ పేరు నామినేట్ చేసినప్పటి నుంచి చాలా మంది అతని నామినేషన్‌పై బహిరంగంగా పెదవిరిచారు. అవును... సత్యనారాయణ పేరుని జాబితా నుంచి తొలగించాం. అతనిపై ఒక క్రిమినల్ కేసు ఉంది. మిగిలిన వారందరి పేర్లు అలానే ఉన్నాయి అని మంత్రి విజయ్ గోయల్ వెల్లడించారు. ఈ జాబితాలోకి టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న, వెయిట్ లిఫ్టర్ సంజిత చాను పేర్లు చేర్చారన్న వార్తలని మంత్రి ఖండించారు. క్రీడామంత్రిత్వ శాఖ నియమించిన కమిటీ అవార్డుల కోసం 17మంది క్రీడాకారులతో ఒక జాబితాని సిద్ధంచేసి ఇటీవల క్రీడలమంత్రికి అందజేసింది.

జాతీయ టేబుల్ టెన్నిస్ శిబిరానికి స్నేహిత్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఎస్‌ఎఫ్‌ఆర్ స్నేహిత్ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. అతను పాటియాలోని జాతీయ క్రీడా శిక్షణ శిబిరానికి ఎంపికయ్యాడు. టేబుల్ టెన్నిస్ జూనియర్స్ కేటగిరీలో భారత్ నెం.2 ఆటగాడైన స్నేహిత్ స్లోవేనియా జూనియర్ ఓపెన్ టీటీ టోర్నీలో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యాడు.

ఈ టోర్నీకి సన్నాహకంగా సెప్టెంబర్ 17 వరకు పాటియాలాలో నిర్వహించే కోచింగ్ క్యాంప్‌నకు అతను హాజరు కానున్నాడు. సెప్టెంబర్ 20 నుంచి 24వరకు స్లోవేనియా జూనియర్ ఓపెన్ టీటీ టోర్నీ జరగుతుంది.

ఎట్టకేలకు తెలుగు టైటాన్స్ విజయం

ఈసీజన్‌లో రెండో విజయం సాధించిన తెలుగు జట్టు

ముంబాను వణికించిన రాహుల్





లఖ్‌నవూ: ప్రో కబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా వరుసగా ఏడు ఓటముల నమోదు చేసిన తెలుగు టైటాన్స్ జట్టు ఎట్టకేలకు విజయం సాధించింది. ఈసీజన్‌లో రెండో విజయం నమోదు చేసుకుంది. టోర్నీ ఆరంభంలో తొలి మ్యాచ్‌లో గెలిచిన టైటాన్స్ ఏడు ఓటములతో డీలా పడింది. గెలిచే అవకాశమున్న ప్రతి మ్యాచ్‌ను డిఫెండర్లు పొరపాట్లు చేయడంతో ఓటమలు పరంపరం కొనసాగింది. కానీ అదే డిఫెండర్లు 9వ మ్యాచ్‌లో కసిగా ఆడి విజయంలో కీలక పాత్ర పోషించారు.

లక్నో బాబు బనారాసి దాస్ ఇండోర్ స్టేడియం వేదికగా యు మంబా జట్టుతో జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ ముంబాపై 37-32తేడాతో విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ 18 రైడ్ పాయింట్లు, 14 టాకిల్ పాయింట్లు, 4 ఆల్ అవుట్ పాయింట్లు, ఒక అదనపు పాయింటు సాధించగా...ముంబా జట్టు 18 రైడ్ పాయింట్లు, 9 టాకిల్ పాయింట్లు, 2 ఆల్ అవుట్ పాయింట్లు, 3 అదనపు పాయింట్లు సాధించింది. తెలుగు టైటాన్స్‌లో రాహుల్ చౌదరి అత్యధికంగా 13 పాయింట్లు సాధించగా...ముంబా జట్టులో అనూప్ కుమార్ అత్యధికంగా 9పాయింట్లు సాధించాడు. మ్యాచ్ తొలి అర్ధభాగంలో తెలుగు టైటాన్స్ 19 పాయింట్లు, మలి అర్ధభాగంలో 18 పాయింట్లు సాధించగా...ముంబా జట్టు తొలి అర్ధభాగంలో 15 పాయింట్లు, మలి అర్ధభాగంలో 17 పాయింట్లు సాధించడంతో తెలుగు టైటాన్ 5 పాయింట్ల ఆధిక్యంతో విజయం సాధించింది.

ముంబాను వణికించిన రాహుల్...

రైడ్ మిషన్ రాహుల్ చౌదరి 13 రైడ్ పాయింట్లతో ముంబాను వణికించాడు. రెండుసార్లు సూపర్ రౌడ్స్ చేశాడు. ఇక డిఫెండర్ సోంబిర్ 7 ప్రయత్నాల్లో 8టాకిల్ పాయింట్లు సాధించాడు. అందులో ఒక సూపర్ ట్యాకిల్ కూడా ఉంది. తొలి అర్ధభాగంలో మెరుగ్గా ఆడటంతో టైటాన్స్ 19-15తో నిలిచింది. ఆ తర్వాత 27-18తో పూర్తి ఆధిక్యంలో నిలిచింది. ఈదశలో టైటాన్స్ సారథి రాహుల్ అనవసరంగా డూఆర్‌డై రైడ్‌కు పోయి చిక్కడంతో ముంబా చెలరేగింది. 27-27తో స్కోరు సమం చేసింది. తెలుగు టైటాన్స్ ఆలౌట్ ప్రమాదంలో చిక్కుకున్నా డిఫెండర్లు రైడర్లు తెలివిగా ఆడటంతో 37-32తో విజయం సాధించింది.

బంగ్లాలో కంగారూలకు టైట్ సెక్యూరిటీ!



ఢాకా: దశాబ్ధం తర్వాత తమ దేశంలో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా జట్టుకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భారీ భద్రత కల్పిస్తోంది. 2006లో రికీ పాంటింగ్ సారథ్యంలో కంగారులు బంగ్లాదేశ్‌లో చివరిసారి పర్యటించారు. అనంతరం భద్రత కారణాలతో పర్యటనల్ని రద్దు చేసుకున్న ఆ జట్టు...తాజాగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు వచ్చింది. జట్టు కోసం ప్రత్యేకంగా విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ వరకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించి భద్రత కల్పించారు. రెండేళ్ల క్రితం బంగ్లాలో రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు తొలుత అంగీకరించిన ఆస్ట్రేలియా...అనంతరం చివరి నిమిషంలో రద్దు చేసుకుంది. గత ఏడాది అండర్-19 ప్రపంచకప్ కోసం భద్రతను కారణంగా చూపుతూ కనీసం జట్టును కూడా పంపలేదు. తాజా పర్యటన కూడా తర్జనభర్జనల మధ్య చివర్లో ఖరారైంది. ఆస్ట్రేలియా బోర్డుతో క్రికెటర్లు జీతాల విభేదాల కారణంగా...తొలుత పర్యటనని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కానీ...ఆ సమస్య పరిష్కారం కావడం, క్రికెటర్ల భద్రతకి బంగ్లాదేశ్ పూర్తి భరోసా ఇవ్వడంతో కంగారూల జట్టు బంగ్లాదేశ్ గడ్డపై అడుగుపెట్టింది. ఢాకా వేదికగా ఆగస్టు 27న తొలి టెస్టు ప్రారంభం కానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.